ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
11.10.2025
సంపుటి : 22
సంచిక : 21
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మరియా కొరీనాను వరించిన నోబెల్ శాంతి



ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంతో పురస్కారం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతి ఆశలు గల్లంతు

**స్వీడన్:** ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2025 మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. ➢ 2వ పేజిలో..

## వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను

# గట్టెక్కించాం

- ముంబై తరహాలో విశాఖ అభివృద్ధి
- రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులు
- 2028 నాటికి దేశంలో ఒక ప్రత్యేక సిటీగా వైజాగ్
- 15ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలే
- రూరల్, అర్బన్ పంచాయితీల ఏర్పాటుకు నిర్ణయం
- కేబినెట్ భేటీలో మంత్రులతో సీఎం చంద్రబాబు వివరణ



*వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు చాలా రకాలుగా ప్రయత్నాలు చేసామని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే.. దానిని మూతపడ కుండా చేయగలిగామని చెప్పారు. ఏపీ కేబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటకు తీసుకుని రాగలిగామని పేర్కొన్నారు.*

**అమరావతి, (నినాదం):** వైజాగ్‌కు రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులను తీసుకువచ్చామని పేర్కొన్నారు. 2028 నాటికి వైజాగ్ దేశంలో ఒక ప్రత్యేక సిటీగా ఉండబోతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీ రంగంలో లక్షలాది ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. వెస్ట్‌లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ అభివృద్ధి చెందబోతుందన్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. విశాఖను ముంబై లాగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్‌లో పంచాయతీలు రేషనలైజేషన్ చేసి రూరల్, అర్బన్ పంచాయితీలుగా చేయాలని తెలిపారు. తన 15 ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలేదని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్‌లో 4 లక్షల 70 వేల మంది ఆంధ్రాలో పని చేస్తున్నారని తెలిపారు. దీనిని 10 లక్షలకు పెంచాలని అధికారులకు చెప్పినట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, సెక్రటరీలకు చెప్పినప్పటికీ శాఖను నడిపించాల్సిన బాధ్యత మంత్రులదే అని తెలిపారు. శాఖలో పని చేయకపోతే వారిని పిలిచి మందలించాల్సింది మంత్రులే అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాల్సింది మంత్రులే కానీ అధికారులు కాదనే విషయం గుర్తు పెట్టుకోవాలని సీఎం చెప్పారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ మనకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదంతా విజనరీ సీఎం చంద్రబాబు వల్లనే సాధ్యం అయ్యిందన్నారు. ➢ 2వ పేజిలో..

## కఫ్ సిరప్ మరణాలపై

## జ్యుడీషియల్ కమిషన్

విచారణ కోరుతూ వేసిన పిల్ కొట్టివేత



**న్యూఢిల్లీ, (నినాదం):** దగ్గు సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీతో స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యాయవాది, పిటిషనర్ విశాల్ తివారీ తన కెరీర్‌లో ఎన్నిసార్లు పిల్‌లు దాఖలు చేశారని ప్రశ్నించింది. ప్రస్తుతం నిషేధించబడిన కోల్డ్రిఫ్ సిరప్ తయారీ సంస్థ ఉన్న మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పరస్పరం నిందించుకుంటూ, ➢ 2వ పేజిలో..

## పాక్‌కు కొత్తగా ఆయుధ

## సరఫరా ఏదీ లేదు

పాత ఒప్పందాల్లో ఏవైనా ఉంటే అందిస్తున్నాం

అగ్రరాజ్యం అమెరికా స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, (నినాదం):** పాక్‌కు కొత్తగా ఎలాంటి ఆయుధాలను సరఫరా చేయడం లేదని అమెరికా తెలిపింది. గతంలో చేసుకున్న ఒప్పందాల్లో మిగిలినవి ఏవైనా ఉంటే సరపరా చేస్తున్నామని పేర్కొంది. గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల విషయంలో పాకిస్థాన్‌కు ఆయుధశక్తిని కొత్త పెంచింది లేదని అమెరికా స్పష్టం చేసింది. అత్యాధునిక క్షిపణులను పాక్‌కు ఇచ్చేందుకు అగ్రదేశం ఆమోదం తెలిపిందంటూ మీడియాలో ➢ 2వ పేజిలో..

## గాజా శాంతి ప్రణాళికకు ఓకే



ఆమోదించిన ఇజ్రాయిల్ కేబినేట్

ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రసంగానికి ట్రంప్‌కు ఆహ్వానం

**న్యూఢిల్లీ,(నినాదం):** గాజా శాంతి ప్రణాళికను ఇజ్రాయిల్ కేబినెట్ శుక్రవారం తెల్లవారుజామున ఆమోదించింది. ఇది మధ్యప్రాచ్యాన్ని అస్థిరపరిచిన రెండేళ్ల వినాశకరమైన ➢ 2వ పేజిలో..

## నందగోకులం కొత్త ఎక్స్‌పీరియన్స్

- లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం
- సేవ్ ద బుల్ నినాదం ఆకట్టుకుంది
- విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ ప్రారంభం
- పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు అద్భుతం
- నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు నాయుడు




**నెల్లూరు, (నినాదం):** సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజం రుణం తీర్చుకోవాలని అన్నారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ నేపథ్యంలో నందగోకులం లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. అనంతరం విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌ను సందర్శించారు. అలాగే.. విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్ట్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. నందగోకులంలో పశువుల పరిరక్షణ, లైఫ్ స్కూల్, ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించడం తనకు కొత్త ఎక్స్‌పీరియన్స్ అని చంద్రబాబు తెలిపారు. బొగ్గు, నీరు, సోలార్, గాలితో విద్యుత్ ఉత్పత్తి కాగా.. ప్రస్తుతం ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి చేయడం ఇదే తొలిసారి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉంటుందన్న సీఎం.. అందులో ఏపీ నెంబర్ వన్‌గా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల ➢ 2వ పేజిలో..

## అక్రమాలు బయట

## పడతాయనే భయం

- అందుకే అసెంబ్లీకి మొఖం చాటేస్తున్న జగన్
- అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా మారని నైజం
- ఘాటు విమర్శలు చేసిన అనకాపల్లి ఎంపి సిఎం రమేశ్



**అనకాపల్లి:** అక్రమాలు, అవినీతి బయటపడతాయనే భయంతో ఏపీ అసెంబ్లీకి జగన్ రావడం లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై అనకాపల్లి ఎంపీ రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ➢ 2వ పేజిలో..

## స్టాల్ ఇన్ మాల్‌తో గ్రామీణ

## హస్తకళాకారులకు చేయూత

- స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం
- పట్టణ ప్రాంత ప్రజల అభిరుచులకు తగ్గట్లు అందుబాటులో ఉత్పత్తులు
- జనవరి 9 వరకు స్టాల్ ఇన్ మాల్ ద్వారా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు
- నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎం బెహ్రా

2

## రూ.1.17 లక్షల కోట్ల

# పెట్టుబడులకు ఆమోదం



- విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు
- ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టు
- పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణం
- గేమ్ చేంజర్‌లా టూరిజం పాలసీ
- కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**మొత్తం రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు, ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టుకు, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది.**

**అమరావతి, (నినాదం):** శ్రీశైలం ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు, సబ్సిడీలకు కేబి నెట్ ఆమోదం తెలిపింది. ఇలా కేబినెట్ కీలక నిర్ణయాలకు అమోదం తెలిపినట్లు మంత్రి కొలు సు పార్థసారథి తెలిపారు. శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమా వేశంపై ఆయన మాట్లాడారు. క్యాబినెట్ రాష్ట్ర ఆర్థిక పురోగతికి, ఏఐ అభివృద్ధికి ఉపయోగపడు తుందని తెలిపారు. ఎస్ఐపీబీ మీటింగ్‌లో చర్చిం చిన నిర్ణయాలకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన 15 నెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల శ్రేయ స్సుకు అనేక పాలసీలు ఇచ్చామని కొలుసు పార్థ సారథి తెలిపారు. వివిధ పాలసీలకు అనుగు ణంగా ప్రోత్సాహకాలు ఇచ్చి రూ.1.17లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపి నట్లు చెప్పారు. సుమారు 70 వేల ఉద్యోగాలు వచ్చేలా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే టాటా పవర్ రెన్యూవబుల్ లిమిటెడ్ ప్లాంటు, చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తోటపల్లి బ్యారేజి నుంచి 24 ఎంసీఎం నీటి ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. దీనితో పాటు ఎవాపరేషన్ లాసెస్‌కు కూడా నీటిని కేటాయించినట్లు తెలిపారు. రిలయన్స్ కన్స్యూ మర్ ప్రాడెక్ట్‌ల కింద కర్నూలు జిల్లాలో రూ.758 కోట్లతో ప్యాక్టరీ నెలకొల్పడానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 500 మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. దానికోసం ప్రత్యేకమైన ల్యాండ్ పార్సిల్స్ ఏర్పాటు చేయలని కేబినెట్ నిర్ణయం తీసు కున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ➢ 2వ పేజిలో..

## బిసిలను మోసం చేసిన

## కాంగ్రెస్, బిఆర్ఎస్

- మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే
- జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం
- పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



**హైదరాబాద్, (నినాదం):** బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, ➢ 2వ పేజిలో..

## బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

**5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు - భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా**



**హైదరాబాద్, (నినాదం):** హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరా లను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయబ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు ➢ 2వ పేజిలో..

## డిజిపి ఎదుట మావోయిస్టుల

## లొంగుబాటు

ముగ్గురు కీలక నేతలు లొంగినట్లు వెల్లడి



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారు. కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోనీ (ఛత్తీస్‌గఢ్) మావోయిస్టు పార్టీ నుంచి బయటి కొచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఈ ముగ్గురూ ➢ 2వ పేజిలో..

## బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జల మండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకు గురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థ సారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది.

## డిజిపి ఎదుట మావోయిస్టుల లొంగుబాటు

మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై.. అదే ఏడాది అజ్ఞాతంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీజీపీ వివరాలు వెల్లడించారు. పిడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి 35 ఏళ్లపాటు వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపును అందుకుని.. జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగరం మండలం తాటికాయల గ్రామానికి చెందిన మొగిలిచర్ల వెంకటరాజు(45) .. 11 ఏళ్ల వయసులోనే విప్లవగీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరారు. 1993లో నర్సంపేట దళంలో రిక్రూట్ అయి రాష్ట్రస్థాయి కమిటీలో వివిధ హోదాల్లో పనిచేశారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపును అందుకుని అతని భార్య తోడెం గంగతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇటీవల కాలంలో 403 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారని డీజీపీ తెలిపారు.

### అక్రమాలు బయట

## పడతాయనే భయం

జగన్ తీరుపై విమర్శలు గుప్పించారు. అనకాపల్లిలో ఎంపీ రమేశ్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుర్చీలో ఉన్నప్పుడు జగన్ అసెంబ్లీకి వెళ్తే.. తాను సెల్యూట్ కొడతానని స్పష్టం చేశారు. ఇటీవల పులివెందులలో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు చూస్తే జగన్‌కి ప్రజా మద్దతు ఎలా ఉందో తెలుస్తోందని విమర్శించారు. గతంలో తమిళనాడులో ఒక్కరే గెలిచిన కరుణానిధి కూడా అసెంబ్లీకి వెళ్లారని గుర్తుచేశారు. గురువారం జగన్‌కి వచ్చిన జనం.. ఒక ఎమ్మెల్యే రోడ్ షో చేసిన కూడా వస్తారని ఎద్దేవా చేశారు. పీపీపీ విధానంలో ఏపీలో ని 17 కాలేజీలను నిర్మిస్తే, తన అవినీతి బయటపడుతోందని జగన్ భయపడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉండి జగన్ రాష్ట్రాన్ని ఎంత సర్వనాశనం చేశారో.. ప్రతిపక్షంలో ఉండి కూడా అలాగే వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల పీపీపీ విధానంపై జగన్‌కి కనీస అవగాహన లేదని ఎంపీ రమేశ్ ఆక్షేపించారు. దేశంలో గుజరాత్, యూపీ రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించి జగన్ మాట్లాడాలని హితవు పలికారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుంటే.. జగన్ అండ్ కో అడ్డుకోవాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏపీకి పరిశ్రమలు రాకుండా పారిశ్రామికవేత్తలకు మెయిల్ పంపించి జగన్ అండ్ కో బెదిరిస్తున్నారని ఆరోపించారు. జగన్ ఎన్ని నాటకాలు ఆడినా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యదీక్షతతో ఏపీని అభివృద్ధి చేసి తీరుతామని ఉద్ఘాటించారు. జగన్‌కి ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని.. దేనికైనా సమాధానం చెప్పడానికి కూటమి పార్టీల నాయకులు సిద్ధంగా ఉన్నారని, చర్చకు రావాలని ఎంపీ రమేశ్ సవాల్ విసిరారు. ఒక్కసారైనా అసెంబ్లీకి వెళ్తే జగన్‌కు సెల్యూట్ చేస్తా అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం చూడలేక వైఎస్ జగన్ భయంకర వాతావరణ సృష్టిస్తున్నారని మండిపడ్డారు.. పులివెందులలో జడ్పీటీసీ ఎన్నికల్లో డిపాజిట్లు పోయినా ఇంకా జగన్ మారలేదన్నారు.. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. గుజరాత్‌లో విజయవంతంగా నడుస్తున్న పిపిపివిధానాన్ని కూటమి ప్రభుత్వం ఇక్కడ అమలు చేస్తుందన్నారు.. 50 సంవత్సరాల రాజకీయ జీవితం ఉన్న అయ్యన్నపాత్రుడు గురించి జగన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.. స్పీకర్ అయ్యన్నపాత్రుని ఎదుర్కొనే ధైర్యం ఉంటే జగన్ ఒకసారైనా అసెంబ్లీకి వెళ్లాలని సూచించారు.. నీ కోసం ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కోరతానని తెలిపారు. వైఎస్ జగన్ అసెంబ్లీకి వెళ్తే తన ప్రభుత్వం లో చేసిన అక్రమాలు బయటపడతాయన్న భయం ఉందని దుయ్యబట్టారు.. అసెంబ్లీని ఫేస్ చేయలేని ప్రతిపక్ష నాయకుడు జగన్ అని సెటైర్లు వేశారు.

### బిసి రిజర్వేషన్ల బిల్లులో

## అసలు దోషి బిజెపి

### బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని

**హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్ల అంశంలో అసుల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీ బిల్లుకు మేం మద్దతిచ్చాం.. కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50 శాతం దాటొద్దని తీర్పు ఉంది. 9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపా పైనే ఉందన్నారు. కానీ దొంకతిరుగుడు రాజకీయాలతో ప్రజలను పార్టీ నేతలు గందరగోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి. అన్ని పార్టీల నేతలను దిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీలతో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాలన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్ల విషయంలో దేశవ్యాప్తంగా ముందడుగు పడుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. అలాగే బిజెపి నయవంతచక రాజకీయాలను ఎండగట్టాల్సి ఉందన్నారు.

## మరియా కొరీనాను వరించిన నోబెల్ శాంతి

వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ వెల్లడించింది. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ నిలువగా.. జోసెఫ్ రాట్‌బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోను వరించింది. ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాటానికి గాను ఆమెను ఈ బహుమతికి ఎంపిక చేశారు. నోబెల్ శాంతి బహుమతికి మరియా కొరినా ఎంపిక కావడంతో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ బహుమతిపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ట్రంప్ అధ్యక్ష పీఠంపై ఎక్కిన నాటి నుంచి తహతహలాడిపోతున్నారు. ఆ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పీవోకేతోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేపట్టింది. కొన్ని గంటల తర్వాత ఈ దాడులు ఆగిపోయాయి. దీంతో ఈ దాడులు తన ఆదేశాలకు అనుగుణంగానే ఆగిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ వేదికల మీద నుంచి పలు సందర్భాల్లో ప్రపంచానికి చాటే ప్రయత్నాన్ని చేశారు. కానీ ట్రంప్ చేసిన ఈ తరహా వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా గాజా–హమాస్ యుద్ధవిరమణకు ఒత్తిడి తెచ్చారు. అయినా ఆశలు దక్కలేదు.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్దంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు.

నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని రాంచందర్ రావు ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు.

## గాజా శాంతి ప్రణాళికకు ఓకే

యుద్ధాన్ని ముగించే దిశగా కీలకమైన అడుగుగా భావించాలి. బందీలను విడుదల చేసే ఒప్పందం మేరకు క్యాబినెట్ ఆమోదించిందని ప్రధాని నెతన్యాహూ కార్యాలయం నుండి విడుదలైన సంక్షిప్త ప్రకటన తెలిపింది. అయితే ఈ ప్రణాళికలోని ఇతర అంశాలను ప్రస్తావించలేదు. కేబినెట్ ఓటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా ఇజ్రాయిల్ దాడులు కొనసాగాయి. గురువారం ఉత్తర గాజాలో పేలుళ్లు కనిపించాయి. గాజా నగరంలోని ఒక భవనంపై జరిగిన దాడిలో సుమారు ఇద్దరు మరణించగా, 40 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నారని పాలస్తీనా పౌర రక్షణ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో సుమారు 11 మంది పాలస్తీనియన్లు మరణించగా, 49మంది గాయపడి ఆస్పత్రులను చేరుకున్నారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత రెండేళ్లుగా ఇజ్రాయిల్ గాజాపై జరిపిన దాడిలో 67,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. సుమారు 1,70,000 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల్లో అత్యధికశాతం మంది మహిళలు, చిన్నారులే పేర్కొంది. ఇకపోతే చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడానికి కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై ఇజ్రాయెల్ ప్రశంసలు కురిపించింది. తమ పార్లమెంట్ కు వచ్చి ప్రసంగించాల్సిందిగా ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమీర్ ఒహన అమెరికా అధ్యక్షుడిని ఆహ్వానిస్తూ లేఖ రాశారు. అందులో ట్రంప్‌ను యూదులకు గొప్ప మిత్రుడిగా అభివర్ణించారు. ట్రంప్‌ను ఆహ్వానిస్తూ.. వైట్‌హౌస్‌కు రాసిన లేఖను అమిర్ ఒహన సోషల్ మీడియాలో పంచుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న తమ పౌరులు విడుదలయ్యే విషయంలో ట్రంప్ చూపిన చొరవను అమిర్ ఒహన ప్రశంసించారు. తమ సైనికుల త్యాగం, ప్రధాని నెతన్యాహు సంకల్పం, ఆయనకు ట్రంప్ ఇచ్చిన మనోధైర్యం వల్లే ఈ విజయం సాధించామన్నారు. ట్రంప్ నాయకత్వంలో అమెరికా మిలిటరీ నైతిక విలువల్లోనూ సూపర్ పవర్‌గా నిలిచిందని కొనియాడారు. బలంతో శాంతిని సాధించొచ్చని అమెరికా అధ్యక్షుడు నిరూపించారన్నారు. 2008లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఇజ్రాయెల్‌లో పర్యటించిన అనంతరం.. అమెరికా అధ్యక్షుడి స్థానంలో ఉన్నవారు తమ దేశానికి వచ్చి, ప్రసంగించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన బంధాలకు ఈ ఆహ్వానం నిదర్శనమన్నారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య సుదీర్ఘ యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇజ్రాయెల్– హమాస్ తాజాగా అంగీకరించాయి. బందీలు, ఖైదీల విడుదలకు సమ్మతించాయి. ఇజ్రాయెల్, హమాస్ ఒప్పందంపై తొలుత ట్రంప్ ప్రకటన చేశారు. యుద్ధం ముగింపు తొలి దశ ప్రణాళికకు ఆ రెండు వర్గాలు అంగీకరించాయని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం– హమాస్ చెరలోని బందీలంతా అతి త్వరలో విడుదలవుతారు. గాజా నుంచి ఇజ్రాయెల్ క్రమంగా తన బలగాలను ఉపసంహరించుకుంటుంది. బలమైన, మన్నికైన, శాశ్వత శాంతికి ఈ చర్యలు తొలి అడుగులవుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఒప్పందం విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ధ్రువీకరించారు. గాజాలో యుద్ధం ముగింపునకు బాటలు పరిచే ఒప్పందానికి తాము సమ్మతి తెలిపామని హమాస్ సైతం స్పష్టం చేసింది.

## లిక్కర్ స్కామ్ కేసులో ఊరట

### చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ముందస్తు బెయిల్

**న్యూఢిల్లీ :** ఏపీ పాలిటిక్స్ లో తీవ్ర దుమారం రేపిన లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎ 39గా ఉన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది సుప్రీంకోర్టు. మోహిత్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ పై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో ఏపీ సర్కార్ కు నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. లిక్కర్ స్కాం కేసులో మోహిత్ రెడ్డిని ఎ39 గా ఉండగా.. ఎ38గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రస్తుతం విజయవాడ జైల్లో జ్యూడిష రిమాండ్ లో ఉన్నారు. 2025 జూన్ 18న చెవిరెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. లిక్కర్ స్కాం ద్వారా వచ్చిన డబ్బులు మోహిత్ రెడ్డి ప్రభుత్వ వాహనాల ద్వారా తరలించారని సిట్ ఆరోపిస్తోంది. ఇదిలా ఉండగా.. లిక్కర్ స్కాంలో బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు మోహిత్ రెడ్డి. హైకోర్టులో మోహిత్ రెడ్డికి దక్కకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మోహిత్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఇవాళ విచారణ జరిపిన సుప్రీంకోర్టు మోహిత్ రెడ్డి వాదనలతో ఏకీభవించి ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

## ప్రకృతి ఒడిలో... మిత్రానందం...



పచ్చటి పొదరిల్ల పైరులు, కనువిందు సొరబాలు స్నేహితుల విహార మధుర జ్ఞాపకాలు. ఇది ఎక్కడో కాదండోయ్ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పచ్చదనంతో కూడిన ప్రకృతి ఒడిలో ట్రెక్కింగ్ చేస్తున్న స్నేహితుల దృశ్యామాలికలను నినాదం కెమెరా క్లిక్ మనిపించింది. ఆ స్నేహ బృందాన్ని నినాదం పలకరించగా ఇలాంటి ట్రెక్కింగ్, ప్రకృతి అందాలు వీక్షించడానికి అప్పుడప్పుడు ఇలా స్నేహితులంతా కలిసి వస్తుంటామని అన్నారు. స్నేహ బృందంలో ఓం ప్రకాష్ (సిద్దు), సాయిచరణ్, రోహిత్, అభిరామ్, విజయ్ కుమార్, దత్తువర్మ, శ్రీధర్..ఉన్నారు... హైదరాబాద్, (నినాదం):





## కఫ్ సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్

విమర్శలకు దిగుతున్నాయని, వాటి దర్యాప్తులో ఎటువంటి గణనీయమైన చర్యలు తీసుకోకుండానే సమయం వృథా అవుతోందని తివారీ అన్నారు. తివారీ కేంద్రీకృత దర్యాప్తును కోరారు. ఎఫ్ఐఆర్‌లను సిబిఐకి బదిలీ చేయాలని న్యాయవాది పిటిషన్‌లో కోరారు. పరిశ్రమల్లో వినియోగించే విషపూరిత రసాయనమైన డైఇథిలిన్ ÷-లగైకాల్ కలిగిన కలుషితమైన దగ్గు సిరప్‌ల తయారీ, నియంత్రణ, పరీక్ష మరియు పంపిణీపై సమగ్ర విచారణ జరపాలని, ఔషదాల తయారీకి తగిన సూచనలు జారీ చేయాలని పిటిషన్ కోరింది. కోల్డ్రిఫ్ స్టాక్‌ను స్వాధీనం చేసుకోవాలని, వాటి పంపిణీ, విక్రయాలను నిలిపివేయాలని కోరింది. మధ్యప్రదేశ్‌లో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌తో 22మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ సిరప్‌ను సూచించిన ప్రభుత్వ వైద్యుడిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై మరియు తమిళనాడుకి చెందిన సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు.

## పాక్‌కు కొత్తగా ఆయుధ సరఫరా ఏదీ లేదు

వెలువడిన కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. వాటిపై భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టత ఇచ్చింది. అవన్నీ తప్పు అని తేల్చింది. గతంలో చేసుకొన్న ఒప్పందంలో ప్రస్తావించిన ఇప్పటికే ఉన్న సామర్థ్యాలకు అనుగుణంగానే డెలివరీలు ఉంటాయని.. తాజాగా ఇచ్చే ఆయుధాల్లో కొత్తగా సామర్థ్యం పెంచినవి లేవని స్పష్టం చేసింది. అమెరికా–పాకిస్థాన్ రోజురోజుకూ చేరువవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలోనే గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం–120 క్షిపణుల ఆయుధశక్తిని పెంచి పాక్‌కు అందించేలా అమెరికా రక్షణశాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసినట్లు మీడియా కథనాలు వచ్చాయి. పాక్ వాయుసేనకు చెందిన ఎఫ్–16 యుద్ధ విమానాలను అగ్రరాజ్యం ఆధునీకీకరించే అవకాశం ఉందన్న ఊహాగానాలకు ఇది తావిచ్చింది. ఈ క్రమంలోనే అమెరికా నుంచి స్పందన వచ్చింది.

## నందగోకులం కొత్త ఎక్స్‌పీరియన్స్

అంశాన్నీ సీఎం ప్రస్తావించారు. విశ్వసముద్ర ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉంది. వినూత్న ప్రయోగాలతో మూడు ప్రాజెక్టులను నెలకొల్పారు. మన రాష్ట్రంలో ఒంగోలు జాతి ఎద్దులు కనుమరుగయ్యాయి. కానీ, బ్రెజిల్‌లో ఒంగోలు జాతి బ్రీడ్‌ను ప్రపంచానికి అందించే పరిస్థితికొచ్చారు. 'నందగోకులం–సేవ్ ది బుల్' కార్యక్రమం చాలా విశిష్టమైనది. పేద విద్యార్థులను తీసుకొచ్చి నందగోకులం–లైఫ్ స్కూల్‌లో శిక్షణ ఇస్తున్నారు. సాధారణ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు. సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం అన్నారు. 15,000 టన్నుల ధాన్యం నూకలతో ఇథనాలు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా రైతులకి ఆదాయం పెరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రకృతి పరిరక్షణకి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలని అందిపుచ్చుకున్నారని చెప్పారు. ఎద్దులతో విద్యుత్తు ఉత్పత్తి చేయడం ఎక్కడా లేదని చెప్పారు. పవర్ ఆఫ్ బుల్స్ చాటుతూ.. 5 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నారని చంద్రబాబు వివరించారు. నందగోకులం సేవ్ ది బుల్ అనే నినాదం ఎంతో విశిష్టమైందని చంద్రబాబు గుర్తు చేశారు. నందగోకులం లైఫ్ స్కూల్లో పేద పిల్లలకి చదువులు చెబుతున్నారని చెప్పారు. సామాన్య పిల్లలని అనితరసాధ్య వ్యక్తులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. సమాజం వల్ల పైకొచ్చిన వారు సమాజానికి డబ్బు ఇవ్వడం కాదు. పిల్లలకి అన్ని సదుపాయాలు కల్పించి, బెస్ట్ సిటిజన్స్‌లా తయారు చేయాలని ఆయన సూచించారు. చింతా శశిధర్ ఫౌండేషన్ ది బెస్ట్ స్కూల్ నడుపుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. దగదర్తిలో ఎయిర్ పోర్టు, కృష్ణపట్నంకి సీ పోర్టు, నేషనల్ హైవే, రైల్వే కనెక్టవిటీలు వస్తాయని స్పష్టం చేశారు. 2047లో ప్రపంచంలోనే మనదేశం ఒక శక్తిగా ఎదగబోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అందులో మన ఏపీ మరింత శక్తిగా ఎదుగుతుందని వివరించారు. విశాఖలో రూ. 87వేల కోట్లతో ఆర్టిఫిషియల్ సెంటర్ రాబోతుందని చెప్పారు. పేదలని బయటకి తీసుకువచ్చే బాధ్యత అందరూ తీసుకోవాలని సీఎం చంద్రబాబు వెల్లడించారు

### జిఎస్టీ సంస్కరణలతో

## వైద్యరంగంలో విప్లవం

### ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం: కలెక్టర్

**విజయవాడ:** ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని.. సూపర్ జీఎస్‌టీ – సూపర్ సేవింగ్స్‌తో సామాన్యుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సూపర్ జీఎస్‌టీ 2.0తో వివిధ రంగాల్లో భారం తగ్గిందని.. జీవిత బీమాపై పాత రేటు 18 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందని, ఆరోగ్య–కుటుంబ బీమాలోనూ ఇదే రకమైన మినహాయింపు అందుబాటులోకి వచ్చిందన్నారు. గతంలో ప్రాణ రక్షక మందులపై జీఎస్‌టీ 12 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందన్నారు. వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ కిట్లుపై 12 శాతం ఉన్న పన్ను 5 శాతానికి తగ్గిందన్నారు. ఈ సంస్కరణలతో జరుగుతున్న మేలుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, రైతు సేవా కేంద్రాలు, అంగన్వాడీలు, విద్యా సంస్థలు.. ఇలా ప్రతిచోటా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో ఆదా అయిన సొమ్ము ప్రజల జీవితాలకు కొత్త దిశను చూపిస్తాయని, ఈ డబ్బు పెట్టుబడి కోసం, చదువుకోసం, డిపాజిట్ల కోసం.. ఇలా వివిధ రకాలుగా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కొత్త జీఎస్‌టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు దాదాపు రూ. 300 కోట్లు మేర ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇంత మంచి అవగాహన కార్యక్రమంలో భాగస్వాములైన జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ట్ కేంద్రాలు.. ఇలా ప్రతిచోటా కొత్త జీఎస్‌టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాలకు సంబంధించి అధిక ప్రయోజనాలు సామాన్యులకు చేరువవుతున్నాయన్నారు. జీవిత బీమాలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజ్ లభిస్తుందని, ఆరోగ్య కుటుంబ బీమాలో ప్రతి రెన్యువల్‌లోనూ 18 శాతం ఆదా అవుతుందని వివరించారు. చికిత్సా ఖర్చులు, పరీక్షల ఖర్చులూ తగ్గుతాయని వెల్లడించారు. సాధారణ మందులపై పాత జీఎస్‌టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందని, టెస్టింగ్ కిట్లుపై పాత జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందన్నారు. వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ రంగాల్లో జీఎస్‌టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్దిలేని కాంగ్రెస్

### ప్రజాక్షేత్రంలో పరువు తీసుకుందన్న ఈటెల

**కరీంనగర్:** బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర్ఖంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని పట్టుబడ్డారు. హామీ ఇచ్చే ముందు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లోపు పాత సర్పంచ్‌లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీ డిమాండ్ చేశారు. 'హుజురాబాద్‌లో బీ ఫామ్స్ నేనే ఇస్తా.. ఇక్కడ నేను 25 ఏళ్లుగా లీడర్‌ను.. నేను కాకుండా బీ ఫామ్స్ ఇంకెవరు ఇస్తారు' అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు.

# అట్లతద్ది కొత్తగా పెళ్లైన యువతులకు ఎంతో ప్రత్యేకం

## పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** సంక్రాంతి అనగానే సంప్రదాయ పిండివంటలు.. శివరాత్రి అంటే జాగారం.. మరి అట్లతద్ది అంటేకేవలం అట్లే కాదు! పూజలు, వాయినాలు, ఆటపాటలు, ఊయలలు ఇలా ఈ తరానికి తెలియని ఎన్నో ప్రత్యేకతలున్నాయని, ముఖ్యంగా అట్లతద్ది కొత్తగా పెళ్లైన యువతులకు ఎంతో ప్రత్యేకమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట పార్క్ లో కిందికుంట పార్క్ వాకర్స్ అసోసియేషన్, చుట్టుపక్కల కాలనీల మహిళ సోదరీమణుల ఆధ్వర్యంలో అట్లతద్ది కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ పురాణాల్లో అట్లతద్ది పండుగకి విశేషమైన ప్రాధాన్యం ఉందని, ఆశ్వయుజ బహుళ తదియ నాడు ఈ అట్లతద్ది జరుపుకుంటారని, దీనినే ఉయ్యాల పండుగ అని, గోరింటాకు పండుగ అని కూడా అంటారని తెలిపారు. ఈరోజున ప్రధానంగా గౌరీదేవిని ఆరాధిస్తారని కింది కుంట పార్క్ లో మహిళ సోదరీమణులు అంగరంగ వైభవంగా అట్లతద్ది కార్యక్రమంను నిర్వహించు కోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు కాలనీల వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ తగిలి మృతి చెందిన కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం

## కోరుట్ల విద్యుత్ శాఖ ఏడీఈ బొప్పరాతి రఘుపతి



**కోరుట్ల, అక్టోబర్ 10(నినాదం) :** అనుకోకుండా జరిగిన విద్యుత్ తగిలి మరణించిన వారి కుటుంబ సభ్యులకు విద్యుత్ శాఖ నుండి రూ. 10 లక్షల పరిహారం అందించామని కోరుట్ల విద్యుత్ శాఖ ఏడీఇ బొప్పరాతి రఘుపతి తెలిపారు. విద్యుత్ ప్రమాదానికి గుర్తై మరణించిన వారి కుటుంబ సభ్యులకు చెరో రూ. 5 లక్షలు చొప్పున మొత్తం రూ.10 లక్షల పరిహారాన్ని కోరుట్ల విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడీఇ బొప్పరాతి రఘుపతి శుక్రవారం అందించారు. కోరుట్ల పట్టణం హాజీపూర్ చెందిన షేక్ షఫీక్ రోజువారి గృహ నిర్మాణ కూలీగా పని చేస్తున్న క్రమంలో గుంతలో నీరు తీయడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో మోటార్ వైర్ ఫెయిల్యూర్ వల్ల విద్యుత్ షాక్ తగిలి మృతి చెందగా కోరుట్ల మండలంలోని మోహనరావుపేట గ్రామానికి చెందిన గుండవేణి రాజేందర్ శుభాకార్యం కోసం మేడిపల్లి మండలం గోవిందారం గ్రామంలో ఇంటికి సున్నం వేస్తుండగా విద్యుత్ వైర్ ఇన్సులేషన్ ఫెయిల్యూర్ వల్ల కోరుట్ల ఏడీఇ బొప్ప రాతి రఘుపతి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ఏఇ శ్యామ్, మన్నెగూడెం ఏఇ అశోక్, సబ్ ఇంజనీర్ లు దామోదర్, జ్యోతి, సిబ్బంది రాజావీరు, దేవరాజు, శ్రీనివాస్ కోరుట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షఫీ పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలి


## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి అక్టోబర్ 10(నినాదం) :** ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాల తో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కోరారు. శుక్రవారం ఆమె నకిరేకల్ మండలం తాటికల్, నల్గొండ మండలం అర్జాలబావి ల లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.రైతులు నిబంధ నల ప్రకారం ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ తాలు ,తరుగు,చెత్త,చెదారం వంటివి లేకుండా పూర్తి నాణ్యతతో తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి క్వింటాల్ కు 2389 /- రూపాయల మద్దతు ధర ప్రకటించిందని, ఈ ధరను పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తీసుకొచ్చిన పరిశీలించి తూర్పార బట్టించి, తేమ ,తాలు లేకుండా చూసుకోవాలని, నాణ్యతతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. జిల్లా సహకార అధికారి పత్యానాయక్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలులో ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ అక్టోబర్ 10 (నినాదం):** ఖరీఫ్ సీజన్లో రైతులకు కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు కల్పించవద్దు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరారు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తో ఏర్పాటు చేసిన సమావేశం మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ పంట గతంలో కంటే ఎక్కువగా పెరగడంతో అధికంగా ధాన్యం దిగుబడయ్యే అవకాశం ఉండటంతో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వ్యవసాయ, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు అండగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఇన్చార్జి ఏ డి ఏ సైదా నాయక్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణ చౌదరి, నియోజకవర్గ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు


IN THE COURT OF THE II Addl. SENIOR CIVIL JUDGE, RANGA REDDYDISTRICT AT: L.B. NAGAR
O.S. No. 661 of 2025

Between:
Smt. Yerramsetty Mounika & Others ...Plaintiffs
AND
The Tahsildar Hayathnagar & others ... Defendants

SUMMONS

To:
D-3: ALL CONCERNED.

Take notice that the above named Plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs and successors of Late Yerramsetty Sudhakar Babu who died intestate on 18-01-2024 and also his estate mentioned as Suit Schedule of Property. The above said case stands posted to 06-11-2025 at 10.30 a.m. before the above said Hon'ble Court calling for objections if any from the general public and for their appearance. If anybody having any objections if any and if they fail to appear on the date and time mentioned above either in person or though pleader, the matter will be heard and decided in their absence in accordance with law.

Schedule of Property-A

All that the Flat No.G1, Ground Floor, in "Sri SAI APARTMENTS", having plinth area of 932 Sq. Feet (including common areas and balconies along with Car Parking) and with an undivided share of land admeasuring 30 Sq. Yards or 25.08 Sq. Meters, out of 497 Sq. Yards of Plot Nos.361 & 362 East Part, in Survey Nos.53 & 56, Ward No.5, Block No.5, situated at Prashanthnagar, Sahebnagar Khurd Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, Under L.B. Nagar Municipality and bounded by:-
NORTH: Open Space,EAST : Stair Case & Corridor, SOUTH: Open Space WEST: Open Space.

Schedule of Property-B

All that the House Plot No.28, admeasuring 144.44 Sq. Yards, in Survey No.112/1 & 112/3, situated at Rachanapalli Village, Ananthapur Mandal & District A.P. and bounded by:-NORTH: Road,EAST : Plot No.29SOUTH: Plot No.7 WEST: Plot No.27

//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/-
M/s. S. SHEKHAR REDDY, Advocates
D.No. 3-9-419/1, Saraswathinagar Colony, Mansoorabad, Hyderabad, Mobile 9848092440.
Counsel for the Plaintiffs.



बैंक ऑफ़ इंडिया BOI
బ్యాంక్ ఆఫ్ ఇండియా

**ఖైరతాబాద్ బ్రాంచ్**
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924.

**స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 30.06.2025** ప్రకారము రుణగ్రహీత **శ్రీ వివిఎన్ రాజు పేరిచర్ల**, తెలంగాణ రాష్ట్రం (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలంగా పిలువబడేది), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ గండిమైసమ్మ మం॥, కొంపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 105/ఎఫ్ లోని "ఎమరాల్డ్ రెసిడెన్సీ" భవన కాంప్లెక్స్‌లోని మొత్తం భూమి 1240.0 చ॥గ॥లలో 27.0 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు ప్లింత్ ఏరియా: 930.0 చ॥అ॥లు, ఆర్.సి.సి, కామన్ ఏరియాలు కలుపుకొని 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 44 (డోర్ నెం. 2-1/1ఎ/44) ...

**స్థిరాస్తుల వివరణ:** తెలంగాణ రాష్ట్రం (ఇంతకుముందు కుత్బుల్లాపూర్ మం॥, రంగారెడ్డి జిల్లాగా పిలువబడేది), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ గండిమైసమ్మ మం॥, కొంపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 105/ఎఫ్ లోని "ఎమరాల్డ్ రెసిడెన్సీ" అను భవన కాంప్లెక్స్‌లోని మొత్తం భూమి 1240.0 చ॥గ॥లలో 27.0 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు ప్లింత్ ఏరియా: 930.0 చ॥అ॥లు, ఆర్.సి.సి, కామన్ ఏరియాలు కలుపుకొని 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 44 (డోర్ నెం. 2-1/1ఎ/44) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం. 45, **దక్షిణం:** ప్యాసేజ్ మరియు ఫ్లాట్ నెం. 41, **తూర్పు:** ప్యాసేజ్, **పడమర:** సర్వే నెం. 105/ఎఫ్ (భాగము).

**తేది: 08 అక్టోబర్, 2025,** బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి,
**ప్రదేశం:** హైదరాబాద్, ఖైరతాబాద్ బ్రాంచ్



IKF Home Finance

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఫీనిక్స్-టవర్ 3 చే ఈక్వినాక్స్, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబిని అవెన్యూ, రాయిదుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500081

**స్వాధీనత ప్రకటన - స్థిరాస్తి కొరకు (అనుబంధము-4) రూల్ 8(1)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపైన ఐకెఎఫ్‌గా పిలువబడుతుంది)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు నోటీసులో తెలిపిన మొత్తం మరియు దానిమీద వడ్డీ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు (దిగువ తెలిపిన పేర్లు) గా ఉన్న మిమ్మల్ని కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువ సంతకముదారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకున్నారని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తితో వ్యవహరించరాదని, సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైన దిగువ తెలిపిన మొత్తానికి మరియు దానిమీద వడ్డీకి "ఐకెఎఫ్" హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా పైన పేర్కొన్న రుణగ్రహీతలను మరియు సాధారణప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

| క్ర. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు/రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం. LNSRD04323-240007562 ... | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా ... | 30.07.2025 & రూ. 21,03,365.92 ... | 08.10.2025 |
| 2 | రుణ ఖాతా నెం. LNMNC05022-230006788 ... 2) శ్రీ ధర్మా రెడ్డి నిమ్మ తండ్రి శ్రీ గురువా రెడ్డి నిమ్మ, 3) శ్రీ ధర్మా రెడ్డి నిమ్మ కేరాఫ్ మెస్సర్స్ సాయి రామ్ సా మిల్ టింబర్ డిపో, 4) శ్రీ అరవింద్ రెడ్డి నిమ్మ తండ్రి శ్రీ ధర్మా రెడ్డి నిమ్మ | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్-500082, ... ఉన్నాయి మరియు గతంలో ఏ ఆర్థిక సంస్థ యొక్క ఏ వ్యక్తి వద్ద డిపాజిట్ చేయబడలేదు మరియు/లేదా డిపాజిటీ ద్వారా వాటి కాపీలు. సరిహద్దులు: ఉత్తరం: పి. స్వప్న ఖాళీ భూమి, దక్షిణం: వేరుకొండ శ్రీనివాస్ ఖాళీ భూమి, తూర్పు: మొహమ్మద్ ఖాజా అజీమొద్దీన్ ఖాళీ భూమి, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు. | 14.07.2025 & రూ. 38,04,159.92 (... ఎనిమిది లక్షల నాలుగు వేల నూట యాభై తొమ్మిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 09.10.2025 |

సం/-
ప్రదేశం: సంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ — అధీకృత అధికారి
తేది: 08.10.2025/09.10.2025 — ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



SMFG Grihashakti — Nayi Aasha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కామర్‌జోన్ ఐటీ పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లె రోడ్, పోరూర్, చెన్నై - 600116, తమిళనాడు.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన [(అనుబంధం-IV) రూల్-8(1)]**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ [నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వద్ద రిజిస్టర్ చేయబడినది (పూర్తిగా ఆర్‌బిఐ సొంతమైనది)] (ఇకపై **"SMHFC"**గా రెఫర్ చేయబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు **(పేర్లు క్రింద తెలుపబడమైనది)** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనము చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు ...

| క్ర. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) ల పేరు & రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం. 606107510531671 ... | సిద్దిపేట జిల్లా ... | 15.07.2025 & రూ. 20,90,959.23 ... | 07.10.2025 |
| 2 | రుణ ఖాతా నెం. 605639211891540 ... | ... | 13.08.2025 & రూ. 26,09,517.55 ... | 10.10.2025 |
| 3 | రుణ ఖాతా నెం. 605607510145006 ... | ... | 26.06.2025 & రూ. 20,50,451.90 ... | 09.10.2025 |
| 4 | రుణ ఖాతా నెం. 605639211766259 1. తౌటం మహేందర్ తండ్రి కొమురయ్య 2. తౌటం లావణ్య భర్త తౌటం మహేందర్ | ... కార్పొరేషన్ పరిధి మరియు వరంగల్ సిటీ మరియు జిల్లా, గొర్రెకుంట లో ఉన్న సర్వే నెం. 126లో లేబర్ కాలనీ వద్ద ఫోర్ట్ వరంగల్ గ్రా॥లోని బ్లాక్ నెం. 1 మరియు వార్డు నెం. 11లో 150 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాటు యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** సిహెచ్ సదానందం ఖాళీ ప్లాటు, **దక్షిణం:** 30-0 వెడల్పు రోడ్డు, **పడమర:** లద్దే రాజు (అమ్మకందారు) ఖాళీ ప్లాట్‌లోని భాగము, **ఉత్తరం:** బి.ఎ.డి. దాస్ గౌడ్ మరియు కొమురయ్య ఖాళీ ప్లాటు. | 15.07.2025 & రూ. 20,08,813.25 (రూపాయలు ఇరవై లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల పదమూడు మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే) | 10.10.2025 |

ప్రదేశం: సిద్దిపేట, వరంగల్, తెలంగాణ — సం/- అధీకృత అధికారి,
తేది: 07.10.2025/09.10.2025/10.10.2025 — SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



OMKARA ASSETS RECONSTRUCTION Pvt. Ltd.

**ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607, తమిళనాడు. కార్పొరేట్ ఆఫీస్: సి/515, కనాకియా జిల్లియన్, ఎల్‌బిఎస్ రోడ్డు జంక్షన్ మరియు సిఎస్‌టి రోడ్డు, బికెసి అనెక్స్, ఈక్వినాక్స్ దగ్గర, కుర్లా (వెస్ట్), ముంబయి-400070. వెబ్‌సైట్: www.omkaraarc.com

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) లోని రూల్ 3(1)తో చదువబడుతూ సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ సదరు రూల్స్‌లోని రూల్ 3తో చదువబడుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద అధీకృత అధికారి రుణగ్రహీత (లు)/సహ-రుణగ్రహీతలు, హామీదారు/లు డిమాండ్ నోటీసులో తెలిపిన రుణ బకాయి మొత్తం తిరిగి చెల్లించమని కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ జారీ చేసినారు.
పైన తెలిపిన నోటీసుకు సంబంధించి ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులు లోగా ఈ క్రింది పట్టికలో తెలిపిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీతో పాటు డిమాండ్ నోటీసు తేదీ(ల) నుండి చెల్లించు తేదీ వరకు తిరిగి బకాయిలను చెల్లించవలసినదిగా అన్ని పార్టీలను మరొకసారి కోరడమైనది. ...

| క్ర. | రుణగ్రహీత(లు)/హామీదారు (లు)ల పేరు | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | రావలసిన బకాయి మొత్తం (రూ.) | తనఖా ఆస్తి వివరములు |
|---|---|---|---|---|
| 1 | జాటావత్ నారాయణ (రుణగ్రహీత) జాటావత్ సరళ (సహ-రుణగ్రహీత) | 05.10.2023 & 24.07.2025 | 30.06.2025 నాటికి రూ. 14,05,893/- ... | ... |
| 2 | కుంచెం సింహాద్రి (రుణగ్రహీత) కుంచెం వెంకన్న & కుంచెం కళమ్మ (సహ-రుణగ్రహీత) | 02.04.2024 & 24.07.2025 | 30.06.2025 నాటికి రూ. 10,12,704/- ... | నల్గొండ జిల్లా ... |
| 3 | రవూదర్ నాగమణి (రుణగ్రహీత) రవూదర్ ప్రభాకర్ (సహ-రుణగ్రహీత) | 05.04.2024 & 30.06.2025 | 30.06.2025 నాటికి రూ. 9,21,409/- ... | తెలంగాణ, నల్గొండ జిల్లా ... |
| 4 | జటావత్ దస (రుణగ్రహీత) జటావత్ శ్యామల (సహ-రుణగ్రహీత) | 02.12.2023 & 24.07.2025 | 30.06.2025 నాటికి రూ. 8,41,810/- ... ఎనిమిది వందల పది మాత్రమే) | ... చ॥అ॥లు గల ఇంటి నెం. 1-341 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జటావత్ దత్తు & ఇతరుల ఇల్లు, దక్షిణం: జటావత్ రాజు ఇల్లు, తూర్పు: 15 అడుగుల వెడల్పు సిసి రోడ్డు, పడమర: జటావత్ రాములు ఇల్లు. |
| 5 | బి ప్రేమ్ కుమార్ (రుణగ్రహీత) పొన్నం లావణ్య బందారం తార, బందారం పోచయ్య & బందారం ప్రణయ్ (సహ-రుణగ్రహీత) | 02.04.2024 & 24.07.2025 | 30.06.2025 నాటికి రూ. 15,29,090/- (రూపాయలు పదిహేను లక్షల ఇరవై తొమ్మిది వేల తొంభై మాత్రమే) | పిన్‌కోడ్: 502103, సిద్దిపేట మం॥ మరియు జిల్లా, 36.50 చ॥గ॥ల విస్తీర్ణము, షాప్ నెం. 1, ఇంటి నెం. 1-1-105/3/సి. |

పైన తెల్పిన రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు) / తనఖాదారు(లు)/ హామీదారు(లు) మరియు సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన నోటీసు తేదీ నుండి **60 రోజులలోగా** రావలసిన బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ అది విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడును.

సం/-
ప్రదేశం: తెలంగాణ — ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున
తేది: 11.10.2025 — (ఓంకార పిఎస్ 26/2024-25 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్నారు)



SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరుశ్రీఅ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను ...

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది |
|---|---|---|
| ... | 07.02.2023 / రావలసిన బకాయి మొత్తం రూ. 28,51,979/- | 19.09.2025 / రుణము మొత్తం రూ. 15,00,000/- |

SANNGTF2110310003 ...
తేది: 08.10.2025, — అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్. — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది |
|---|---|---|
| ... | 07.10.2023 / రావలసిన బకాయి మొత్తం రూ. 29,01,765/- | 19.09.2025 / రుణము మొత్తం రూ. 18,00,000/- |

HMYTNTF2211230002 ...
తేది: 08.10.2025, — అధీకృత అధికారి
ప్రదేశం: శామీర్‌పేట్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది |
|---|---|---|
| ... | 08.12.2023 / రావలసిన బకాయి మొత్తం రూ. 21,18,081/- | 19.09.2025 / రుణము మొత్తం రూ. 15,00,000/- |

HMYTNTF2211280005 ...
తేది: 08.10.2025, — అధీకృత అధికారి
ప్రదేశం: మెదక్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## పేద బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యావసరాల వితరణ



ఖమ్మం, అక్టోబర్ 10(నినాదం):శ్రీరామాయణ పారాయణ సమితి, శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం, భద్రాచలం వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా 48 వ నెల పేదబ్రాహ్మణ కుటుంబాలకు శుక్రవారం నిత్యావసరాల వితరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు హాజరైనారు. ఈ కార్య క్రమం 48 నెలలుగా నిరంతరంగా జరుగుటకు సహకరిస్తున్న దాతలను, నిర్వహిస్తున్న సంఘ సభ్యులను ఎంఎల్ఏ అభినం దించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్, లక్ష్మి దంపతుల మనవడి పేరున బీద కుటుంబాలకు చీరలు, పంచలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్‌లో నేషనల్ లెవెల్లో 4 బంగారు పతకాలు సాధించిన సంఘ సభ్యులు డివి శంకర రావును సన్మానించారు. కార్యక్రమానికి కోవూరు సంతోష్ అధ్యక్షత వహించగా, టీవీ చంద్రశేఖర్, ఆర్కే రామారావు, వీవీ కృష్ణమోహన్, జీవీ రామిరెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, తిరుమలరావు, వెలది శ్రీనివాస్, రామలింగయ్య, ఇతర మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




మణుగూరు అక్టోబర్ 10 (నినాదం): ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మణుగూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లీగల్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో మణుగూరులో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా స్కూలు కాలేజీలు విద్యార్థులు న్యాయవాదులు బార్ కౌన్సిల్ సభ్యులు మణుగూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి కంభం సూర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి సూర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి నేటి సమాజంలో రకరకాల వత్తుళ్ళ కారణంగా ప్రశాంతత కోల్పోతున్నారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మనిషి భూమ్మీద జన్మించినంత కాలం ప్రతినిత్యం ఏదో ఒకటి మానసిక వేద మానసిక శోభతో ఈ సమాజంలో యుద్ధం చేస్తూనే ఉండాలని ఆయన పేర్కొన్నారు. మనిషి సమస్యలన్నీటిని పక్కనపెట్టి మానసిక ప్రశాంతత కోసం ఆలోచిస్తూ తగినంత వ్యాయామం చేస్తూ ఉంటే ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని ఆయన స్పష్టం చేశారు. మానసిక ప్రశాంతతతో అనుకున్న లక్ష్యాలను ప్రతి మనిషి నెరవేర్చుకోగలడని ఇందుకు కావలసిన వాతావరణం ప్రతి మనిషి చేతిలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మానసిక ప్రశాంతత లేని జీవితం నేటి సమాజంలో విచ్ఛిన్నం అయిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతి మనిషి తన వంతు కర్తవ్యం గా భావించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ ఎస్సై నగేష్, లీగల్ సెల్ కౌన్సిల్ అండ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు విజయరావు చిరా రవికుమార్, కవిత, సిర సరస్వతి బొంతు సునీత వర్షం భాస్కర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హమాలి కుటుంబానికి ఆర్థికసాయం



ఖమ్మం, అక్టోబర్ 10(నినాదం): ఖమ్మం నగరంలోని కూరగాయల మార్కెట్లో దినసరి వేతనంతో జీవనాన్ని సాగి స్తున్న కొత్తూరు నివాసి ప్రమాదానికి గురైన లిసైదులను హుటా హుటిన టిఆర్ఆర్ వెజిటేబుల్ అడితేదారు టీఆర్ ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు వారి పికెటర్లో హాస్పిటల్లో పూర్తిస్థాయి ఉచిత చికిత్సకోసం సిఫార్సు చేశారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులను ఏ కార్యక్రమం తన కుటుంబ సభ్యులుగా వారిని ఆదుకోవటం వారు సంతోషించి కార్మిక నాయకులను నా బాధ్యత అని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి వారి కుటుంబానికి టిఆర్ఆర్ వెజిటేబుల్ కమిషన్ మర్చంట్ తరపున 5000 రూపాయలు, సిహెచ్ఓ కమిషన్ మర్చంట్ తరపున 5000 తోటి హమాలి కార్మికుల తరపున 5000 రూపాయలను వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో హమాలీ నాయకులు కర్రి వీరేష్, సైదులు, సత్యనారా యణ, వీరప్ప, బడిగే నరసింహ రవి, రామకృష్ణ మరియు కమిషన్ మర్చంట్ హమాలీలు పాల్గొన్నారు.

## ఆర్టిఏ ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం

**అన్నిశాఖల సమగ్ర సమాచారం ఆన్లైన్ లో పొందుపరచాలి**
**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్10(నినాదం): ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకుని, దాని ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వామ్యులవ్వాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐ డి ఒ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తి నిచ్చేచట్టం అని అన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శకతను పెం పొందించి, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పు తోందని తెలిపారు. ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అం దించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగు తోంది అని,ప్రతి శాఖ అధికారులు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలి అని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు, సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్‌లో జిల్లా అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే ముందు, వారు కోరిన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలి అన్నారు. ఇది పారదర్శక పరిపాలనకు దోహదం చేస్తుంద అని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో పీఐఓ, ఏపీఐఓ, అప్పీలేట్ అధికారి నియమించి, అర్జీ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి. ప్రజల దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందించి అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలి. సమాచార హక్కు నిరాకరించినప్పుడు దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు. అన్నిశాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడానికి దానికి అవసరమైన శిక్షణ తరగతులను నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ అధికారులు, సిబ్బందితో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ ప్రజల విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడం, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులు నిర్వర్తిస్తామని వారు ప్రతిజ్ఞ చేసి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డిసిఓ రుక్మిణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్,భూగర్భ జల శాఖాధికారి రమేష్ అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కుబడిగానే...

### ముగిసిన తపాలా వారోత్సవాలు

**కార్యక్రమాల షెడ్యూల్ ఇచ్చినా పట్టించుకోని అధికారులు..**
**కనీసం బ్యానర్ కూడా కట్టని పోస్టాఫీస్ సిబ్బంది..**
**పథకాలు అవగాహన కల్పించడంలో విఫలం..?**
**ఖాతాదారుల తీవ్ర అసంతృప్తి..**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్10 (నినాదం): ఇప్పుడంటే 5జీ స్పీడ్ ఇంటర్నెట్ కాలం వచ్చి క్షణాల్లోనే ప్రపంచ దేశాలకు సైతం సమాచారం పంపిస్తున్నారు కానీ గతంలో ఉత్తరాలే ఏకైక సాధనంగా ఉండేది. మారుతున్న కాలానుగుణంగా పెరుగుతున్న టెక్నాలజీ మూలంగా పోస్టాఫీసు సేవలపై నీలి నీడలు అలుముకుంటున్నాయి. క్రమక్రమంగా వినియోగదారుల సంఖ్య తగ్గుతోంది. ఎన్నో అత్యద్భుత పథకాలు అమలు చేస్తున్నా వాటిని ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోస్టాఫీసు సేవలు ప్రజలకు తెలియజేయాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వారోత్సవాలను కొత్తగూడెం పోస్టాఫీసు అధికారులు మొక్కుబడిగా ముగించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం వినియోగ దారులకు తెలిసేలా కనీసం ఒక ఫ్లెక్సీని కూడా ఏర్పాటు చేయకపోవడంవారి నిబద్ధతకు అద్దం పడుతోందని పలువురు ఆరోపిస్తు న్నారు.

**ఉన్నతాధికారులు ఆదేశించినా...**

ఏడాదికోసారి నిర్వహించే తపాలా వారోత్సవాలు నగరంలో మొక్కుబడిగా నిర్వహించారు. వినియోగదారుల సమావేశం నిర్వహించాలి. శాఖా పరంగా అమలు చేస్తున్న పథకాలు, ప్రయోజనాల గురించి తెలియజేయాలి. ఈనెల6 నుంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశించినా. కార్యాలయ ఆవరణలో కనీసం ఒక బ్యానర్ కూడా కట్టని పరిస్తితి ఉందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. బాలికలకోసం అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన, పొదుపు, బీమా పథ కాలు, సీనియర్ సిటిజన్స్ స్కీం, ఐపీపీబీ బ్యాం కు ఖాతా ప్రయోజనాలపై ప్రత్యేక సదస్సుల ద్వారా అవగాహన కల్పించాల్సి ఉన్నా, సిబ్బందికి వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులుఅందించాల్సి ఉన్నాకనీసం వాటిని పట్టించుకోకపోవడం ఏంటని విమర్శిస్తున్నారు. అక్టోబర్ 9న మాత్రం కొంతమంది విద్యార్థులను తీసుకొచ్చి వివరించారు. కానీ ఈవారోత్స వాలను తూతూ మంత్రంగా ముగిం చడంపై ఖాతాదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



**సుదీర్ఘ సమాచార వారధిగా పోస్టాఫీస్..**

పోస్టాఫీసు మన దేశంలో అత్యంత ప్రాచీనమైన, ప్రజలతో నేరుగా సంబంధం కలిగిన ప్రభుత్వ సంస్థల్లో ఒకటి. ఇది కేవలం ఉత్తరాలు పంపే కేంద్రం మాత్రమే కాకుండా, ప్రజల దైనందిన జీవితంలో అనేక విధాలుగా కీలక పాత్ర పోషిస్తోంది. ఉత్తరాలు, మనవళ్లకు, బంధువులకు, అధికారిక పత్రాలను దేశం నలుమూలలకు పంపే ప్రధాన సాధనగా నిలిచింది. సేవింగ్స్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, సీనియర్ సిటిజన్ స్కీములు వంటి పథకాల ద్వారా చిన్న పొదుపు దారులకు సురక్షితమైన పెట్టుబడి మార్గం అందిస్తోంది. పోస్టాఫీసు బ్యాంక్ రూపంలో కూడా పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బ్యాంకింగ్ సౌకర్యాలతో పాటు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా తక్కువ ప్రీమియంతో బీమా భద్రత కల్పిస్తోంది. చిన్న సరుకులు, పత్రాలు, డబ్బు పంపడానికి పోస్టాఫీసు విశ్వసనీయమైన మార్గంగా నిలుస్తోంది. పింఛన్లు, జన ధన్ యోజన, ఆధార్ లింకింగ్, ముద్రా పథకాలు వంటి ప్రభుత్వ సేవలను గ్రామీణ స్థాయికి చేర్చడంలో పోస్టాఫీసు కీలకం. అంతేకాకుండా గ్రామీణ, పట్టణ స్థాయిలో వేలాది మందికి ఉపాధి కల్పించే సంస్థగా పోస్టాఫీసు పనిచేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో పోస్టాఫీసు ఒక సమాచార కేంద్రంలా పనిచేస్తూ, ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని చేరుస్తోంది.

**పైనుండి ఫ్లెక్సీ పంపలేదు...**
**ప్రసన్నకుమార్, పోస్ట్ మాస్టర్, కొత్తగూడెం**



పోస్టాఫీసు వారోత్సవాలకు సంబంధించి ఈనెల 6 నుండి 10వతేదీ వరకు నిర్వహించా లని ఆదేశాలు వచ్చాయి. ఫ్లెక్సీని కూడా ఖమ్మం డివిజన్ నుండి పం పిస్తాఅన్నారు. కానీ అది రాలేదు. 9న కొంత మంది విద్యార్థులకు పోస్టాఫీస్ సేవలపై అవగాహన కల్పించాం. బ్రహ్మకుమారీస్ వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతో సంపూర్ణ ఆరోగ్యం

**కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ**






భద్రాద్రికొత్తగూడెంప్రతినిధి,అక్టోబర్10(నినాదం): అనవసర ఆలోచనలకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లబిస్తుందని తద్వారా పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ హైస్కూల్, చుంచుపల్లిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతివ్యక్తి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంతే ముఖ్యమన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలి, ఒత్తిడి, మరియు ఆందోళనల కారణంగా చాలా మంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు పెరుగుతున్నా యని అన్నారు. పనివత్తిడి, నిద్రలేమి, ఆరోగ్య అలవాట్లు మార్పులు, విచారణ, మానసిక స్థితి మార్పులతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని సుజాత నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి .రమేష్ అన్నారు. చిన్నచిన్న సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పురుషోత్తం రావు, పి.నిరంజన్ రావు, సాహితీ పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**ఖమ్మం ఎంపి రఘురాం రెడ్డి**







ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం): నేటి విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని మరింతగా పెంపొందించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో బాలసాని సన్యాసయ్య మెమోరియల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే నచ్చిన క్రీడలో సాధన చేస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఎల్లప్పుడూ లభిస్తుందని, ప్రపంచంతో పోటీపడేలా నూతన క్రీడా విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. గెలుపోటములను పట్టించుకో వద్దని ఆత్మవిశ్వాసంతో క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఇంత చక్కటి టోర్నీని ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ను ఎంపీ అభినందించారు. అసోసియేషన్ బాధ్యులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, కార్యదర్శి వీఎస్ఎస్ మూర్తి, డాక్టర్ రవి మారుతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణారెడ్డి, మొగిలిచర్ల సైదులు, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యమే మంచి మనుషులుగా తీర్చిదిద్దుతుంది

**సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు**
**న్యాయసేవ సంస్థ, స్నేహ సొసైటీ ల ఆధ్వర్యంలో 'మానసిక ఆరోగ్య దినోత్సవం**




నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం) : మనుషుల మానసిక ఆరోగ్యమే మంచి మనుషులుగా తీర్చిదిద్దుతుందనినిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో న్యాయసేవ అధికార సంస్థ స్నేహ సొసైటీ సౌజన్యంతో నిర్వహించిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రధానోపన్యాసం చేశారు.ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో మానసిక ఆరోగ్యం గూర్చి అవగాహన సదస్సులు, సమావేశాలు, చర్చగోష్టులు నిర్వహిస్తుందని అంతటి ప్రాధాన్యత ఉన్న అంశంపై న్యాయసేవ సంస్థ, స్నేహ సొసైటీలు కలిసి ఉమ్మడిగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం వలన సమాజంలో మంచి సందేశం వెళుతుందని ఆయన తెలిపారు. పిల్లలఎదుగుదలకు మానసిక ఆరోగ్యం ఆరోగ్యకరంగా ఉండటానికి కుటుంబ సభ్యులు జాగరుకతతో ఉండాల్సిన అవస్యకత ఉన్నదని వెల్లడించారు. విద్య, ఉద్యోగ రంగాలలో ఉన్న యువత మానసిక పరిపక్వత కలిగి ఉండాలని ఆయన ఉద్బోదించారు. మానసిక ఆరోగ్యమే యువత భవిష్యత్ ను తీర్చిదిద్ది దేశానికి మేధాసంపత్తి కలిగిన యువశక్తిని అందిస్తుందని జడ్జి ఉదయ్ భాస్కర్ రావు పేర్కొన్నారు. పిల్లలను, యువతను ఆరోగ్యం పట్ల వారి తల్లుల పెంపకమే కీలకమని ఆ మహిళల మానసిక ఆరోగ్యం విషయంలో వారి పుత్రిక, పుత్రరత్నాలు ప్రత్యేక శ్రద్ధా వహించాల్సిన గురుతర బాధ్యత ఉన్నదని అన్నారు. మహిళలు సమాజానికి వెన్నుముకలాంటి వారని, వారి మానసిక ఆరోగ్యం దెబ్బతినంటే కుంగుబాటేనని తెలిపారు. అందరం మానసిక ఆరోగ్య%శీ%గా ఉంటేనే అందమైన, ఆనందదా యకమైన కుటుంబాలను నిర్మించుకోవచ్చని ఆయన వివరించారు. వృద్ధాప్యంలో ఉన్న వృద్ధుల మానసిక ఆరోగ్య పరిస్థితిని గమనిస్తూ వెళ్లాలని జడ్జి కోరారు. మానసిక వైద్యులు విశాల్, రవితేజ లు మాట్లాడుతూ పని ఒత్తిడి ఎంత ఉన్న మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. సంతోషంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం మనవంతు అవుతుందని తెలిపారు. మత్తు పదార్థాలకు లోను కావద్దని అవి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయనివారు అన్నారు. నేటి డిజిటల్ యుగంలో సెల్ ఫోన్ అత్యధికంగా అందరిపై మానసిక అనారోగ్య హేతువు అవుతున్నదని వారు తెలిపారు. స్నేహ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ స్నేహ సొసైటీలో దివ్యాంగులు, మానసిక ఆరోగ్యం బాగా లేని వారిని అందరిని అక్కున చేర్చుకుని ప్రతిభావంతులుగా మారుస్తున్నామని తెలిపారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి జ్యోతి ప్రసంగిస్తు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు కలిసి మానసిక ఆరోగ్యం విషయంలో తమ పరిధిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య కార్యక్రమానికి సందానకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో న్యాయవాది ఆశ నారాయణ, స్నేహ సొసైటీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దనే తయారు చేసిన పౌష్టిక ఆహారాన్ని అందించాలి

**- ఐసిడిసి సూపర్వైజర్ సత్య శ్రీల**



ఖమ్మం, అక్టోబర్ 10(నినాదం): చిన్నారుల కోసం ఇంటి వద్దనే తయారుచేసిన పౌష్టిక ఆహారాన్ని తల్లులు అందించే బాధ్యత ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్య శీల అన్నారు. శుక్రవారం ఖమ్మం నగర పరిధిలోని సారథినగర్ 6అంగన్వాడి సెంటర్‌లో పోషణ మాసంలో భాగంగా సెంటర్లో చిన్నారి తల్లులతో సమావేశం నిర్వహించివారికి పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చక్కెర మరియు నూనె వాడకాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవాలని పిల్లలకు జంక్ ఫుడ్ ని అలవాటు చేయకుండా ఇంటి వద్దనే పౌష్టికాహారాన్ని తయారు చేస్తూ పిల్లలకు తినిపించాలని తద్వారా కుటుంబం మొత్తం ఆరోగ్యవంతులవుతారని తెలియజేయడం అయినది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్ సుధారాద, తల్లులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాతృమూర్తికి సీఎం నివాళులు





నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం) : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మి నర్సమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి సీయం రేవంత్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. గత నెల 29న లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. నిజామాబాద్ బోర్గాం(పి)శివారులోని ప్రైవేట్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 1గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి సమీకృత జిల్లా కార్యాలయం సముదాయం హెలిప్యాడ్ వద్ద జిల్లా పోలీసుఅధికారులు పటిష్ఠబందోబస్తు మధ్య ఆహ్వానించారు. అనంతరం కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి భూమారెడ్డి కన్వెన్షన్‌హాల్‌కు చేరుకుని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం భూపతి రెడ్డినిఆయన కుటుంబ సభ్యులనుపరామర్శించితన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీఎంతోపాటు జిల్లాఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేముల నరేందర్ రెడ్డి, మహ్మద్అలీషబ్బీర్,ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి,ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్‌తహెర్, రాష్ట్ర ఖజానా అభివృద్ధి సంస్థచైర్మన్ ఈరవత్రి అనిల్, డీసీసీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి,ఆర్మూర్‌కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ వినయ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి అవమానం

**తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు**
**ప్రజా స్థలాల్లో విగ్రహాల దుస్థితి**

పాలేరు అక్టోబర్ 10 ( నినాదం) : నేలకొండపల్లిలో వీరనారి తెలంగాణ పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ ఆత్మ గౌరవాన్ని పాతాళానికి తొక్కేశారు. ఈ ఘటన కేవలం విగ్రహాన్ని తొల గించడం మాత్రమే కాదు, తెలంగాణ వీరత్వాన్ని ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడ మేనని స్థానిక ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. గతంలో డ్రైనేజీ నిర్మాణం జరుగుతున్నప్పుడు విగ్రహం డ్రైనేజీ వైపు ఉండటంపై ఘాటుగా గొంతు చించుకున్న విగ్రహ స్థాపక నేతలు ఇప్పుడు నిర్మాణాలకు అడ్డు వస్తుందనే సాకుతో దానిని తొలగించడానికి గుట్టు చప్పుడు కాకుండా అంగీకరించారనే వార్త స్థాని కంగా వినిపిస్తోంది. మళ్లీ కొత్త విగ్రహం ఏర్పాటు చేస్తాం,అనే ఒప్పందంతో విగ్రహాన్ని తరలించారని ప్రజల్లో చర్చనడుస్తోంది. ఈ చర్య ఒక రకంగా వీర నారి విగ్రహాన్ని అమ్మకానికి పెట్టడమేనా? అని ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఐలమ్మ విగ్రహం ఆదరణ లేకుండా రోడ్ డివైడర్ పైనే ఉంచబడింది. వీరనారికి దక్కిన ఈ అవమానం,పై మండల కేంద్రంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. డబ్బులకు ఆశపడి విగ్రహాన్ని తొలగించారా? రాజకీయ ప్రయోజనాలు ఆశించారా? అనే విషయంపై ఐలమ్మ విగ్రహ స్థాపకులు పూర్తి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు. నేడు చాకలి ఐలమ్మ విగ్రహం ఆదరణ లేకుండా డివైడర్పై పడి ఉండటానికి దారుణమైన పరిస్థితి రావడానికి నిస్సందే హంగా మండల అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం. విగ్రహం ఏర్పాటు సమయం లోనే అధికారులు తమ ఉద్యోగ ధర్మాన్ని ప్రజాస్థలాల పట్ల జవాబు దారీతనాన్ని పూర్తిగా విస్మరించారు. రోడ్డు విస్తరణ లేదా డ్రైనేజీ నిర్మాణాలు జరిగే అవకాశం ఉన్న చోట విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం అధికారుల భవిష్యత్ అంచనా వైఫల్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. అంతేకాదు,విగ్రహ



ఏర్పాటుకు చట్టబద్ధమైన పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వకుండా,జరుగు తున్నది జరగనివ్వండి అనే బాధ్యతారాహిత్య ధోరణిలో వ్యవహరించారు. ఈ మొ త్తం వ్యవహారం ఒక వ్యవస్థాత్మక వైఫల్యానికి ప్రతీక. చట్టపరమైన స్పష్టమైన ఆదేశాలు ఉన్నా,భవిష్యత్ అవసరా లను, ముందుగానే అంచనా వేసే దూరదృష్టి లేకుండా ,రాజకీయ ఒత్తిళ్లకు తలవంచి మండల అధికా రులు అనుమతులు జారీ చేసిన తీరు నేడు ఐలమ్మ విగ్రహం రోడ్ డివైడర్పై అనాధలా పడి ఉండే దుస్థితికి కారణమైంది. సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ధిక్కరిం చడం నుండి ప్రారంభమైన ఈ నిర్లక్ష్య నిర్లక్ష్యం ప్రణాళిక లేక పోవడం, చట్టబద్ధమైన అనుమతులు నిర్లక్ష్యం చేయడం,శాశ్వత ఏర్పాటుకు పర్యవేక్షణ లోపించడం ఇవన్నీ చివరికి ఒక వీరనారి గౌరవం రోడ్డుపై పడిఉండే స్థాయికి తీసుకువచ్చింది. రాజకీయ స్వార్థం,పరిపాలనా బాధ్యతా రాహిత్యం కలిసినప్పుడు ప్రజాస్థలా ల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల పరిస్థితి ఎలా హీనస్థితికి చేరుతుందో ఐలమ్మ విగ్రహం ఘటన స్పష్టంగా చూపిస్తోంది. ఇది కేవలం ఒక విగ్రహం దుస్థి తి మాత్రమే కాదు చట్టం, పరిపాలన,ప్రజాస్వామ్య విలువల పట్ల అధికార యంత్రాంగం చూపిన నిర్లక్ష్యానికి నిదర్శనం అని ప్రజలు చర్చిస్తున్నారు.

## సీఎంకు వినతిపత్రం సమర్పించిన టీఎన్జీవోస్ అధ్యక్షులు సుమన్



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం) : నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రెవెన్యూ ఫోరం జిల్లా అధ్యక్షులు రమణ్ రెడ్డి, రెవెన్యూ ఫోరం జిల్లా సహాధ్యక్షులు శ్రీనివాస్ రావు, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, ఇందిర, శ్రీవేణి, విజయలక్ష్మి, సునీల్, స్వామి, మారుతి, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, సలహాదారుల వనమాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని భారీ ర్యాలీ






మణుగూరు అక్టోబర్10 (నినాదం):బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలుచేయాలని కోరుతూ మణుగూరులో బీసీ సంఘం ఆధ్వర్యంలో వందలాది మంది బీసీ కార్యకర్తలు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా బీసీ సంఘం కార్య కర్తలు ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై పలు రాజకీయ పార్టీలో కుట్రలు జరు గుతున్నాయని ఈ కుట్రాలను సమర్థవంతంగా ఎదుర్కొంటామని నినాదం చేశారు. ర్యాలీ అనంతరం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ అమలులో భారీ ఎత్తులో కుట్రలు చేస్తున్నారని కుట్రలు అన్నిటిని బీసీ సంఘం కార్యకర్తలు గుర్తించడం జరిగిందని వారి సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బీసీ సంఘం కార్యకర్తలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లువారు పేర్కొన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 కూడా విడుదల చేసిందని ఆ తర్వాత ఎన్నికల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేయగా, కొంతమంది నేతలు రిజర్వేషన్ అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా న్యాయస్థానాల ద్వారా అడ్డుకోవటం చాలా హేయమైన చర్య అని వారు పేర్కొ న్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు పూర్తవు తున్న బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందినట్లు వారి పేర్కొన్నారు. బీసీలు రిజర్వేషన్ కొరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కృషిని హర్షిస్తూ రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేసేంతవరకు అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని వారు హెచ్చరించారు.

బీసీ సంఘాల సత్తాఏమిటో రాబోయే ఎన్నికల్లో చూపిస్తామని నాయకుల భవిష్యత్తుని తారు మారు చేసే శక్తి బీసీ సంఘం బిడ్డలకు ఉందని వారి సందర్భంగా పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్‌పై ఎట్టి పరిస్థి తుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వము వెనకంజు వేయకూడదనీ వారుడిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల కార్యదర్శిబుర్ర సోమేశ్వర్ గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, కోశాధికారి వీరబాబు, సహాయ కార్యదర్శి ముత్యం రమేష్ గౌడ్, మండల అధ్యక్షులు రాలు వాసక్తి కవిత, గూడర్పు శిరీష విజయ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించాం

**ముంబై తరహాలో విశాఖ అభివృద్ధి**
**2028 నాటికి దేశంలో ఒక ప్రత్యేక సిటీగా వైజాగ్**
**15ఏళ్ల సిఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబుడులు రాలే**
**కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు వివరణ**



**అమరావతి, అక్టోబర్10(నినాదం):** వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు చాలా రకాలుగా ప్రయత్నాలు చేసామని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే.. దానిని మూతపడకుండా చేయగలిగామని చెప్పారు. ఏపీ కేబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటకు తీసుకుని రాగలిగామని పేర్కొన్నారు. వైజాగ్‌కు రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులను తీసుకువచ్చామని పేర్కొన్నారు. 2028 నాటికి వైజాగ్ దేశంలో ఒక ప్రత్యేక సిటీగా ఉండబోతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీ రంగంలో లక్షలాది ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. వెస్ట్‌లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ అభివృద్ధి చెందబోతుందన్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. విశాఖను ముంబై లాగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్‌లో పంచాయతీలు రేషనలైజేషన్ చేసి రూరల్, అర్బన్ పంచాయితీలుగా చేయాలని తెలిపారు. తన 15 ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలేదని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్‌లో 4 లక్షల 70 వేల మంది ఆంధ్రాలో పని చేస్తున్నారని తెలిపారు. దీనిని 10 లక్షలకు పెంచాలని అధికారులకు చెప్పినట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, సెక్రటరీలకు చెప్పినప్పటికీ శాఖను నడిపించాల్సిన బాధ్యత మంత్రులదే అని తెలిపారు. శాఖలో పని చేయకపోతే వారిని పిలిచి మందలించాల్సింది మంత్రులే అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాల్సింది మంత్రులే కానీ అధికారులు కాదనే విషయం గుర్తు పెట్టుకోవాలని సీఎం చెప్పారు.అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ మనకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదంతా విజినరీ సిఎం చంద్రబాబు వల్లనే సాధ్యం అయ్యిందన్నారు.

## లిక్కర్ స్కామ్ కేసులో ఊరట

**చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ముందస్తు బెయిల్**



**న్యూఢిల్లీ, అక్టోబర్10(నినాదం):** ఏపీ పాలిటిక్స్ లో తీవ్ర దుమారం రేపిన లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎ 39గా ఉన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది సుప్రీంకోర్టు. మోహిత్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ పై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో ఏపీ సర్కార్ కు నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. లిక్కర్ స్కాం కేసులో మోహిత్ రెడ్డిని ఎ39 గా ఉండగా.. ఎ38గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రస్తుతం విజయవాడ జైల్లో జ్యూడిష రిమాండ్ లో ఉన్నారు.2025 జూన్ 18న చెవిరెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. లిక్కర్ స్కాం ద్వారా వచ్చిన డబ్బులు మోహిత్ రెడ్డి ప్రభుత్వ వాహనాల ద్వారా తరలించారని సిట్ ఆరోపిస్తోంది. ఇదిలా ఉండగా.. లిక్కర్ స్కాంలో బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు మోహిత్ రెడ్డి. హైకోర్టులో మోహిత్ రెడ్డికి దక్కకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మోహిత్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఇవాళ విచారణ జరిపిన సుప్రీంకోర్టు మోహిత్ రెడ్డి వాదనలతో ఏకీభవించి ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

## ములకల చెరువులో నకిలీ మద్యం కేసు

**గన్నవరం ఎయిర్‌పోర్టులో జనార్ధన్‌రావు అరెస్ట్**

**విజయవాడ, అక్టోబర్10(నినాదం):** అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ1గా ఉన్న విజయవాడకు చెందిన జనార్ధన్‌రావును గన్నవరం ఎయిర్‌పోర్టులో ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దక్షిణాఫ్రికా నుంచి జనార్ధన్ విజయవాడ వస్తున్నాడని తెలుసుకున్న పోలీసులు.. గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకొని అతడిని అదుపులోకి తీసుకున్నారు. విజయవాడకు చెందిన జనార్ధన్‌రావు, అతని అనుచరుడు రాజు కలిసి ములకలచెరువు కనుగొండ ఆర్చి ప్రాంతంలో ఓ ఇంటిని అ÷-దదెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల దాడులు నిర్వహించి రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే.

## స్టాల్ ఇన్‌మాల్‌తో గ్రామీణ హస్తకళాకారులకు చేయూత

**స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం**
**జనవరి 9 వరకు స్టాల్ ఇన్ మాల్ ద్వారా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు**
**నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎం బెహ్రా**

**విజయవాడ, అక్టోబర్10(నినాదం):** స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులకు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలనే లక్ష్యంతో ప్రైవేటు షాపింగ్ మాల్స్‌లోనూ స్టాల్ ఇన్ మాల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) ఎంఎం బెహ్రా అన్నారు. ాబార్డ్ ఆర్థిక సహాయంతో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పీవీపీ మాల్‌లో ఏర్పాటుచేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను శుక్రవారం నాబార్డ్ నాబార్డ్ డీజీఎం ఎంఎం బెహ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించి, వారి జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు కళాత్మక సంపదను భావితరాలకు అందజేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన చేనేత వస్త్రాలు, జ్యూట్ బ్యాగులు, కలంకారి వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు, ముత్యాల దండలు వంటి ప్రదర్శన, అమ్మకాలు వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకోవడంతో మంచి సత్ఫలితాలనిచ్చాయన్నారు. ప్రస్తుతం ఏర్పాటుచేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శన జనవరి 9 వరకు ఉంటుందని.. మన రాష్ట్రంతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి కూడా కళాకారులు తమ ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతారన్నారు. పీవీపీ మాల్‌లో ఏర్పాటుచేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను తిలకించి స్వయం సహాయక బృందాల మహిళల ఆర్థిక పురోగతికి చేస్తున్న ప్రయత్నంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంఎం బెహ్రా కోరారు. నేస్తం సంస్థ సీఈవో వి.సురేష్ మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో విశాఖపట్నం, విజయవాడ పట్టణాలలో స్టాల్ ఇన్ మాల్స్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని, ఒక్కో ప్రదర్శన 90 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. హస్తకళాకారులు, చేతివృత్తిదారులకు 15 రోజులపాటు ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంత ప్రజలకు గ్రామీణ హస్తకళారూపాలను తయారీ ధరలకే అందించాలనే లక్ష్యంతో పాటు కళాకారులకు మరింత ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాబార్డ్ అసిస్టెంట్ మేనేజర్ కల్లేష్, నేస్తం స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, గ్రామీణ హస్తకళాకారులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో.. వైద్యరంగంలో విప్లవం

**ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం**
**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, అక్టోబర్10(నినాదం):** ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని.. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌తో సామాన్యుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సూపర్ జీఎస్టీ 2.0తో వివిధ రంగాల్లో భారం తగ్గిందని.. జీవిత బీమాపై పాత రేటు 18 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందని, ఆరోగ్య–కుటుంబ బీమాలోనూ ఇదే రకమైన మినహాయింపు అందుబాటులోకి వచ్చిందన్నారు. గతంలో ప్రాణ రక్షక మందులపై జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందన్నారు. వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ కిట్లుపై 12 శాతం ఉన్న పన్ను 5 శాతానికి తగ్గిందన్నారు. ఈ సంస్కరణలతో జరుగుతున్న మేలుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, రైతు సేవా కేంద్రాలు, అంగన్వాడీలు, విద్యా సంస్థలు.. ఇలా ప్రతిచోటా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ఆదా అయిన సొమ్ము ప్రజల జీవితాలకు కొత్త దిశను చూపిస్తాయని, ఈ డబ్బు పెట్టుబడి కోసం, చదువుకోసం, డిపాజిట్ల కోసం.. ఇలా వివిధ రకాలుగా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కొత్త జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు దాదాపు రూ. 300 కోట్లు మేర ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇంత మంచి అవగాహన కార్యక్రమంలో భాగస్వాములైన జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు.. ఇలా ప్రతిచోటా కొత్త జీఎస్టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాలకు సంబంధించి అధిక ప్రయోజనాలు సామాన్యులకు చేరువవుతున్నాయన్నారు. జీవిత బీమాలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజ్ లభిస్తుందని, ఆరోగ్య కుటుంబ బీమాలో ప్రతి రెన్యువల్‌లోనూ 18 శాతం ఆదా అవుతుందని వివరించారు. చికిత్సా ఖర్చులు, పరీక్షల ఖర్చులూ తగ్గుతాయని వెల్లడించారు.సాధారణ మందులపై పాత జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందని, టెస్టింగ్ కిట్లుపై పాత జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందన్నారు. వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ రంగాల్లో జీఎస్టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

**విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు**
**ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టు**
**పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణం**
**గేమ్ చేంజర్‌లా టూరిజం పాలసీ**
**కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్ధసారథి**



**అమరావతి, అక్టోబర్10(నినాదం):** మొత్తం రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్ధసారథి మీడియాకు వెల్లడించారు. విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు, ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టుకు, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. శ్రీశైలం ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు, సబ్సిడీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇలా కేబినెట్ కీలక నిర్ణయాలకు అమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్ధసారథి తెలిపారు. శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంపై ఆయన మాట్లాడారు. క్యాబినెట్ రాష్ట్ర ఆర్థిక పురోగతికి, ఏఐ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్ఐపీబీ మీటింగ్‌లో చర్చించిన నిర్ణయాలకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన 15 నెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు అనేక పాలసీలు ఇచ్చామని కొలుసు పార్ధసారథి తెలిపారు. వివిధ పాలసీలకు అనుగుణంగా ప్రోత్సాహకాలు ఇచ్చి రూ.1.17లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సుమారు 70 వేల ఉద్యోగాలు వచ్చేలా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే టాటా పవర్ రెన్యూవబుల్ లిమిటెడ్ ప్లాంటు, చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తోటపల్లి బ్యారేజి నుంచి 24 ఎంసీఎం నీటి ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్ధసారథి పేర్కొన్నారు. దీనితో పాటు ఎవాపరేషన్ లాసెస్‌కు కూడా నీటిని కేటాయించినట్లు తెలిపారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రాడెక్టల కింద కర్నూలు జిల్లాలో రూ.758 కోట్లతో ప్యాక్టరీ నెలకొల్పడానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 500 మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. టూరిజం పాలసీ ఒక గేమ్ ఛేంజర్ అందుకే దానిపై కేబినెట్ ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పుకొచ్చారు. దానికోసం ప్రత్యేకమైన ల్యాండ్ పార్సిల్స్ ఏర్పాటు చేయలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్ధసారథి స్పష్టం చేశారు.

## 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు



**విజయవాడ, అక్టోబర్10(నినాదం):** యువతలో కళా నైపుణ్యం, జాతీయభావం పెంపొందించడంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ కొత్తపేట కేబీఎన్ కళాశాలలో యువజనోత్సవాలు నిర్వహించనున్నామని.. 2025, సెప్టెంబర్ 1 నాటికి 5-29 ఏళ్ల వయసుకలిగిన, జిల్లాస్థానికత ఉన్న యువత పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. వికసిత్ భారత్ జిల్లా స్థాయి – కల్చరల్ అండ్ ఇన్నొవేషన్ ట్రాక్ విభాగంలో ఫోక్ డ్యాన్స్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, పొయెట్రీ, డిక్లమేషన్, ఇన్నొవేషన్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు ఈ నెల 22లోపు పేర్లు నమోదు చేసుకోవాలని లేదా వేదిక వద్ద 23వ తేదీ ఉదయం పేర్లను నమోదు చేసుకోవచ్చున్నారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి విజేతలు, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9949522694, 9032115987 నంబర్లలో కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చని యు.శ్రీనివాసరావు తెలిపారు.

## నందగోకులం కొత్త ఎక్స్‌పీరియన్స్





**లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం**
**సేవ్ ద బుల్ నినాదం ఆకట్టుకుంది**
**విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ ప్రారంభం**
**పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు అద్భుతం**
**నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబునాయుడు**

**నెల్లూరు, అక్టోబర్10(నినాదం):** సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజం రుణం తీర్చుకోవాలని అన్నారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ నేపథ్యంలో నందగోకులం లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. అనంతరం విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌ను సందర్శించారు. అలాగే.. విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్ట్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. నందగోకులంలో పశువుల పరిరక్షణ, లైఫ్ స్కూల్, ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించడం తనకు కొత్త ఎక్స్‌పీరియన్స్ అని చంద్రబాబు తెలిపారు. బొగ్గు, నీరు, సోలార్, గాలితో విద్యుత్ ఉత్పత్తి కాగా.. ప్రస్తుతం ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి చేయడం ఇదే తొలిసారి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉంటుందన్న సీఎం.. అందులో ఏపీ నెంబర్ వన్‌గా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల అంశాన్నీ సీఎం ప్రస్తావించారు. విశ్వసముద్ర ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉంది. వినూత్న ప్రయోగాలతో మూడు ప్రాజెక్టులను నెలకొల్పారు. మన రాష్ట్రంలో ఒంగోలు జాతి ఎద్దులు కనుమరుగయ్యాయి. కానీ, బ్రెజిల్‌లో ఒంగోలు జాతి బ్రీడ్‌ను ప్రపంచానికి అందించే పరిస్థితికొచ్చారు. 'నందగోకులం –సేవ్ ది బుల్' కార్యక్రమం చాలా విశిష్టమైనది. పేద విద్యార్థులను తీసుకొచ్చి నందగోకులం–లైఫ్ స్కూల్‌లో శిక్షణ ఇస్తున్నారు. సాధారణ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు. సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం అన్నారు.15,000 టన్నుల ధాన్యం నూకలతో ఇథనాలు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా రైతులకి ఆదాయం పెరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రకృతి పరిరక్షణకి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలని అందిపుచ్చుకున్నారని చెప్పారు. ఎద్దులతో విద్యుత్తు ఉత్పత్తి చేయడం ఎక్కడా లేదని చెప్పారు. పవర్ ఆఫ్ బుల్స్ చాటుతూ.. 5 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నారని చంద్రబాబు వివరించారు. నందగోకులం సేవ్ ది బుల్ అనే నినాదం ఎంతో విశిష్టమైందని చంద్రబాబు గుర్తు చేశారు. నందగోకులం లైఫ్ స్కూల్లో పేద పిల్లలకి చదువులు చెబుతున్నారని చెప్పారు. సామాన్య పిల్లలని అనితరసాధ్య వ్యక్తులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. సమాజం వల్ల పైకొచ్చిన వారు సమాజానికి డబ్బు ఇవ్వడం కాదు. పిల్లలకి అన్ని సదుపాయాలు కల్పించి, బెస్ట్ సిటిజన్స్‌లా తయారు చేయాలని ఆయన సూచించారు. చింతా శశిధర్ ఫౌండేషన్ ది బెస్ట్ స్కూల్ నడుపుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. దగదర్తిలో ఎయిర్ పోర్టు, కృష్ణపట్నంకి సీ పోర్టు, నేషనల్ హైవే, రైల్వే కనెక్టివిటీలు వస్తాయని స్పష్టం చేశారు. 2047లో ప్రపంచంలోనే మనదేశం ఒక శక్తిగా ఎదగబోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అందులో మన ఏపీ మరింత శక్తిగా ఎదుగుతుందని వివరించారు. విశాఖలో రూ.87వేల కోట్లతో ఆర్టిఫిషియల్ సెంటర్ రాబోతుందని చెప్పారు. పేదలని బయటకి తీసుకువచ్చే బాధ్యత అందరూ తీసుకోవాలని సీఎం చంద్రబాబు వెల్లడించారు

## అక్రమాలు బయట పడతాయనే భయం

**అందుకే అసెంబ్లీకి మొఖం చాటేస్తున్న జగన్**
**అధికారంలో ఉన్నా.. విపక్షంలో ఉన్నా మారని నైజం**
**ఘాటు విమర్శలు చేసిన అనకాపల్లి ఎంపి రమేశ్**



**అనకాపల్లి, అక్టోబర్10(నినాదం):** అక్రమాలు, అవినీతి బయటపడతాయనే భయంతో ఏపీ అసెంబ్లీకి జగన్ రావడం లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై అనకాపల్లి ఎంపీ రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తీరుపై విమర్శలు గుప్పించారు. అనకాపల్లిలో ఎంపీ రమేశ్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కుర్చీలో ఉన్నప్పుడు జగన్ అసెంబ్లీకి వెళ్తే.. తాను సెల్యూట్ కొడతానని స్పష్టం చేశారు. ఇటీవల పులివెందులలో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు చూస్తే జగన్‌కి ప్రజా మద్దతు ఎలా ఉందో తెలుస్తోందని విమర్శించారు. గతంలో తమిళనాడులో ఒక్కరే గెలిచిన కరుణానిధి కూడా అసెంబ్లీకి వెళ్లారని గుర్తుచేశారు. గురువారం జగన్‌కి వచ్చిన జనం.. ఒక ఎమ్మెల్యే రోడ్ షో చేసిన కూడా వస్తారని ఎద్దేవా చేశారు. పీపీపీ విధానంలో ఏపీలోని 17 కాలేజీలను నిర్మిస్తే, తన అవినీతి బయటపడుతోందని జగన్ భయపడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉండి జగన్ రాష్ట్రాన్ని ఎంత సర్వనాశనం చేశారో.. ప్రతిపక్షంలో ఉండి కూడా అలాగే వ్యవహారిస్తున్నారని ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల పీపీపీ విధానంపై జగన్‌కి కనీస అవగాహన లేదని ఎంపీ రమేశ్ ఆక్షేపించారు. దేశంలో గుజరాత్, యూపీ రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించి జగన్ మాట్లాడాలని హితవు పలికారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుంటే.. జగన్ అండ్ కో అడ్డుకోవాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏపీకి పరిశ్రమలు రాకుండా పారిశ్రామికవేత్తలకు మెయిల్ పంపించి జగన్ అండ్ కో బెదిరిస్తున్నారని ఆరోపించారు. జగన్ ఎన్ని నాటకాలు ఆడినా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యదీక్షతతో ఏపీని అభివృద్ధి చేసి తీరుతామని ఉద్ఘాటించారు. జగన్‌కి ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని.. దేనికైనా సమాధానం చెప్పడానికి కూటమి పార్టీల నాయకులు సిద్ధంగా ఉన్నారని, చర్చకు రావాలని ఎంపీ రమేశ్ సవాల్ విసిరారు. ఒక్కసారైనా అసెంబ్లీకి వెళ్తే జగన్‌కు సెల్యూట్ చేస్తా అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం చూడలేక వైఎస్ జగన్ భయంకర వాతావరణ సృష్టిస్తున్నారని మండిపడ్డారు.. పులివెందులలో జడ్పీటీసీ ఎన్నికల్లో డిపాజిట్లు పోయినా ఇంకా జగన్ మారలేదన్నారు.. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. గుజరాత్‌లో విజయవంతంగా నడుస్తున్న పిపిపివిధానాన్ని కూటమి ప్రభుత్వం ఇక్కడ అమలు చేస్తుందన్నారు.. 50 సంవత్సరాల రాజకీయ జీవితం ఉన్న అయ్యన్నపాత్రుడు గురించి జగన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.. స్పీకర్ అయ్యన్నపాత్రుని ఎదుర్కొనే ధైర్యం ఉంటే జగన్ ఒకసారైనా అసెంబ్లీకి వెళ్లాలని సూచించారు.. నీ కోసం ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కోరతానని తెలిపారు.
వైఎస్ జగన్ అసెంబ్లీకి వెళ్తే తన ప్రభుత్వంలో చేసిన అక్రమాలు బయటపడతాయన్న భయం ఉందని దుయ్యబట్టారు.. అసెంబ్లీని ఫేస్ చేయలేని ప్రతిపక్ష నాయకుడు జగన్ అని సెటైర్లు వేశారు.

## సీఐ విధులకు ఆటంకం

**మాజీమంత్రి పేర్నినానిపై చర్యలు**
**ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

**మచిలీపట్నం, అక్టోబర్10(నినాదం):** ఆర్‌పేట సీఐపై మాజీ మంత్రి, వైకాపా నేత పేర్ని నాని వ్యవహరించిన తీరుపై జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐ విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించిన పేర్ని నానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల మెడికల్ కాలేజీవద్ద జరిగిన నిరసన కేసులో కొంత మందికి నోటీసులు ఇచ్చి విచారిస్తున్నాం. అందులో భాగంగా ఏ8గా ఉన్న మేకల సుబ్బన్నను కూడా స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నాం. ఆ సమయంలో పేర్ని నాని.. వైకాపా కార్యకర్తలతో కలిసి స్టేషన్‌కు వచ్చారు. ఎస్‌హెచ్‌వో ఛాంబర్‌లోకి వచ్చి విచారణ అధికారి అయిన సీఐను బెదిరించేలా మాట్లాడారు. దీన్ని పోలీస్ శాఖ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం. సీఐ విధులకు ఆటంక పరచడమే కాకుండా దురుసుగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదు. పోలీస్ స్టేషన్‌కు రావడంలో తప్పులేదు. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చు. అంతేగానీ, విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తిని విడిపించుకొని వెళ్లిపోతా అనడం సరికాదు. పోలీసులతో మాట్లాడేటప్పుడు గౌరవంగా మాట్లాడాలి. మేం కూడా అదే గౌరవంతో మాట్లాడుతాం. గ్రూపులుగా వచ్చి గలాటా సృష్టించడం మంచి పద్ధతి కాదు. దీనిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని ఎస్పీ తెలిపారు.

## మానసిక ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం..

**సమష్టి భాగస్వామ్యంతో ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులేద్దాం**
**మానసిక ఆరోగ్య రంగంలో ఇండ్లాస్ సేవలు ప్రశంసనీయం**
**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ, అక్టోబర్10(నినాదం):** మానసికంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషిచేద్దామని.. దేశంలో ఎక్కడాలేని విధంగా కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మానసిక ఆరోగ్యానికి భరోసా కల్పించే వివిధ కార్యక్రమాలతో పాటు వైద్య సేవలు అందిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాలులో 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణ' అంశంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మంత్రి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి తదితరులతో కలిసి 'మెంటల్ హెల్త్ వాక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లతో ప్రజల్లో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 97 కోట్ల మంది వివిధ రకాల మానసిక రుగ్మతలకు గురైనట్లు వెల్లడించారు. మానసిక ఆరోగ్య సమస్యల వల్ల ప్రపంచ ఆరోగ్య వ్యవస్థకు ఏటా ట్రిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లుతోందన్నారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యల బారినపడుతున్నారని.. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో 14-24 శాతం మంది గురవుతున్నట్లు తెలిపారు. మానసిక రుగ్మతలు, ఒత్తిళ్ల వల్ల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయన్నారు. సమాజానికి వెలకట్టలేని వైద్యసేవలందిస్తున్న మానసిక వైద్యులు, క్లినికల్ సైకాలజిస్టుల కొరత వుందని, ఆ కొరత తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని.. ఇండ్లాస్ హాస్పిటల్‌లో క్లినికల్ సైకాలజీ కోర్సులు ప్రారంభమైనట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో లేని విధంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో టెలీ మానస్ ద్వారా మానసిక ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రతి జిల్లాలోనూ మెంటల్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. దేశ వ్యాప్తంగా 27 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఇస్తే మన రాష్ట్రానికి ఒక కేంద్రం వచ్చిందని, విశాఖపట్నంలోని ప్రభుత్వ మానసిక వైద్యశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అప్‌గ్రేడ్ అయిందన్నారు.

## శాంతికాముకులు ట్రంప్ లాగా ఉండరు !



ఎడిటోరియల్

ప్రపంచ ప్రజలు ఎవరు కూడా యుద్ధాలను కోరుకోవడం లేదు. ఘర్షణలను ఆహ్వానించడం లేదు. ప్రశాంతంగా బతకాలని కోరుకుంటున్నారు. ఇస్లామిక్ ఉగ్రవాదులు తప్ప మిగతా ప్రపంచమంతా ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో కేవలం ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసమే ట్రంప్ ప్రయత్నించడం వెర్రితనం తప్ప మరోటి కాదు. వాణిజ్య సుంకాలతో ప్రజలను అస్థిరంలోకి నెట్టిన ట్రంప్ ఎప్పటికీ శాంతి కాముకుడు కాదు. బలవంతంగా గాజా, హమాస్ మధ్య శాంతి కుదిరినా అది ట్రంప్ ఖాతాలో వేయలేం. తనను తాను శాంతిదూత అని చెప్పుకుంటున్న అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ కేవలం నోబెల్ ప్రైజ్ కోసమే విన్యాసాలు చేస్తున్నారు. యుద్ధాలే కాదు..ఆర్థిక యుద్ధాలు కూడా యుద్ధం కిందకే వస్తాయని ట్రంప్ తెలుసుకోవాలి. భారత్, పాక్ యుద్ధం సహా ఏడు యుద్ధాలు ఆపానని, ఈ ఏడాది తనకు నోబెల్ బహుమతి రావలని, లేదంటే అమెరికాను అవమానించినట్లేనని బెదిరింపులకు దిగుతున్నారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే తనకు పీస్ ప్రైజ్ ఎందుకు దక్కదంటూ, తాను అన్ని విధాల అర్హుడనని ప్రకటిస్తూ వస్తున్నారు. ఈ ఏడాదికి నోబెల్ బహుమతుల ప్రకటన మొదలైన తర్వాత ట్రంప్ మరింత బలంగా డిమాండ్ వినిపించారు. గాజాలో శాంతికి అమెరికా ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికను ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయని, కాల్పుల విరమణకు సంతకాలు చేసిన తర్వాత నోబెల్ శాంతి బహుమతికి తన పేరు ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. పాక్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్‌ను శాంతి బహుమతికి నామినేట్ కూడా చేశాయి. అయితే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ బహుమతికి ట్రంప్ అసలు అర్హుడేనా అన్న చర్చ సర్వత్రా జరుగుతున్నది. ఎందుకంటే పాల స్తీనా దురాక్రమణకు ఇజ్రాయెల్‌ను ఎగదోస్తున్నదే అమెరికా కాబట్టి ప్రపంచ ప్రజలకు అనుమానాలు ఉన్నాయి.. ఇక రష్యాపై పోరుకు ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలు సరఫరా చేస్తున్నది కూడా అగ్రరాజ్యమే కావడం గమనార్హం. అదేవిధంగా అఫ్గానిస్థాన్‌లో తాము నిర్మించిన ఎయిర్ బేస్‌ను బలవంతంగానైనా ఆక్రమిస్తామని, కెనడా కూడా అమెరికా భూభాగమేనని, దానిని తమ దేశంలో మరో రాష్ట్రంగా గుర్తిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటనలు చేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే వాణిజ్య సుంకాలతో ప్రపంచా నికి కంటిమీద కునుకు లేకుండా చేశారు. అలాగే వీసాల విషయంలోనూ, గ్రీన్ కార్డుల విషయంలోనూ నానా గడ్డీ కరుస్తున్నారు. అలాంట ప్పుడు ట్రంప్ శాంతిదూత ఎప్పటికీ కాలేదు. అయితే హమాస్, ఇజ్రాయిల్ ఒప్పందం వల్ల శాంతి నెలకొంటే ప్రపంచానికి అంతకన్నా కావాల్సింది ఏమీ లేదు. వేలాదిగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం.

అందుకే శాంతి ప్రణాళిక అమలుకు హమాస్, ఇజ్రాయిల్ చేసుకున్న ఒప్పందాన్ని భారత్‌సహా పలు ప్రపంచ దేశాలు స్వాగతించాయి. ఇయు, బ్రిటన్, కెనడా, బ్రిటన్, న్యూజిలాండ్, ఇరాన్, ఇటలీ, లెబనాన్, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా పలు దేశాలు ఈ ఒప్పందాన్ని స్వాగతిం చిన వాటిలో ఉన్నాయి. మారణకాండకు స్వస్తి చెప్పే చొరవను, కార్యాచరణను ఎల్లప్పుడూ స్వాగతిస్తామని ఇరాన్ పేర్కొంది. గాజాలో శాంతి స్థాపనకు ఇదొక విశిష్ట అవకాశ మని ఇటలీ ప్రధాని మెలొని వ్యాఖ్యానిం చారు. శాశ్వత కాల్పుల విరమణ దిశగా ఈ తొలి ఒప్పందం ముందడుగు అని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ స్పందిస్తూ రాజకీయ పరిష్కారానికి ఈ శాంతి ప్రణాళిక మార్గం వేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఒప్పందం కుదరడం ఆనందించదగ్గ విషయమే కానీ, ఈ ఒప్పందం అమలు ఎలా వుంటుందో చూడడమే చాలా కీలకమని రష్యా పేర్కొంది. ఈ ప్రయత్నాలకు కచ్చితంగా మద్దతిస్తామని క్రెమ్లిన్ తెలిపింది. తాజా పరిణామాలను సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్వాగతిస్తూ న్యాయమైన, సమగ్రమైన శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నాయి. ఈ మేరకు సౌదీ, యుఎఇ విదేశాంగ శాఖలు ప్రకటనలు జారీ చేశాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతిస్తూ ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ, గాజా ప్రజానీకా నికి మూడు మాసాలకు సరిపడా ఆహార నిల్వలు తమ వద్ద వున్నాయని తెలిపింది. బందీల విడుదల, గాజా ప్రజలకు మానవతా సాయం పెంపు వంటి చర్యలు ఊరట కలిగిస్తాయని, దీర్ఘకాలిక శాంతికి దోహదపడ తాయని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం నెతన్యాహూ బలమైన నాయకత్వానికి అద్దం పట్టిందని కొనియాడారు. తన రాజకీయ అవసరాల కోసం, పదవిని కాపాడుకోవడం కోసం చిన్నారులు, మహిళలుసహా 70 వేల మందికిపైగా పాలస్తీనియన్లను బలిగొన్న ఇజ్రా యిల్ ప్రధాని నెతన్యాహును ప్రధాని మోడీ ప్రశంసించడం గమనార్హం. ఇక్కడ ఒక విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. గాజాలో కాల్పుల విరమణ జరపాలని, తన వద్ద బందీలుగా ఉన్న వారిని హమాస్ తక్షణమే విడుదల చేయాలని, నిరాటంకంగా మానవతా సాయాన్ని అందిం చాలని కోరుతూ ఈ ఏడాది ప్రారంభంలో ప్రతిపాదించిన తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితిలో మూడోవంతు సభ్యులు సమర్ధించగా, భారత్ గైర్హాజరైంది. ప్రత్యక్ష చర్చల ద్వారానే శాంతి నెలకొంటుందని అభిప్రాయపడింది. ఇకపోతే ఇజ్రాయిల్, హమాస్ ఆమోదించిన శాంతి ప్రణాళిక తొలి దశలో భాగంగా హమాస్ 20 మంది బందీలను విడుదల చేస్తుంది. చనిపోయిన 27 మంది మృతదేహాలు కూడా అప్పగిస్తుంది. అటు ఇజ్రాయిల్ చెరలో ఉన్న రెండువేలమంది పాలస్తీనా ఖైదీలు కూడా విడుదలవుతారు. ఇజ్రా యిల్ విడుదల చేయాల్సిన ఖైదీల జాబితాను ఇప్పటికే హమాస్ అందజేసిం ది. బలమైన, సుస్థిరమైన, దీర్ఘకాలిక శాంతి స్థాపన దిశలో తొలి చర్యగా ఇజ్రాయిల్ గాజా నుండి తన దళాలను ఉపసంహరించుకుంటుం దన్నారు. మధ్యవర్తిత్వం నెరపిన ఖతార్, ఈజిప్ట్, టర్కీలకు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. తమ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్యంర కల్పించేందుకు కట్టుబడి వున్నామని హమాస్ పునరుద్ఘాటించింది. పాలస్తీనా వాసుల త్యాగాలు వృథా పోవని పేర్కొంది. మధ్యవర్తులకు, ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపింది. ఇది ఇజ్రాయిల్‌కు గొప్ప రోజని ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ వ్యాఖ్యానిం చారు. ఒప్పందం కుదరడంలో కీలక పాత్ర పోషించిన ట్రంప్‌నకు ధన్యవా దాలు తెలిపారు. గాజాలో శాంతి ఒప్పందం కుదిర్చేం దుకు అమెరికా, ఖతార్, ఈజిప్ట్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వ ప్రయత్నాలను ఐక్యరాజ్య సమితి (యుఎన్‌ఒ) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కొనియాడారు. ఒప్పందాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఐక్యరాజ్య సమితి మద్దతు ఇస్తుందని, మానవతా సాయాన్ని పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. మొత్తంగా గాజాలో శాంతిని అందరూ కోరుకుంటున్నారు. గాజాను అడ్డం పెట్టుకుని ట్రంప్ మాత్రం నోబెల్ బహుమతి కోరుకుం టున్నారు.

## ఊసరవెల్లి

విశ్రాంతి ముదిరితే సోమరితనం
సోమరి ముదిరితే దేశముదురు
బెండ ముదిరితే నిరిపయోగం
యువత ముదిరితే బ్రహ్మచర్యం
తొండ ముదిరితే ఊసరవెల్లి
చదువు ముదిరితే పిచ్చి పుల్లయ్య
పుండు ముదిరితే రాచపుండు
రోగం ముదిరితే ఆఖరి గడియలు
ధనం ముదిరితే దుర్గుణ అహం
మాంసం ముదిరితే పంటికి పని
వెంట్రుకలు ముదిరితే తెల్లబోవు
నేను ముదిరితే పొగరు పెరుగు
చర్మం ముదిరితే మొద్దుబారు
కాండం ముదిరితే శాగ బారు
కాయ ముదిరితే పండుగలకు
కవి ముదిరితే కవన రాసులు !



**మధుపాళీ**
**9949700037**

# గాజా శాంతి ప్రణాళికకు ఓకే

### ఆమోదించిన ఇజ్రాయిల్ కేబినేట్
### ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రసంగానికి ట్రంప్‌కు ఆహ్వానం



**న్యూఢిల్లీ,అక్టోబర్10(నినాదం):** గాజా శాంతి ప్రణాళికను ఇజ్రాయిల్ కేబినెట్ శుక్రవారం తెల్లవారుజామున ఆమోదించింది. ఇది మధ్యప్రాచ్యాన్ని అస్థిరపరిచిన రెండేళ్ల వినాశకరమైన యుద్ధాన్ని ముగించే దిశగా కీలకమైన అడుగుగా భావించాలి. బందీలను విడుదల చేసే ఒప్పందం మేరకు క్యాబినెట్ ఆమోదించిందని ప్రధాని నెతన్యాహూ కార్యాలయం నుండి విడుదలైన సంక్షిప్త ప్రకటన తెలిపింది. అయితే ఈ ప్రణాళికలోని ఇతర అంశాలను ప్రస్తావించలేదు. కేబినెట్ ఓటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా ఇజ్రాయిల్ దాడులు కొనసాగాయి. గురువారం ఉత్తర గాజాలో పేలుళ్లు కనిపించాయి. గాజా నగరంలోని ఒక భవనంపై జరిగిన దాడిలో సుమారు ఇద్దరు మరణించగా, 40మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నారని పాలస్తీనా పౌర రక్షణ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో సుమారు 11 మంది పాలస్తీనియన్లు మరణించగా, 49మంది గాయపడి ఆస్పత్రులను చేరుకున్నారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత రెండేళ్లుగా ఇజ్రాయిల్ గాజాపై జరిపిన దాడిలో 67,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. సుమారు 1,70,000 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల్లో అత్యధికశాతం మంది మహిళలు, చిన్నారులే పేర్కొంది. ఇకపోతే చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడానికి కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై ఇజ్రాయెల్ ప్రశంసలు కురిపించింది. తమ పార్లమెంట్‌కు వచ్చి ప్రసంగించాల్సిందిగా ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమిర్ ఒహన అమెరికా అధ్యక్షుడిని ఆహ్వానిస్తూ లేఖ రాశారు. అందులో ట్రంప్‌ను యూదులకు గొప్ప మిత్రుడిగా అభివర్ణించారు. ట్రంప్‌ను ఆహ్వానిస్తూ.. వైట్‌హౌస్‌కు రాసిన లేఖను అమిర్ ఒహన సోషల్ మీడియాలో పంచుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న తమ పౌరులు విడుదలయ్యే విషయంలో ట్రంప్ చూపిన చొరవను అమిర్ ఒహన ప్రశంసించారు. తమ సైనికుల త్యాగం, ప్రధాని నెతన్యాహు సంకల్పం, ఆయనకు ట్రంప్ ఇచ్చిన మనోధైర్యం వల్లే ఈ విజయం సాధించామన్నారు. ట్రంప్ నాయకత్వంలో అమెరికా మిలిటరీ నైతిక విలువల్లోనూ సూపర్ పవర్‌గా నిలిచిందని కొనియాడారు. బలంతో శాంతిని సాధించొచ్చని అమెరికా అధ్యక్షుడు నిరూపించారన్నారు. 2008లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఇజ్రాయెల్‌లో పర్యటించిన అనంతరం.. అమెరికా అధ్యక్షుడి స్థానంలో ఉన్నవారు తమ దేశానికి వచ్చి, ప్రసంగించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన బంధాలకు ఈ ఆహ్వానం నిదర్శనమన్నారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య సుదీర్ఘ యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇజ్రాయెల్-హమాస్ తాజాగా అంగీకరించాయి. బందీలు, ఖైదీల విడుదలకు సమ్మతించాయి. ఇజ్రాయెల్, హమాస్ ఒప్పందంపై తొలుత ట్రంప్ ప్రకటన చేశారు. యుద్ధం ముగింపు తొలి దశ ప్రణాళికకు ఆ రెండు వర్గాలు అంగీకరించాయని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం- హమాస్ చెరలోని బందీలంతా అతి త్వరలో విడుదలవుతారు. గాజా నుంచి ఇజ్రాయెల్ క్రమంగా తన బలగాలను ఉపసంహరించుకుంటుంది. బలమైన, మన్నికైన, శాశ్వత శాంతికి ఈచర్యలు తొలి అడుగులవుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఒప్పందం విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ధ్రువీకరించారు. గాజాలో యుద్ధం ముగింపునకు బాటలు పరిచే ఒప్పందానికి తాము సమ్మతి తెలిపామని హమాస్ సైతం స్పష్టం చేసింది.

# పాక్‌కు కొత్తగా ఆయుధ సరఫరా ఏదీ లేదు

### పాత ఒప్పందాల్లో ఏవైనా ఉంటే అందిస్తున్నాం: అగ్రరాజ్యం అమెరికా స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,అక్టోబర్10(నినాదం):** పాక్‌కు కొత్తగా ఎలాంటి ఆయుధాలను సరఫరా చేయడం లేదని అమెరికా తెలిపింది. గతంలో చేసుకున్న ఒప్పందాల్లో మిగిలినవి ఏవైనా ఉంటే సరపరా చేస్తున్నామని పేర్కొంది. గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల విషయంలో పాకిస్థాన్‌కు ఆయుధశక్తిని కొత్త పెంచింది లేదని అమెరికా స్పష్టం చేసింది. అత్యాధునిక క్షిపణులను పాక్‌కు ఇచ్చేందుకు అగ్రదేశం ఆమోదం తెలిపిందంటూ మీడియాలో వెలువడిన కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. వాటిపై భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టత ఇచ్చింది. అవన్నీ తప్పు అని తేల్చింది. గతంలో చేసుకొన్న ఒప్పందంలో ప్రస్తావించిన ఇప్పటికే ఉన్న సామర్థ్యాలకు అనుగుణంగానే డెలివరీలు ఉంటాయని.. తాజాగా ఇచ్చే ఆయుధాల్లో కొత్తగా సామర్థ్యం పెంచినవి లేవని స్పష్టం చేసింది. అమెరికా-పాకిస్థాన్ రోజురోజుకూ చేరువవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలోనే గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల ఆయుధశక్తిని పెంచి పాక్‌కు అందించేలా అమెరికా రక్షణశాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసినట్లు మీడియా కథనాలు వచ్చాయి. పాక్ వాయుసేనకు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలను అగ్రరాజ్యం ఆధునికీకరించే అవకాశం ఉందన్న ఊహాగానాలకు ఇది తావిచ్చింది. ఈ క్రమంలోనే అమెరికా నుంచి స్పందన వచ్చింది.

# పత్రికల పంపిణీలో పేపర్ బాయ్స్ నిరుపమాన సేవలు

### పేపర్ బాయ్స్ సేవలను గుర్తించాలి

### నేడు అంతర్జాతీయ వార్తాపత్రిక క్యారియర్ దినోత్సవం



ఆధునిక సమాజంలో ప్రింట్ మీడియా కన్నా సోషల్ మీడియా వేగవంతంగా ముందుకు సాగుతోంది. స్మార్ట్‌ఫోన్‌లు అందుబాటు లోకి వచ్చాక డిజిటల్ యుగంలో సామాజిక, డిజిటల్ మాధ్యమాల ప్రభావం నానాటికీ పెరిగిపోతోంది. అప్డేట్స్‌తో వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ మాధ్యమాల ద్వారా విషయం వెనువెంటనే బహిరంగం అవుతుండగా, ప్రింట్ మీడియా వాటి వేగానికి, టెక్నిక్స్ కు పోటీ పడలేక పోతోంది. లైవ్ వీడియోలతో వస్తున్న అంశాలు, బ్రేకింగ్ న్యూస్ కోసం అధిక సంఖ్యాకులు ప్రభావితులు అవుతున్నారన్నది వాస్తవం. నేటి వార్త తెల్లవారి మార్కెట్‌లోకి ప్రచురితం అయి వచ్చే సాంప్రదాయ పత్రికల కోసం చాలామంది ఎదిరి చూసే పరిస్థితులు కనిపించడం బాధాకరం.

ఒకనాడు నిత్యం ప్రపంచంలో ఏ మూల ఏమి జరిగినా ప్రజలకు వార్తాపత్రికలు మాత్రమే చెర వేసేవి. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యవర్తి త్వం వహిస్తూ వారథులుగా పత్రికలు పని చేసేవి. ప్రజా బాహుళ్యానికి నిత్యంచైతన్య పరుస్తూ, ప్రగతికి బాటలు వేసేవి. ఇప్పటికీ కొన్ని ఆ పనులు చేస్తూనే ఉన్నాయి. గతంలో దిన,వార, పక్ష, మాస, ద్వైమాసిక, పత్రికలు... సాహిత్య, విద్య, ఉపాధి, పరిశోధన, సినిమా, హాస్య, విజ్ఞాన, ఆధ్యాత్మిక పత్రికలు... చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి పిల్లల పత్రికలు వివిధ రకాలుగా అలరించేవి.

దినపత్రికలు ప్రాచుర్యాన్ని పొందాక, సమాచార వ్యవస్థ అంతంత మాత్రమే ఉన్న నాటి రోజుల్లో నేటి పేపర్ రేపు, ఉదయం రావాల్సిన పత్రికలు మధ్యాహ్నం పాఠకుల చేతికి చేరేవి. అయితే వేగవంతంగా పాఠకుని గుమ్మా నికి పత్రికలను చేర్చేందుకు విప్లవాత్మక మార్పులు తెచ్చి, ప్రచురణ కేంద్రాలను పెంచుకుని, సర్క్యులేషన్లను త్వరితం చేసుకున్నాయి. అలాంటిస్థితిలో పత్రికలు పాఠకునికి చేర్చడంలో కీలక పాత్ర పోషించింది నిస్సందేహంగా పేపర్ బాయ్. నియమిత స్థలాల్లో పాత్రికేయులు ఆహ రహం శ్రమించి, సేకరించి పంపిన వార్తలను ఉప సంపాదకులు సరిచేసి, సంపాదకుని ఆమోద ముద్ర పడిన తర్వాత ముద్రణకు రంగం సిద్ధం చేశాక, ముద్రితదినపత్రికలను పాఠకులకు చేరవేయడంలోపేపర్‌బాయ్‌ల కష్టాలు, ఇబ్బందులు అందరికీ తెలిసిందే.

నిర్ణీత ప్రదేశాలలో పంపిణీ వాహనాల కోసం అర్ధ రాత్రి దాటి నప్పటి నుంచి ఎదిరి చూస్తూ, అందుకున్న కట్టలు విప్పి, సెట్లుగా అమర్చుకుని, ఇళ్ళల్లో చందాదారులు, కొనుగోలు దారులు నిద్రలేచి, లేవక ముందే నడిచి లేదా సైకిల్‌పై వెళ్లి గడప గడపకు ఆగి, ముంగిళ్ళలో వేసి, తలుపుల బిడియాలకు చెక్కిపై అంతస్థులో ఉంటే ఎగురవేత ద్వారా వేసిన, వేస్తున్న విషయాలు నిత్య జ్ఞాపకాలే.

స్వాతంత్రోద్యమ సమయంలో లోకమాన్యుడు బాలగంగాధర్ తిలక్‌పీపుల్స్‌వార్ పత్రికకు కొన్నాళ్లపాటు పేపర్ బాయ్‌గా పనిచేశారు. అలాగే ప్రఖ్యాత శాస్త్రవేత్త, దివంగత భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థి దశలో పేపర్ బాయ్‌గా పని చేయడం, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రాపూరి భరద్వాజ, తెలంగాణ తొలి బీసి కమిషన్ ఛైర్మెన్, ప్రముఖ తత్వవేత్త, శతాధిక గ్రంథ రచయిత బి ఎస్ రాములుగా చిరపరిచుతులైన బేతి శ్రీరాములు పేపర్ ఏజెంటుగా, బాయ్‌గా

ఇలా గొప్పవారు పేపర్‌బాయ్‌లుగా పనిచేసిన వారే అన్న విషయం తెలుసు కోవాలి. అమెరికా లాంటి దేశాలలో వృత్తిపరంగా పెద్ద ఉద్యోగాలు చేస్తున్నా, నామోషీగా భావించక వివిధ కారణాలతో కొందరు దినపత్రికలు పంచడం చేస్తుండడం విశేషం. పేపర్ బాయ్ పేరుతో జయశంకర్ దర్శకత్వం వహించిన, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన...సంతోష్ శోభన్, రియా సుమన్ తాన్యా హోప్, పోసాని కృష్ణ మురళి, అన్న పూర్ణ, బిత్తిరి సత్తి, విద్యుల్లేఖ రామన్, కల్పలత, సన్ని, అభిషేక్ మహర్షి, మహేష్ విట్ట తదితర తారాగణం నటించిన ఒక తెలుగు చలన చిత్రం 2018, ఆగష్టు 31న విడుదల కావడం గమనార్హం.

వాస్తవానికి ప్రింట్ మీడియా ఇంకా ఎన్నో రకాల ప్రయోజనాలను కల్పిస్తునే ఉంది. అమెరికా, కెనడా వంటి అనేక దేశాలు తమ ప్రకటనల వాహకాలుగా ప్రింట్ మీడియాపై ఎక్కువగా ఆధారపడు తున్నాయనే విషయం మరిచి పోలేనిది. ప్రభుత్వాలు కూడా చిన్న పెద్ద పత్రికలకు చేయూతను అందిస్తున్నాయి. పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు, ఆరోగ్య వైద్య సదుపాయాలు, ప్రయా టిక్కెట్ టికెట్ల రాయితీ గల బస్‌పాస్‌లు, వివిధ రకాల యాడ్స్ తదితరాలతో ప్రోత్సాహాలను అందించడం జరుగుతున్నది. అలాగే చదువుకోసం, ఆర్థిక స్వావలంబన కోసం, జీవనోపాధికోసం చాలామంది చాలా పత్రికలకు పేపర్ బాయ్స్‌గా పనిచేస్తున్న వారిని ప్రభుత్వాలు, యాజమాన్యాలు గుర్తించాల్సిన అవరం ఉంది. చేస్తున్న పని చిన్నదా పెద్దదా అన్నది కాకుండా, వారి సేవలను గుర్తించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

**- రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

### గవాయ్‌పై దాడికి ముందే
## దళిత ఐపిఎస్ ఆత్మహత్య
### ఇలాంటి పరిస్థితులు ఎక్కడివంటూ..ఎక్స్‌లో కేజ్రీవాల్ ప్రశ్న

**న్యూఢిల్లీ,అక్టోబర్10(నినాదం):** సిజెఐ గవారుపై జరిగిన దాడి మరువకముందే తాజాగా హర్యానా సీనియర్ దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పురాన్ ఆత్మహత్యపై ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆవేదన చెందారు. కులవేధింపుల వల్లే ఐపిఎస్ అధికారిని ఆత్మ హత్య చేసుకునేలా ప్రేరేపించాయని కేజ్రీవాల్ ఆరోపించారు. దోషులకు వీలైనంత త్వరగా కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టులో చేశారు. ఈ సందర్భంగా ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవారుపై చెప్పు విసరబోయిన ఘటనను కేజ్రీవాల్ తీవ్రంగా ఖండించారు. గవారుపై దాడికి సంబంధించిన ఘటనపై సోషల్‌మీడియాలో దళితుల్ని, భారత రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానిస్తూ ట్రోల్ చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు ఈరోజు భారతదేశాన్ని ఎక్కడికి తీసుకువచ్చారనో ఎక్స్ పోస్టులో కేజ్రీవాల్ ప్రశ్నించారు.

### కఫ్ సిరప్ మరణాలపై
## జ్యుడీషియల్ కమిషన్
### విచారణ కోరుతూ వేసిన పిల్ కొట్టివేత

**న్యూఢిల్లీ, (నినాదం):** దగ్గు సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీతో స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ను తోసిపుచ్చింది. న్యాయవాది, పిటిషనర్ విశాల్ తివారీ తన కెరీర్‌లో ఎన్నిసార్లు పిల్‌లు దాఖలు చేశారని ప్రశ్నించింది. ప్రస్తుతం నిషేధించబడిన కోల్డ్రిఫ్ సిరప్ తయారీ సంస్థ ఉన్న మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పరస్పరం నిందించుకుంటూ, విమర్శలకు దిగుతున్నాయని, వాటి దర్యాప్తులో ఎటువంటి గణనీయమైన చర్యలు తీసుకోకుండానే సమయం వృధా అవుతోందని తివారీ అన్నారు. తివారీ కేంద్రీకృత దర్యాప్తును కోరారు. ఎఫ్ఐఆర్‌లను సిబిఐకి బదిలీ చేయాలని న్యాయవాది పిటిషన్‌లోకోరారు. పరిశ్రమల్లో వినియోగించే విషపూరితరసాయనమైన డైఇథిలిన్‌గ్లైకాల్ కలిగిన కలుషితమైన దగ్గు సిరప్‌ల తయారీ, నియంత్రణ, పరీక్ష , పంపిణీపై సమగ్ర విచారణ జరపాలని, ఔషదాల తయారీకి తగిన సూచనలు జారీ చేయాలని పిటిషన్ కోరింది. కోల్డ్రిఫ్ స్టాక్‌ను స్వాధీనం చేసుకోవాలని, వాటి పంపిణీ, విక్రయాలను నిలిపివేయాలని కోరింది. మధ్యప్రదేశ్‌లో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌తో 22మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ సిరప్‌ను సూచించిన ప్రభుత్వ వైద్యుడిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై మరియు తమిళనాడుకి చెందిన సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు.

# తెలంగాణలో ఆరోగ్య రంగం ప్రభుత్వ వసతులు





ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆరోగ్యం అంటే వ్యాధి వైకల్యం లేకపోవడం ఒకటే కాదు. వ్యక్తి సంపూర్ణ శారీరక మానసిక స్థితి కలిగి ఉండడాన్ని ఆరోగ్యం అంటారు. మానవ ఆరోగ్యం అనేది నిలకడగా ఉండే భావన కాదు ఆరోగ్యంగా లేకపోవడం. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించినట్లు అభిలషనీయ ఆరోగ్యం అనే సమస్యకు రెండు భిన్న ధ్రువాల మధ్య జరుగు మారుతూ ఉంటుంది. ఆరోగ్యం అనేది సమస్యకు చికిత్స చూపడంతో పూర్తయ్యిదిగా భావించకూడదు. అనారోగ్య సమస్యలకు గురికాకుండా నివారణ విధానాలు చూపడం ఆరోగ్య రక్షణ పునరావాస కల్పనతో కూడినప్పుడే సంపూర్ణ ఆరోగ్య సాధన సాధ్యమవుతుంది. అత్యధిక ఆరోగ్య ప్రమాణాన్ని పొందడం ప్రతివ్యక్తి ప్రాథమి హక్కు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేసింది. ప్రతి మానవుడు ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత అలాంటి బాధ్యతను పూర్తి చేయడానికి అవసరమైన ఆరోగ్య సామాజికపరమైన చర్యలనుచేపట్టాలని ప్రపంచఆరోగ్య సంస్థ పేర్కొంది. ఆరోగ్య సంరక్షణ మానవ సంక్షేమానికి సుస్థిర ఆర్థిక సామాజిక అభివృద్ధికి ఆవశ్యకంఅల్మాబి ఆట ప్రకటనపై సంతకాలు చేసిన ప్రతి ఒక్క దేశం ఈ అంశం ప్రాధాన్యత గుర్తించింది. అందరికీ ఆరోగ్యం జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడమేకాదు ప్రపంచ శాంతి భద్రతలు దోహదం చేస్తుంది. మనిషి సుఖసంతోషాలతో జీవించడానికి మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని వాస్తవం ఆరోగ్యవంతమైన సమాజానికి జీవిత కాలం అధిక ఉత్పాదన శక్తి ఉంటుంది. అట్లాంటి సమాజంలో ఆరోగ్య సంరక్షణ కోసం చేసే ప్రభుత్వ వ్యయం తక్కువ ప్రభుత్వ వనరులను అభివృద్ధి కార్యక్రమాల వైపు మళ్లించే అవకాశం ఎక్కువ ఆర్థిక పురోగతికి ఎంతగానో తోడ్పడుతుంది.

**వ్యాధుల స్వరూపం పరికల్పనలు:**

భారత రాజ్యాంగం ఆరోగ్యాన్ని రాష్ట్రాల జాబితాలో చేర్చింది. అయితే అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్ర మాలు ప్రణాళిక రూపకల్పన మార్గదర్శనం సమన్వయం మొదలైన కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వం క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. ఈ కార్యక్రమాల అమలు రాష్ట్ర స్థాయిలో జరుగుతుంది. ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు మారుతున్న పరిస్థితులతో పాటు మాంతాయి పాత కార్యక్రమాల స్థానంలో కొత్త కార్యక్రమాలు చేరుతాయి. సాంక్రమిక సాంక్రమికం కాని ఇతర వ్యాధులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటుంది. వ్యాధులు రెండు రకాలు. 1. సాంక్రమిక వ్యాధులు2 సంక్రమికం కాని వ్యాధులు: వ్యాధులు జనాభా ఆరోగ్య సంబంధమైన అంశాలలో భారతదేశ పరిణామ దశలో ఉంది. సగటు జీవిత కాలం పెరిగింది. మారుతున్న ఆర్థిక సామాజిక మార్పుల మూలంగా వయస్సు మళ్ళిన వారు జీవనశైలిలో మార్పు కారణంగా వివిధ వయసుల వారిలో ముఖ్యంగా యువతలో బహిర్గతమవుతున్న వివిధ రకాల కొత్త వ్యాధులు ఆరోగ్య సంరక్షణ విధానాలను ప్రభావితం చేస్తున్నాయి సవాళ్లు విసురుతున్నాయి. అయినప్పటికీ సాంక్రమిక వ్యాధులే ప్రధాన ప్రధాన్య సమస్యలుగా ఉన్నాయి. తాగడానికి వంటకు బట్టలు ఉతుక్కోవడానికి పరిశుభ్రమైన నీరు లేకపోవడం మానవ వ్యర్థాలను తొలగించే సక్రమమైన వ్యవస్థ లేకపోవడం ఈ వ్యాధుల మూలంగా సంభవించే మరణాలకు ప్రధాన కారణం తెలపవచ్చు. భారతదేశంలో ఇప్పటికీ సమాజం పై భారాన్ని మోపుతున్నాయి. అంటూ వ్యాధుల వల్ల సంక్ర మించే వ్యాధుల గురించి సరియైన గణాంకాలు అందుబాటులో లేవు. ఆవ్యాధుల వివరాలు సంక్రమణను ప్రారంభం గుర్తించడం కష్టం వ్యాధుల రూపంలో లక్షణాలు బయటపడడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఈ వ్యాధుల తీవ్రత విస్తరణ దృష్టిలో ఉంచుకొని అదుపు చేయడానికి వీలుగా భారత ప్రభుత్వం ప్రత్యేకమైన కార్యక్రమాలను అమలులోకి తెచ్చింది. మలేరియా ఫైలేరియా కాలా హాజర్ మెదడువాపు డెంగ్యూ చికెన్ గునియా అలాంటి వెక్టార్ కారక వ్యాధులు నివారణకు నియంత్రణ ఏజెన్సీగా ఎన్ వి డిసిపి పని చేస్తుంది. ఈ 6వ్యాధులలో కాలా అజార్ ఫైలేరియాలను 2015 కల్లా నిర్మించాలని లక్ష్యంగా పెట్టడం జరిగింది. కాలఅజార్ ఈగల ద్వారా వ్యాపిస్తే మిగతా 5రకాల వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తాయి. అంటు గురిఅయిన వ్యాధికారక ఏజెంట్లు మానవ వ్యాధికారిక ఏజెంట్తో ఏర్పరచుకునే సంబంధాన్ని బట్టి వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుంటుంది. ఈవ్యాప్తిని వాతావరణం మానవుడి నిద్రాహార అలవాట్లు వ్యాధికారక క్రిములు కుట్టే తీవ్రత ప్రభావితం చేస్తాయి. ఈ ఆరు రకాల వ్యాధి వాహక సంబంధ వ్యాధులు దేశ ఆర్థిక సామాజిక అభివృద్ధితో ముడిపడి ఉన్నాయి. వ్యాధి వాహక వ్యాధులన్నింటిలో మలేరియా తెలంగాణతో పాటు దేశంలో ఇప్పటికీ ప్రధాన ఆరోగ్య సమస్యగానే ఉంది. అయితే మలేరియా కేసులు క్రమంగా తగ్గుముతో పడుతున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. మలేరియా నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఫలితంగా రోగ నిర్ధారణ పరీక్షలు జరపడం ప్రభావంతమైన ఔషధం దీర్ఘకాలం మన్నే దోమలతో వాడకం తగినంత మానవ వనరులను అందుబాటులో ఉంచుకోమంటే అనేక చర్యలు అమలుచేస్తుంది. ఈ చర్యలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. దోమతెరల పంపిణీ కొన్ని జిల్లాలకే పరిమితమైంది ఉదాహరణకు అదిలాబాద్ లో 3.48% ఖమ్మంలో 5.19% కుటుంబాలకే దోమతెలుఉన్నాయి. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలో ఒక్కో కుటుంబానికి కూడా దోమతెర అందలేదు.

సాంక్రమికం కాని వ్యాధులు (నాన్ కమ్యూనికేబుల్ డిసీస్): దీర్ఘకాలికే మందకోడి పురోగమనము కలిగి ఉండే వ్యాధులను సాంక్రమికం కానీ వ్యాధులు అంటారు. ప్రపంచంలో సంభవించే మరణాలకు సాంక్రమికం కాని వ్యాధులే అతి ముఖ్య కారణం. 2008 లో ప్రపంచవ్యాప్తంగా 63% మరణాలు ఈ వ్యాధుల వలన సంభవించాయి. గత కొన్ని దశాబ్దాలలో భారత దేశంలో వ్యాధి భారం లో తీవ్రమైన మార్పు జరిగింది. 1990లో సాసాయంక్రమికం కానీ వ్యాధుల భారం అనుపాతం 2020 కల్లా పూర్తిగా ఉంది. ప్రస్తుతం భారతదేశంలో సంక్రమికం కానీ వ్యాధులు 53% మరణాలు సంభవిస్తున్నాయి. గుండె సంబంధ వ్యాధులు 24% దీర్ఘకాలిక శ్వాసకోశ సంబంధమైన వ్యాధులు 11% క్యాన్సర్ 6% మధుమేహం రెండు శాతం సంక్రమికం కానీ ఇతర వ్యాధులు 10 శాతం భారతదేశంలో సంభవించే మరణాలకు ప్రధాన కారణం అవుతున్నాయి. 60 సంవత్సరాల్లోపు పురుషులలో 38 శాతం స్త్రీలలో 32 శాతం దానాలకు ఈ వ్యాధులే కారణం.

**తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వ్యాధి నివారణ కార్యక్రమాలు:**

జాతీయ వెక్టార్ కారక వ్యాధి నియంత్రణ కార్యక్రమం (ఎన్విపిడిసిపి) రెండు సవరించిన జాతీయ నియంత్రణ కార్యక్రమం (ఆర్ఎన్‌టిసిపి). 3 హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమం నాలుగు జాతీయ కుష్టు నివారణ కార్యక్రమం (ఎంఎల్ఏ పి) 5 సమీకృత వ్యాధిపర్యవేక్షణ(ఐడిఎస్పి). జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ జాతీయ ఆరోగ్య మిషన్లో భాగంగా ఆరోగ్య రంగంలో వేగవంతమైన సుస్థిరమైన పెరుగుదల కోసం సత్ఫలితాలు రాబట్టడం కోసం ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం పలు ఆరోగ్యరంగ సంస్కరణ తీసుకువస్తుంది. సుదూర మారుమూల ప్రాంతాలలో నివసిస్తూ ఆర్థికంగా సామాజికంగా పౌష్టికతలకు దుర్భరమైన పరిస్థితి ఏర్పడిన గిరిజన ప్రజల ఆరోగ్య అవసరాలపై దృష్టి కేంద్రీకరించి వారి ఆరోగ్య సమస్యలు పరిష్కరించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇతర వర్గాల ఆరోగ్య సంరక్షణలో సమానత్వం సాధించాలని చూడడమే కాకుండా అంతిమ లక్ష్యం గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంతంలో అమలుచేసిన ప్రజారోగ్య సేవలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అత్యధిక జనాలకు ప్రాథమిక ఆరోగ్య సేవలను విస్తరించడం జరిగింది. ప్రాణాంతక వ్యాధులను నిర్మూలించడం లేదా నియంత్రించడమో చేయడం జరుగుతుంది .గతంలో ప్రారంభమైన ఆరోగ్య శ్రీ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం మరింత జవాబుదారీగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటుంది. ఆరోగ్యతెలంగాణ సాధించడానికి ఆరోగ రంగంలో నానాటికి పెరుగుతున్న వ్యయా లను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య రంగానికి బడ్జెట్ ప్రస్తుత స్థాయిని పెంచింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అనుగుణంగా ఆరోగ్య లక్ష్యాలను సాధించుకోవాలనుకుంటే అభివృద్ధి కార్యక్రమాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా బడ్జెట్ వ్యయాలు కూడా మార్చుకోవాలి. ప్రైవేట్ రంగం భాగస్వామితో మెరుగైన వైద్యం సామాన్యులకు అందుబాటులో తేవడానికి ఇంకా కృషి ఇంకా వేగవంతం కావాలి. అప్పుడే తెలంగాణలో ఆరోగ్య రంగం ముందు వరసలో నిలబడు తుంది అనడంలో అతిశయోక్తి లేదు.



**పందిరి శ్రీనివాసులు.**
**ఎంఏ ( జాగ్రఫీ), బీఈడీ,**
**ఎంసీజె (జర్నలిజం)**
**పిజిడిసిజే ( జర్నలిజం).**
**(ఉస్మానియా యూనివర్సిటీ).**

## మీ పిల్లలు ఒత్తిడికి...
# గురవుతున్నారా



విద్యారంగంలో పెరుగుతున్న పోటీతత్వం.. విద్యార్థులపై ఒత్తిడిని పెంచుతున్నది. అది వారి మానసిక, శారీరక వికాసంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. పసివాళ్ల బాల్యాన్ని చిత్తు చేస్తున్నది. ఈ పరిస్థితి దీర్ఘకాలంలో వారి అభ్యాసన సామర్థ్యాన్ని దెబ్బతీసే అవ కాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లల మానసిక ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవ సరం ఉన్నదని సూచిస్తున్నారు. ఒత్తిడికి గురయ్యే చిన్నారులు.. దేని పైనా దృష్టి కేంద్రీకరించలేరు. వారి ఏకాగ్రత దెబ్బతింటుంది. పని తీరు కూడా మందగిస్తుంది. మతిమరుపు, జ్ఞాపకశక్తి లోపం, వారి లో వారే మాట్లాడుకోవడం, చదువులో వెనకబడటం లాంటి లక్ష ణాలు కనిపిస్తాయి. ఇవన్నీ.. పిల్లలపై వారి సామర్థ్యాన్ని మించి ఒత్తి డిని ఎదుర్కొంటున్నారని చెప్పడానికి సూచనలు. చదువుకు సంబం ధించిన ఒత్తిడి వల్ల విద్యార్థులను ఆందోళన, నిద్రలేమి కూడా వేధిస్తుంది. దీర్ఘకాలంలో వారి మానసిక స్థితిలో మార్పులకూ కారణం అవుతుంది. జర్నల్ ఆఫ్ అడోలెసెన్స్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం.. విద్యా ఒత్తిడి అనేది విద్యార్థులలో ఆందోళన, నిరాశ పెంచుతుందనీ, మానసిక స్థితిపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని వెల్లడైంది. అందుకే.. తల్లిదండ్రులు పిల్లల్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

**తల్లిదండ్రులే కీలకం...**
పిల్లలపై ఒత్తిడిని తగ్గించడంలో తల్లిదం డ్రులే కీలకపాత్ర పోషించాలి. తాము సురక్షితంగా, భద్రంగానే ఉన్నామనే భావన వారిలో కలిగించాలి. అందుకు తగ్గట్టుగా ఇంటి వాతావరణాన్ని మార్చుకోవాలి. సాధారణంగా పాఠశాలలో చాలామంది విద్యార్థులు బెరుకుగానే ఉంటారు. వారు స్వేచ్ఛగా ఉండేది, మాట్లాడేది.. ఇంట్లోనే! కాబట్టి, పిల్లలతో బలమైన కమ్యూనికేషన్‌ను ఏర్పరుచుకోవాలి. అప్పుడే.. ఒత్తిడితో కూడిన పరిస్థితులను వారు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటారు. పిల్లలకు సానుకూల బలాన్ని అందించడం.. వారి మానసిక పెరుగుదలను ప్రోత్సహించడంలో సాయపడుతుంది. చివరిగా.. చిన్నారుల లక్ష్యాలను వారే నిర్దేశించుకునేలా ప్రోత్సహించాలి. అప్పుడే.. భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహనకు వస్తారు. పెద్దగా కష్టపడకుండానే, తమకిష్టమైన రంగంలో నిలదొక్కుకుంటారు.

# మామిడి ఆకులతో ఎన్నో లాభాలు



మామిడి పండ్లు అంటే అందరికీ ఇష్టమే. వీటిని చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వేసవి కాలంలోనే ఇవి మనకు అందుబాటులో ఉంటాయి. మామిడి పండ్లను తింటే అనేక పోషకాలు లభిస్తాయి. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే కేవలం మామిడి పండ్లే కాదు వాటి ఆకులు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. మామిడి పండ్లు కేవలం సీజన్‌లోనే అందుబాటులో ఉంటాయి. కానీ మామిడి ఆకులను మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు ఉపయోగించుకోవచ్చు. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగితే అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ ఆకుల్లో అనేక బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పలు వ్యాధులు నయం అయ్యేలా చేస్తాయి. కనుక మామిడి ఆకులను రోజూ ఉపయోగించాలని వారు చెబుతున్నారు.

**షుగర్ ఉన్నవారికి..**
మామిడి ఆకుల్లో మాంగిఫెరిన్, పాలిఫినాల్స్, టెర్పినాయిడ్స్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా కూడా పనిచేస్తాయి. శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గుతాయి. దీంతో ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే మాంగిఫెరిన్, ఆంథో సయనైడిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు మెటబాలిజంను పెంచుతాయి. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**మెదడు పనితీరుకు..**
మామిడి ఆకుల్లో ఉండే మాంగిఫెరిన్ అనే సమ్మేళనం కారణంగా ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉండి యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. దీని వల్ల మెదడు ఆక్సీకరణ ఒత్తిడి, వాపులకు గురి కాకుండా ఉంటుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం మామిడి ఆకుల నీళ్లను తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. మామిడి ఆకుల నీళ్లను తాగుతుంటే నాడీ సంబంధ సమస్యలు తగ్గుతాయని, అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. అధిక బరువును తగ్గించేం దుకు కూడా మామిడి ఆకులు ఎంతగానో పనిచేస్తాయి. ఈ ఆకులతో నీళ్లను తయారు చేసి రోజూ తాగుతుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కణాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి...** మామిడి ఆకుల్లో హైపోటెన్సివ్ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకుల నీళ్లను సేవిస్తుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ ఆకుల్లో ఉండే క్వర్సెటిన్, మాంగిఫెరిన్ అనే సమ్మేళనాలు శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. మామిడి ఆకుల నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. దగ్గు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాసనాళాలు, గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం తొలగిపోతుంది. గాలి సరిగ్గా లభిస్తుంది. మామిడి ఆకుల్లో విటమిన్ ఎ, సి అధికంగా ఉంటాయి. కనుక ఈ ఆకులను పేస్ట్‌లా చేసి ముఖం లేదా తలకు పట్టించవచ్చు. దీంతో చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా మామిడి ఆకులు మనకు ఎంతగానో మేలు చేస్తాయి. కనుక ఈ ఆకులు కనిపిస్తే విడిచిపెట్టకుండా ఇంటికి తెచ్చుకుని ఉపయోగించండి.


# ఆరోగ్యానికి ఏబీసీ



పండ్లు, కూరగాయల జ్యూస్‌లలో పోషకాలు, విటమిన్లు, యాంటి ఆక్సి డెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలు చేస్తాయి. అందుకే.. చాలామంది పండ్ల రసాలను తాగుతుంటారు. వాటన్నిటికన్నా.. 'ఏబీసీ జ్యూస్' మరింత ప్రయోజనం చేకూరుస్తుందని డైటీషియన్లు చెబుతున్నారు. ఏబీసీ జ్యూస్ అంటే.. ఆపిల్ (ఏ), బీట్‌రూట్ (బీ), క్యారెట్ (సీ).. ఈ మూడింటినీ కలిపి జ్యూస్ చేసుకోవడం. అనేక పోషకాలతో నిండిన ఈ పండ్లు, కూరగాయలు.. ఆరోగ్యా నికి భరోసా ఇస్తాయి. వీటిలోని ప్రతి ఒక్కటీ.. దేనికదే ప్రత్యేకమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఆపిల్.. విటమిన్ సి, యాంటి ఆక్సిడెం ట్లతో నిండి ఉంటుంది. బీట్‌రూట్.. నైట్రేట్స్, ఐరన్‌ను అందిస్తుంది. ఇక క్యారెట్‌లో డైటరీ ఫైబర్, బీటా కెరోటిన్ అధికంగా లభిస్తుంది. ఈ మూడిటినీ కలిపి తీసుకోవడం ద్వారా.. రుచితోపాటు శరీరానికి కావాల్సిన పోషకాలను అందుతాయి. ఏబీసీ జ్యూస్‌లో ఫైబర్ అధికంగా లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థ, పేగుల ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. మలబ ద్ధకం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. గట్ బ్యాక్టీ రియా, గ్యాస్ట్రిక్ ఆమ్లాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. శరీరం ముఖ్య మైన పోషకాలను గ్రహించడానికి సాయపడుతుంది. ప్రతిరోజూ ఈ జ్యూస్ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. యాపిల్స్, క్యారె ట్లలో విటమిన్ సి అధికంగా లభిస్తుంది. ఇది తెల్ల రక్తకణాల ఉత్పత్తిని, వాటి పనితీరునూ మెరుగుపరుస్తుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపా డుతుంది. ఇక బీట్‌రూట్‌లోని బీటా కెరోటిన్.. రోగని రోధక కణాలను దెబ్బతీసే ఫ్రీరాడికల్స్‌ను తొలగిస్తుంది. తక్కువ కేలరీలు, అధిక పోష కాలు, ఫైబర్ ఉండటం వల్ల.. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఏబీసీ జ్యూస్ దివ్యౌషధమే! ఇది ఆకలి, జీవక్రియను నియంత్రించడంలో సాయపడుతుంది.
ఆరోగ్యంతోపాటు అందాన్ని కాపాడుకోవాలన్నా.. ఏబీసీ జ్యూస్ తాగాల్సిందే! యాపిల్స్, క్యారెట్లలో విటమిన్ సి, ఎ అధి కంగా లభిస్తాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి, చర్మంపై ముడతలను నివారిస్తాయి. అకాల వృద్ధాప్యాన్ని అరికడతాయి. బీట్‌రూ ట్‌లో ఉండే బీటాలైన్లు.. పర్యావరణ కాలుష్యం వల్ల కలిగే ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి.

# తక్కువగా ఒమేగా!

'అల్జీమర్స్' బాధితుల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు తక్కువ స్థాయి లో ఉంటున్నాయట. సాధారణ మహిళలతో పోలిస్తే.. చిత్తవై కల్యం ఉన్న మహిళల్లో 20శాతం తక్కువగా ఉన్నట్లు ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. 'కింగ్స్ కాలేజ్ ఆఫ్ లండన్' ఆధ్వర్యం లో ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో భాగంగా అల్జీ మర్స్ ఉన్న 306 మంది, తేలికపాటి సమస్య ఉన్న 165 మంది, ఆరోగ్యకరమైన 370 మందిని ఎంపికచేశారు. వారి రక్తంలో కొవ్వు సమ్మేళనాలైన లిపిడ్ల స్థాయిలను విశ్లేషించారు. అల్జీమ ర్స్‌తో బాధపడుతున్న స్త్రీలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు తక్కువ స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. నిజానికి అల్జీమర్స్ వ్యాధి పురు షుల కంటే మహిళల్లో రెండు రెట్లు ఎక్కువగా కనిపిస్తుంది. మహిళల సగటు జీవితకాలం ఎక్కువ కావడం, హార్మోన్లలో తేడాలు, రోగనిరోధక ప్రతిస్పందనలు, విద్యా అవకాశాలు వంటి వివిధ అంశాలు ఈ వ్యాధి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని అధ్యయనకారులు చెబుతున్నారు. అంతకుముందు జంతువులపై జరిపిన పలు అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించా యని తెలిపారు. ఒమేగా-3 సప్లిమెంటేషన్ మెదడులోని బీటా-అమిలాయిడ్ స్థాయులను తగ్గిస్తుందని అంటున్నారు. అదే సమయంలో అల్జీమర్స్‌తో బాధపడుతున్న వృద్ధులకు ఒమేగా-3 సప్లిమెంట్లు ఇవ్వడం వల్ల..వారి జ్ఞాపకశక్తి పనితీరు ఏమాత్రం మెరుగుపడలేదని గుర్తించారు. అందుకే, మొదటి నుంచీ ఒమేగా-3 సప్లిమెంట్లను తీసుకుంటే భవిష్యత్తులో అల్జీమర్స్ వచ్చినా.. వ్యాధి తీవ్రత తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.



# బొప్పాయి లాభాలు గొప్పోయి!



365 రోజులూ దొరికే పండ్లలో బొప్పాయి ఒకటి. ఇంటి పెరట్లలో, వ్యవసాయ క్షేత్రాల్లో విరివిగా లభించే ఈ పండుతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బరువు తగ్గడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి బొప్పాయి ఎంతో ఉపయోగపడుతుంది. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తపోటును తగ్గించడంలో సాయపడుతుంది. ఫలితంగా, గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. బొప్పాయిలో ఉండే 'పెపైన్' అనే ఎంజైమ్

**ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది...**రాత్రి భోజనం తర్వాత బొప్పాయి ముక్కల్ని తీసుకుంటే.. తిన్న ఆహారం ఇట్టే అరిగిపోతుంది. కడుపు తేలికపడుతుంది. ఇక బొప్పాయిలో అధిక మొత్తంలో లభించే ఫైబర్.. మలబద్ధకాన్ని నివారించడంలో ముందుంటుంది. ఇందులో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. కాబట్టి, దీనిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి జబ్బులు రాకుండా ఉంటాయి. అలాగే, ఇందులోని విటమిన్ ఎ, సి, యాంటి ఆక్సిడెంట్లు.. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మంపై ముడతలను తగ్గించి కాంతిమంతంగా చేస్తాయి. బరువు తగ్గాలని అనుకునేవారూ ఈ పండును తరచూ తినొచ్చు. ఇందులో చాలా తక్కువ మొత్తంలో కేలరీలు ఉంటాయి. అంతేకాకుండా దీనిలో అధిక ఫైబర్, నీటి శాతం వల్ల.. కొంచెం తినగానే కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఎక్కువసేపు ఆకలి వేయకుండా చూస్తుంది. దాంతో, బరువు తగ్గే అవకాశం ఉంటుంది.

## మార్కెట్

### పండగల వేళ
# కార్డులతో జాగ్రత్త

ఎక్కడ చూసినా రాయితీలు.. జీఎస్‌టీ తగ్గింపు ప్రయోజనాలంటూ ప్రచారం.. రకరకాల ఆఫర్లు.. క్రెడిట్ కార్డులతో కొంటే వాయిదాల్లో చెల్లింపు, నగదు వెనక్కిలాంటి ఆకర్షణలు.. పండగల వేళ వినియోగదారులను ఆకట్టుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో క్రెడిట్ కార్డులను చాలా జాగ్ర త్తగా వాడాల్సిన అవసరం ఉంది. లేకపోతే అనవసరంగా అప్పుల ఊబిలో చిక్కుకుంటారు. బిల్లులు సరైన సమయానికి చెల్లించకపోతే ఇబ్బందులు తప్పవు. ఇలాంటి పరిస్థితి ఎదురవ్వకుండా ఏం చేయాలో తెలుసుకుందాం.

**నగదు వద్దు:**పండగల వేళ నగదు అవసరాల కోసం ఎట్టి పరిస్థితు ల్లోనూ క్రెడిట్ కార్డును వినియోగించొద్దు. కార్డులతో నగదు తీసు కుంటే, దానికి అధిక వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. పైగా, దీనికి అద నపు సమయమూ ఉండదు. మీరు డబ్బు తీసుకున్న మరుక్షణం నుంచే వడ్డీ ప్రారంభం అవుతుంది. వడ్డీతోపాటు ఇతర రుసుము లనూ భరించాల్సి వస్తుంది. కాబట్టి, వీలైనంత వరకూ డబ్బు కోసం కార్డును వాడొద్దు.

**కనీస మొత్తం:** క్రెడిట్ కార్డు బిల్లులో కనీస మొత్తం చెల్లించే వెసులు బాటు ఉంటుంది. ఇక్కడ గమనించాల్సింది అది వెసులుబాటు మా త్రమే. కానీ, మొత్తం బాకీని చెల్లించినప్పుడు ఉండే ప్రయోజనాలు ఇక్కడ లభించవు. మీరు కనీస మొత్తం చెల్లించగా, మిగిలిన బాకీపై వడ్డీ భారం తప్పదు. కాబట్టి, మొత్తం బిల్లు చెల్లించలేని పరిస్థితు ల్లోనే కనీస బాకీ చెల్లింపును వాడుకోవాలి. వీలునుబట్టి, కాస్త అధి కంగా చెల్లించడం మంచిది. అప్పుడు వడ్డీ భారం కాస్త తగ్గుతుంది.

**ఆలస్యం చేస్తే:** పండగల వేళ కొనుగోళ్లు చేసినప్పుడు బిల్లులను సకాలంలో తీర్చే ఏర్పాటూ చేసుకోవాలి. వ్యవధి తీరిన తర్వాత చెలి ్లస్తే, ఆలస్యపు రుసుము వర్తిస్తుంది. అంతేకాదు, మీ క్రెడిట్ నివేదిక లోనూ ఇది నమోదవుతుంది. దీనివల్ల భవిష్యత్తులో ఏదైనా రుణం తీసుకోవాలని అనుకున్నప్పుడు చిక్కులు ఎదురవుతాయి. అందుకే, వ్యవధికి ముందుగానే బిల్లు చెల్లించడం ఉత్తమం.

**అందుబాటులో ఉంటేనే:** క్రెడిట్ కార్డుతో కొనే వస్తువు ధర మీకు అందుబాటులో ఉందా లేదా చూసుకోండి. ఒకవేళ దాని ఖరీదు మీ బడ్జెట్‌కు మించి ఉన్నప్పుడు, బిల్లు చెల్లించడంలో ఇబ్బందులు వస్తా యి. ముందుగానే ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

**సరైన కార్డు:** కొనుగోలు చేసేటప్పుడు ఏ కార్డును ఎంపిక చేసుకోవా లన్నదీ ముఖ్యమే. ముందుగా మీ దగ్గరున్న కార్డులు పరిశీలిం చండి. ఏ బ్యాంకు కార్డుతో ఎక్కువ రాయితీలు, నగదు వెనక్కి, రివార్డులు వస్తున్నాయో చూసుకోండి. ఆ కార్డుతోనే కొనుగోలు చేయండి. కార్డును ఎంచుకునేటప్పుడు తక్కువ వడ్డీ రేటు, వార్షిక రుసుములు లేని వాటినే తీసుకోవాలి. కొత్తగా కార్డు తీసుకుం ేటప్పుడు ఈ వివరాలన్నీ తెలుసుకోవాలి.

**వివరాలు చూడండి:** కొనుగోలు చేసిన ప్రతి వస్తువు బిల్లు మీ దగ్గర దాచుకోండి. కార్డు స్టేట్‌మెంట్‌తో పోల్చి చూసుకోండి. ఏమైనా తేడాలుంటే, బ్యాంకు/కార్డు సంస్థ దృష్టికి తీసుకెళ్లాలి.

# రాణించిన ఫార్మా, బ్యాంకింగ్స్ స్టాక్స్



## సెన్సెక్స్ 329 పాయింట్లు జంప్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు లాభా ల్లో ముగిశాయి. సెన్సెక్స్ దాదాపు 329 పాయిం ట్లకుపైగా పెరిగింది. ఫార్మా, బ్యాం కింగ్ స్టాక్స్ రాణించడంతో పాటు విదేశీ పెట్టుబడులతో మార్కె ట్లు లాభాల్లో ట్రేడ్ అయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 82,075.45 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు కొద్దిసేపటికే కోలుకున్నాయి. ఇంట్రాడేలో 82,072. 93 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టం గా 82,654.11 పాయింట్లకు పెరిగింది. చివరకు 328.72 పాయిం ట్ల నష్టంతో.. 82,500.82 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 103.55 పాయింట్లు లాభపడి.. 25,285.35 వద్ద స్థిరపడింది. శు క్రవారం అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి 10 పైసలు పెరిగి 88.69 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మారుతి సుజుకి ఇండియా, యాక్సిస్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, బీఈఎల్, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, సన్ ఫార్మాస్యూటికల్స్, పవర్ గ్రిడ్, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీం ద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లాభాలను ఆర్జించాయి. టాటా స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టెక్ మహీంద్రా, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, భారతి ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్ నష్టపోయాయి. బ్యాంకింగ్, ఫార్మా స్టాక్ మార్కెట్‌కు దన్నుగా నిలిచాయి. ఆసియా మార్కెట్లలో హాంకాంగ్ హాంగ్ సెంగ్ ఇండెక్స్, టోక్యో నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్ నష్టాల్లో ముగిశాయి. సియోల్ కోస్పి లాభాల్లో ముగిసింది. యూరోపియన్ స్టాక్ మార్కెట్లు మిశ్రమంగా కొనసాగాయి. గురువారం నమోదైన రికార్డు గరిష్టా ల నుంచి స్వల్పంగా తగ్గా యి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 0.63 శాతం తగ్గి 64.81 డాలర్లకు చేరుకుంది. ఎక్స్ఛేంజ్ డేటా ప్రకా రం.. విదేశీ సంస్థాగత పెట్టుబడిదా రులు గురువారం రూ.1, 308.16 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

# అక్టోబర్ 15 నుంచి మిడ్‌వెస్ట్ ఐపీఓ

తెలంగాణ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మిడ్‌వెస్ట్ లిమిటెడ్ కంపెనీ త్వరలో పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కి రానుంది. రూ.451 కోట్లను సమీకరిం చడమే లక్ష్యంగా తీసుకొస్తున్న ఈ ఐపీఓలో ఒక్కో షేరుకు ధర శ్రేణి రూ.1,014 నుంచి రూ.1,065 గా కంపెనీ నిర్ణయించింది. ఈ ఐపీఓ అక్టోబర్ 15న ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని శు క్రవారం ప్రకటించింది. యాంకర్ ఇన్వెస్టర్ బుకింగ్ అక్టోబర్ 14న ప్రారంభం కానుంది. రూ.250 కోట్లు సమీకరించడానికి కొత్త షేర్లు జారీ (ఫ్రెష్ ఇష్యూ) చేసింది. అలాగే ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ ఎస్) కింద మరో రూ.201 కోట్లు సమీకరించ నుంది. ఫ్రెష్ ఇష్యూలోని నిధుల్లో రూ.130.3 కోట్లు మిడ్‌వెస్ట్ నియోస్టోన్ అనుబంధ సంస్థ కింద ఉన్న క్వార్ట్జ్ యూనిట్ రెండో దశ విస్తరణకు వినియోగించనుంది. రూ.25.7 కోట్లు ఎలక్ట్రిక్ డంప్ ట్రక్కుల కొనుగోలుకు, రూ.3.2 కోట్లు ఎంపిక చేసిన గనుల వద్ద సౌరశక్తి సమీకరణకు వినియోగించనున్నారు. అదనంగా రూ.56.2 కోట్లు అప్పుల చెల్లింపులకు వినియోగించగా.. మిగిలిన మొత్తం సాధారణ కార్పొరేట్ అవసరాలకు కేటాయించనున్నారు. ఈ ఏడాది జూన్ నాటికి కంపెనీ మొత్తం సమీకృత రుణాలు రూ.270.1 కోట్లు. నాలుగు దశాబ్దాలకు పైగా సహజ రాళ్ల పరిశ్రమలో అనుభవం కలిగిన ఈ సంస్థ.. గ్రానైట్ తో పాటు క్వార్ట్జ్ ప్రాసెసింగ్‌లోకి అడుగుపెట్టింది. ఫేజ్ -1 యూనిట్ ద్వారా ఇంజినీర్డ్ స్టోన్, సోలార్ గ్లాస్ రంగాలకు సరఫరా చేస్తోంది. అదనంగా భారీ ఖనిజాలు గల ఇసుకను అన్వేషించడంతో పాటు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ప్రాసెసింగ్‌లోకి విస్తరిస్తోంది.



మిడ్‌వెస్ట్ ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో 16 గ్రానైట్ గనులను నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదే శ్‌లోని ఒకే గ్రామంలో లభించే ప్రీమియం బ్లాక్ గెలాక్సీ, అబ్సల్యూట్ బ్లాక్ గ్రానైట్‌లను ఉత్పత్తి చేస్తూ ప్రపంచవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో సరఫరా చేస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరా నికి కంపెనీ నికర లాభం రూ.133.3 కోట్లు, ఆదాయం రూ.626.2 కోట్లుగా నమోదైంది. ఈ ఇష్యూ బుక్‌రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్ వ్యవహరిస్తున్నాయి. కెఫిన్ టెక్నాలజీస్ రిజిస్ట్రార్‌గా ఉంది. మిడ్‌వెస్ట్ షేర్లు అక్టోబర్ 24న స్టాక్‌మార్కెట్లో లిస్టింగ్ అయ్యే అవకాశం ఉంది.

## డిగ్రీ పట్టా కోసం దరఖాస్తు చేసుకోండి



**ధర్మపురి, (నినాదం):**ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృతంధ్రా కళా శాల (నైట్ కాలేజీ)లో బీ.ఏ. (ఎల్) లాంగ్వేజెస్ డిగ్రీలో ఉత్తీర్ణులు అయినా విద్యార్థిని, విద్యార్థులు తమ డిగ్రీ పట్టాల (కాన్వగేషన్) కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ గుంపుల ప్రభాకర్ ప్రకటనలో తెలిపారు. నవంబర్ 7న శాతవాహన విశ్వవి ద్యాలయం కరీంనగర్ వారు నిర్వహించనున్న స్నాత కోత్సవం పురస్క రించుకొని విద్యార్థులకు పట్టా ప్రధానం చేయనున్నారు. 2017-18, 2018-19, 2019-20, 2020-21, 2021-22, 2022-23, విద్యాసంవత్సరములో నైట్ కాలేజిలో డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థిని, విద్యార్థులు, తమ తమ డిగ్రీ స్నాతక పట్టా పొందాలనుకొనే వారు ఈ నెల 27వ తేదిలోగా విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ద్వారా దరఖస్తూ చేసుకోగలరని ప్రక టనలో విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కొరకు www.saavahana.ac.in, https://convocation. Satavaha na.in లేదా కళాశాల వేళల్లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ పేర్కొన్నారు.

# గోల్డ్ ప్రియులకు శుభవార్త

**కాస్త తగ్గిన బంగారం ధరలు.. రూ.2లక్షలకు చేరువలో వెండి**

గోల్డ్ ప్రియులకు శుభవార్త. గత కొన్ని రోజులుగా ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్న బంగారం ధరలకు కాస్త బ్రేక్ పడింది. నేడు గోల్డ్ రేటు గరిష్టంగా రూ. 1860 తగ్గింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లోని బంగారం ధరల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఇవాళ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ,1,860 తగ్గి రూ.1,22, 290కు చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి రూ,1,700 పతనమై రూ.1,12,100 పలుకుతోంది. అదే దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,22,440కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,12, 200గా పలుకుతోంది. ముంబై, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,12, 100గా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,22, 290గా ఉంది. ఇదిలా ఉండగా వెండి ధర మాత్రం ఆల్‌టైమ్ హైకి చేరింది. ఏకంగా రూ.2 లక్షల చేరువలోకి వెళ్లింది. నేడు హైదరా బాద్‌లో కిలో వెండి రూ.3,000 పెరిగి ధర రూ.1,80,000కి ఎగబాకింది. కాగా, ఐదు రోజుల్లోనే కిలో వెండి ధర రూ.15 వేలు పెరగడం గమనార్హం. రానున్న రోజుల్లో వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



## ప్రభుత్వ స్థలాలను కాపాడండి

### కాలనీవాసుల ఆవేదన




**అల్వాల్, అక్టోబర్ 10 (నినాదం):** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్ అశోక నగర్ ప్రాంతవాసులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ సర్వే నెంబరు 65 లో 90 గజాల స్థలమును కబ్జాదారుల నుండి కాపాడి అక్కడి ప్రజలకు ఉపయోగపడే విధంగా సామాజిక భవనం నిర్మాణం కోసం తగు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు తెలిపారు. ఈ స్థలంలో సామాజిక భవనం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని. స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్.లు సానుకూలంగా స్పందించారని కాలనీవాసులు తెలిపారు. ఈ స్థలమును కబ్జా కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు రాజకీయ నాయకులకు పత్రిక ముఖంగా తెలిపారు.కాలనీ వాసులకు స్థానికులకు కార్పొరేటర్ అండదండలను చూసి కబ్జాదారులు 10 లక్షలు అడిగినట్లు కార్పొరేటర్ పై అభియోగం మోపారని కాలనీ వాసులు అన్నారు. స్థానికులు కాలనీ నివాసులు మాట్లాడుతూ అలాంటిది ఏమీ లేదని కార్పొరేటర్ పై వచ్చిన ఆరోపణలు నిరాధానమని అశోక్ నగర్ కాలనీవాసులు అన్నారు.అశోక్ నగర్ వాసుల పట్ల సదాభిప్రాయం ఉన్నదని అన్నారు. ఇట్టి స్థలం కబ్జాదారుల మోసాల నుండి రక్షించి అట్టి స్థలమును కాపాడి కాలనీ ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శంకర్, సురేందర్, సత్యనారాయణ, భగవాన్ ,నాగేశ్వరరావు, విగ్నేష్, దినేష్, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిజెఐపై జరిగిన దాడి హేయమైన చర్య

### జేఎంసి ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్




**జవహర్‌నగర్, అక్టోబర్ 10 (నినాదం):** భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి హేయమైన చర్య అని ఈ చర్యను ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన ముస్లిం కమిటీ సమావేశంలో కమిటీ అధ్యక్షులు ఎండి పాషా మియా మాట్లాడుతూ, ఈనెల ఆరవ తేదీన సోమవారం రోజున సుప్రీంకోర్టులో జరిగిన ఘటన తమను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని ఇటువంటి చర్యను భారత దేశ ప్రజలందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యాంగ అభ్యున్నతి కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. అనంతరం ముస్లిం కమిటీ సభ్యుడు మహమ్మద్ సోయల్ మాట్లాడుతూ ఇటువంటి చర్యలు మళ్లీ పునరావతం కాకుండా చూసుకోవాలని ఇది ప్రతి భారతీయులు ఖండించాల్సిన విషయం అన్నారు. అనంతరం మహమ్మద్ రషీద్ మాట్లాడుతూ దేశ అత్యున్నత రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్త నేత షేక్షావలి, కమిటీ కార్యదర్శి టి. కాలేషా, సయ్యద్ ముబాసిర్, ఎండి గౌస్, సలావుద్దీన్, మోహిత్, జమాల్, అఫ్జల్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ



**అల్వాల్, అక్టోబర్ 10 (నినాదం):** సంకటహర చతుర్థి సందర్భంగా అల్వాల్ లో లోతుకుంట విజయ గణపతిలో సంకటహర చతుర్థి సందర్భంగా అన్న ప్రసాద వితరణ గావించారు. ప్రతి సంకట చతుర్థి రోజు అన్న ప్రసాదం ఉంటుందని భక్తులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు కన్నా, నరహరి, అశోక్, సురేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా..

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, అక్టోబర్ 10 (నినాదం) :** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీఎస్ఐఐసి కాలనీలోని కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో చేపట్టిన వ్యక్తిగత ప్రమాద బీమా బాండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. వార్త సేకరణలో పాత్రికేయులు తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వహిస్తూ సమాజానికి చేదొడు వాదోడుగా నిలుస్తున్నారన్నారు. అయితే విలువలతో పనిచేసిన జర్నలిస్టులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు అన్యాయాన్ని ఎదిరించి పేద ప్రజలకు అండగా ఉండాలని ఆయన సూచించారు. కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులకు వ్యక్తిగత ప్రమాద బీమాను చేయించిన స్థానిక నాయకుడు, పాండాల శివకుమార్ గౌడ్ ను, అలాగే జర్నలిస్టుల సంక్షేమ నిధి కి సహకారాన్ని అందజేసిన మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, స్థానిక నాయకులు రాఘవరెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపే, సంఘ సేవకులు బండే గౌడ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు ఎమ్మెల్యే బండారి చేతుల మీదుగా బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మోతే వెంకటరెడ్డి, మల్కయ్య, పాంజాల శ్రీనివాస్ గౌడ్ , కేసి మోహన్, సత్యనారాయణ, సహదేవ చారి, జ్యోతిర్మయ చారి, చంద్రమౌళి, కాప్రా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష , కార్యదర్శి ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆదిమూలం శ్రీనివాస్, నటరాజ్, అక్బర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శనిగరం అశోక్, జర్నలిస్టులు సాంబశివ, బసంత్ రెడ్డి, బాల్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, సీర శ్రీనివాస్, పవన్ , ప్రశాంత్, ప్రభాకర్ రెడ్డి, చుక్క రమేష్, దాచారం రమేష్, నోముల రమేష్ యాదవ్, సత్యనారాయణ, మైసయ్య , బాలకృష్ణ, దాసారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ జన్మదిన వేడుకలు



**వికారాబాద్, అక్టోబర్ 10(నినాదం):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పుట్టినరోజు వేడుకను శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆయా శాఖల సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సుధీర్, లింగ్యా నాయక్, ఆర్డీవో వాసు చంద్ర తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి దందా..

### తహసీల్దార్‌కు గ్రామస్తుల ఫిర్యాదు



**జిన్నారం, (నినాదం):** జిన్నారం మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1 అసైన్ భూముల్లో నుండి, డే అండ్ నైట్ మట్టి తోడేస్తున్న మట్టి మాఫియా గ్యాంగ్, జిన్నారం రైతులకు చెందిన అసైన్మెంట్ భూములు పట్టాలు కేటాయించిన భూమిలో నుంచి రైతుల అనుమతులు లేకుండా తప్పుడు పాత్రలతో, నెల రోజులుగా అక్రమ మట్టి రవాణా నడుస్తున్న, గాని అధికారుల్లో మాత్రం చలనం లేదు. జిన్నారం సర్వే నంబర్ 1 విస్తీర్ణం 420 ఎకరాల అసైన్మెంట్ భూమి, రైతులకు పట్టాలు కేటాయించిన ఈ భూమి నుండి అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారు. నిత్యం వందల టిప్పర్లతో మట్టిని పరిశ్రమలకు తరలిస్తున్నారు. అడ్డుకోవలసిన అధికారులే మౌనం పాటిస్తున్నారు. నిత్యం మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ స్టేషన్ కార్యాలయాల ముందు నుండి వందల వాహనాలు నడుస్తున్న గాని అధికారులు మాత్రం పట్టి లేనట్టు వ్యవహరిస్తున్నారు. జిన్నారం గ్రామ రైతులు తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు.. అక్రమంగా నడుస్తున్న మట్టి దందా ను,అడ్డుకోవాలని తహశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రైతులకు కేటాయించిన భూముల నుండి అక్రమంగా తరలిస్తున్న మట్టిని అడ్డుకోవాలని తహశీల్దార్ ను వేడుకున్న గ్రామ రైతులు. ఈ కార్యక్రమంలో సిమ్మారెడ్డి, పుట్టి భాస్కర్ ,దోమడుగు శంకర్, మేదరి శంకరయ్య ,గోపగోని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనారాయణ, విష్ణుమూర్తి ,నీలం వెంకటేష్ ,ఏనగండ్ల నరేందర్ గౌడ్, జంగని దుర్గయ్య, ప్రశాంత్, అశోక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**మహేశ్వరం, అక్టోబర్ 10( నినాదం):** ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి నివాసంలో ముద్విన్ గ్రామ బీజేపీ పార్టీ నుండి 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా చేస్తున్నారని ప్రజాప్రభుత్వం లో కల్వకుర్తి నియోజకవర్గం వాడివడిగా బాగా అభివృద్ధి చెందుతుంది అని ఇప్పటికే వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టా మని రాబోవు రోజులో నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు, తండాలు అభివృద్ధి చేస్తామని అన్నారు.. పార్టీలో చేరినవారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీ లో చేరాం అని చెప్పడం జరిగింది.. కార్యక్రమంలో %ుజజ% సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నర్సింహా వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్య నాయక్ , ముద్విన్ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, సీనియర్ నాయకులు నక్కపోతు నర్సింహా, సురేందర్ రెడ్డి , రమేష్ , నర్సింహా , వెంకటేష్ మరియు ముద్విన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .పార్టీలో చేరిన వారు సౌత సురేష్, పట్నం యాదయ్య, కానుగుల మహేష్, పుల్కారపు మహేష్, కావటి శేకర్ శివ యాదవ్, పుల్కారపు మల్లేష్, జంగం శివ పట్నం శ్రీకాంత్, కావటి రాజు, రామకృష్ణ, సుందూరి కృష్ణయ్య తదితరులు పార్టీలో చేరారు.

## వికలాంగుల ఆశాజ్యోతి ముత్తినేని వీరన్న



**వికారాబాద్, అక్టోబర్ 10(నినాదం):** వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న రాష్ట్ర వికలాంగులకు ఆశాజ్యోతి అని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మురహరి అన్నారు. ముత్తినేని వీరన్న పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో మోమిన్ పెట్ మండలం, ఎన్కతల గ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ వికలాంగులకు అనేక సంవత్సరాలుగా అపరిష్కృత సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. వాటన్నింటినీ ఇప్పటికే ముత్తినేని వీరన్న దృష్టికి తీసుకెళ్లామని, పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించారని అన్నారు. సమస్యలను సావధానంగా వినడమే కాకుండా, పరిష్కారం కోసం కృషి చేస్తున్న వీరన్న భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. వికలాంగులు ఐక్యమత్యంతో ఎప్పటికప్పుడు సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనిస్తూ సముచిత స్థానం కల్పించడంతోపాటు వారి సంక్షేమం కోసం సమగ్రమైన విధివిధానాలు రూపకల్పన చేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్కతల గ్రామ కార్యదర్శి పోతురాజు బిచ్చయ్య, కార్యనిర్వాక కార్యదర్శి కోళ్ళ రంగారెడ్డి, నాయకులు బోయ వెంకటయ్య, చిన్న జగన్, ప్యాట కిష్టయ్య, మన్నె శ్రీనివాస్, బోయిని నర్సింలు, బోయ లక్ష్మయ్య, మంగలి అనంతమ్మ, ఎర్ర అంజయ్య, మునగాల సంగయ్య, బొడ్డు పాపమ్మ, మోకిల స్వరూప, బొడ్డు ఈశ్వరమ్మ, చెర్ల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్స్ దొంగల అరెస్ట్



**అల్వాల్, అక్టోబర్ 10 (నినాదం):** మేడ్చల్ జోన్ పరిదిలోని వేర్వేరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగిన చైన్ స్నాచర్స్‌ను అరెస్టు చేసినట్లు మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి తెలిపారు. వీరు అల్వాల్, దుండిగల్ ,సూరారం పియస్ పరిదిలలో ముగ్గురు చైన్ స్నాచర్స్ అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.నిందితులు నేరుడి భూమయ్య (21), నిరంజన్ రెడ్డి (27) అరుణ్ కుమార్ ల అరెస్ట్ చేశారు. వారి వద్దనుండి 7 తులాల బంగారు బజాజ్ పల్సర్, స్ప్లెండర్ బైక్ లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ మూడు కేసులను సిసి కెమరాల విజ్యువల్ ఆధారంగా కేసులను చేధించినట్లు డిసిపి విలేకర్ల సమావేశంలో తెలిపారు.కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండుకు తరలించిన పోలీసులు తెలిపారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, అక్టోబర్ 10 (నినాదం):** మల్కాజిగిరిలో విధులు నిర్వర్తిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రతినిధులు మల్కాజిగిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి, “సమాన పనికి సమాన జీతం” మరియు ఉద్యోగాల క్రమబద్ధీకరణ అంశాలపై వినతిపత్రాన్ని అందజేశారు.గౌరవనీయ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని, సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకుంటామని ఉద్యోగులకు ఎమ్మెల్యే వారికి తెలిపారు. ఉద్యోగుల సమస్యలను న్యాయబద్ధంగా, సానుకూలంగా పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రజల సంక్షేమం పట్ల తమ నిబద్ధతను ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, వెంకటరమణ, వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి



**సిద్దిపేట, నినాదం:** తొగట మండల కేంద్రంలో అన్ని పార్టీలకు సంబంధించిన బీసీ నాయకులు సమావేశమై 42 శాతం బీసీలకు కేటాయించిన రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎలక్షన్ లో బిసి లకు 42 శాతం డిక్లరేషన్ చేస్తామని అన్నారు కానీ నేటికీ అది అమలు కాలేదని బీసీల రిజర్వేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి అడ్డుకున్నారు అన్నారు. స్వతంత్రం వచ్చినా నాటి నుండి నేటి వరకు గ్రామస్థాయి ప్రజా ప్రతినిధుల నుండి ముఖ్యమంత్రి పదవుల వరకు కూడా అగ్రవర్ణాలే అనుభవిస్తున్నారని అన్నారు.జనాభా ప్రతిపాదికను బట్టి అగ్రవర్ణాలకు కూడా 10 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని బీసీ నాయకులు అన్నా రు. ఈ కార్యక్రమంలో పాతుకుల వెంకటేశం సిరినేని గోవర్ధన్, చంద్రం ముదిరాజ్. గౌడుగు ఐలయ్య ముదిరాజ్. కురుమ యాదగిరి. ఐలగొండ చంద్రశేఖర్ గౌడ్. తగరం అశోక్. చిక్కుడు బాలమల్లు. ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో దూకుడు పెంచిన హైడ్రా

### కోట్ల విలువైన సుమారు 10వేల గజాల ప్రభుత్వ స్థలం స్వాధీనం

### మాయమైన పార్కు స్థలాలు, ట్యాంకు స్థలాలు కాపాడాలని స్థానికులు హైడ్రాకు వినతి




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లో కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడడానికి హైడ్రాధికారులు మరోసారి దూకుడు పెంచారు. గాజులరామారం డివిజన్ మహాదేవపురం పరిధిలోని 329/4 నుండి 329/10 సర్వేనెంబర్ ల వరకు స్థానిక ప్రజల సౌకర్యార్థం అప్పుడు వెంచర్లు ఏర్పాటు చేసిన యజమానులు సుమారు 10వేల గజాల స్థలాన్ని పార్కులు, ప్రజా ప్రయోజన అవసరాల కోసం కోట్ల విలువైన స్థలాన్ని వదిలేశారు. ఈ స్థలమును కొందరు స్వార్థపరులు స్థలాన్ని అమ్మిన యజమానితో చేతులు కలిపి అమాయక ప్రజలకు అంటగట్టి కోట్లాది రూపాయలు దండుకున్నారు. లేఔట్ వేసిన బిల్డర్ ఆలేఔట్ లో సుమారు 12 ఎకరాలను ప్రజా సౌకర్యాల కోసం వదిలేసారు. హైదరాబాద్ నగరంలో అమాంతంగా భూముల విలువలు పెరగడంతో పార్కులు, బస్టాపులు, వాటర్ ట్యాంకుల నిర్మాణం కోసం, ఇతర ఏమినిటీస్ కు వదిలేసినా భూములను సైతం అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి అమ్మేస్తున్నరు. మహాదేవపురంకు మూడు సార్లు లేఔట్ లు మార్చేసి కోట్లాది రూపాయల విలువ చేసే పార్క్ స్థలాలను మాయంచేశారు. గతంలో బాధ్యతలు నిర్వర్తించిన కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ మహాదేవపురం కాలనీకి విద్యుత్ మీటర్లు, నిర్మాణ అనుమతులు ఇవ్వరాదని సర్కులర్ సైతం జారీచేశారు. ప్రస్తుత మున్సిపల్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది అక్రమార్కులకు సహకరిస్తూ పార్కు స్థలాలను వాటర్ ట్యాంకు నిర్మాణ స్థలాలను సైతం అక్రమార్కులకు అప్పనంగా అంటగట్టెందుకు కావలసిన సలహాలు, సూచనలు ఇస్తూ పూర్తిస్థాయిలో సహకరించి లక్షల రూపాయలు దండుకున్నట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే అన్నపూర్ణ మాతమందిరం వద్ద ఖాళీగా ఉన్న పార్క్ స్థలాన్ని బేరానికి పెట్టారని తెలిసి కొందరు హైడ్రా అధికారులను కలిసి పార్కు స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదు పై స్పందించిన హైడ్రా అధికారులు స్పందించి శుక్రవారం ఉదయం నుండి పోలీస్ బందోబస్తు మధ్య పార్కు స్థలాన్ని గుర్తిస్తూ దాని పరిరక్షణకు కావలసిన రక్షణ ఫెన్సింగ్ చేపట్టారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు ఇలాంటి పార్కు స్థలాలు ఈ ప్రాంతంలో అనేక ఉండేవని వాటిని కూడా హైడ్రాధికారులు గుర్తించి పార్కు స్థలాలలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించి పార్కులను అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. శుక్రవారం హైడ్రాధికారులు స్వాధీనం చేసుకున్న సుమారు పదివేల గజాల పార్కు స్థలం విలువ. ఈ భూమి విలువ కోట్ల విలువ ఉంటుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. పార్కు స్థలాలు ఎక్కడ ఆక్రమణకు గురైన వాటిని గుర్తించి ఇదే విధంగా హైడ్రాధికారులు పరిరక్షించాలని ప్రజలు ప్రత్యేకంగా కోరుతున్నారు.

# విద్యతోపాటు, క్రీడల్లో రాణించాలి

### రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ మధుసూదన్ రెడ్డి



**చేవెళ్ల, అక్టోబర్ 10 (నినాదం):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడాలో రాణించాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ క్రీడ మైదానంలో ఏ ఎం ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 69వ మండల స్థాయి జూనియర్ సీనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఎస్ జి ఎఫ్ కోకో వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో మండలంలోని 15 ప్రధాన పాఠశాలల్లో 450 విద్యార్థులకుపైగా పాల్గొని పోటీపగా,, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని క్రీడాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, అన్నారు. విద్యార్థులు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలలో ప్రతిభ కనబరచాలని అందుకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.చదువుకోడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్ మాజీ సర్పంచులు నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, లింగం, నాయకులు సుభాష్ రెడ్డి, రాహుల్,కిషోర్, గౌరేశ్వర,రఫిక్, సూర్య, శ్రీనివాస్, శేఖర్,మాధవ్ రెడ్డి,సాయి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాకి నరసింహ్మ ముదిరాజ్‌కు.. మహాత్మాగాంధీ శాంతి అవార్డు



**మహేశ్వరం, అక్టోబర్ 10 (నినాదం):** రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్కాన్ పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరు మండల బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రంగారెడ్డి జిల్లా యువత ఉపాధ్యక్షులుగా మహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ కు మహాత్మా గాంధీ శాంతి అవార్డు కు ఎంపిక అనంతరం కాకి నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ శాంతి అవార్డు నాకు రావడం చాలా సంతోషంగా ఉందని 2025 సంవత్సరానికి నన్ను ఎంపిక చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈనెల 14వ తేదీన మంగళవారం నాడు హైదరాబాద్ లోని ఆబిడిష్ బొగ్గులకుంట ఆడిటోరియంలో మహాత్మా గాంధీ శాంతి జయంతి ముగింపు ఉత్సవాలు పురస్కరించుకొని ఆరోజు ఆ కార్యక్రమంలో నాకు ఏ అవార్డుని ప్రధానం చేస్తారు అని అన్నారు తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని కెసిఆర్ నాయకత్వంలో అనేక పోరాటాలు ర్యాలీలు తో ప్రజలను చైతన్యం చేశామని ఎన్నో కేసులు పెట్టిన తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడమని కెసిఆర్ ని అరెస్టు చేసినప్పుడు రోడ్డుపై ధర్నాలు ర్యాలీలు చేసామని పలు కేసులు నామీద ఉన్నాయని కొన్ని సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరిగానని భార్యా పిల్లలను రోడ్డు మీద వదిలేసి పోలీస్ స్టేషన్లు కోర్టు చుట్టూ తిరిగానని ఉద్యమాలు చేసి రాష్ట్రం సాధించుకున్నందుకు దక్కిన గౌరవమే ఈ మహాత్మా గాంధీ శాంతి అవార్డు 2025 నాకు నాకు దక్కిన గౌరవం అని ఆయన అన్నారు గతంలో ఎన్నో పురస్కార అవార్డులు అందుకున్నానని మంచి పని కోసం నేను ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటానని తెలిపారు సహకార స్వచ్ఛంద సేవ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల హేమంత్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**శుక్రవారం సభలో కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం):** మనం పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోషణ మాసంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ హై స్కూలులో శుక్రవారం సభ, విద్యార్థులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పోషకాహారం పై అవగాహన పెంచుకొని వంట చేయాలని మహిళలకు సూచించారు.మనం తినే ఆహారం ద్వారా అందే పోషకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ రోజుల్లో చాలామంది అధిక బరువుతో బాధపడుతుండటానికి ప్రధాన కారణం అధికంగా నూనె, బీపి వినియోగించడమేనని పేర్కొన్నారు.తక్కువ అన్నం ఎక్కువ కూరలు తీసుకోవాలన్నారు.లింగ వివక్ష చూపకుండా పిల్లలకు ఇంటి పనులు, వంట పనులతో పాటు ఆరోగ్యకర ఆహారం తయారు చేసే(వండే) విధానం నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.పాలిచ్చే తల్లులు తప్పనిసరిగా ఐరన్ కాల్షియం, మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐరన్, కాల్షియం మాత్రలు ఉచితంగా ఇస్తారని 30 ఏళ్ల దాటిన మహిళలు ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లివైద్య పరీక్షలు చేయించు కుంటూ అవసరమైన మాత్రలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు ఆకుకూరలు, కూరగాయలతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేను స్వతం ఎన్జీవో ఆధ్వర్యంలో ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పాలనను, జిల్లాలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలను వివరిస్తూ పాఠశాల హెచ్ఎం ఆలపించిన పాట అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వెంకటరమణ, సీడీపీఓ సబిత మెప్మా పీడీ స్వరూప రాణి, వైద్యాధికారి సనా, ఎన్జీవో ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట పంచాయతీలో జరిగిన అవినీతిపై డిఎల్పిఓ విచారణ



**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం):** ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనులలో తాజా మాజీ సర్పంచ్ మాదాత్మల వెంకటస్వామి అవినీతికి పాల్పడ్డాడని ఎంపీటీసీ సభ్యులు గత నెల 22న జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం డిఎల్పిఓ ఫణి శ్రీనివాస్ సీతంపేట గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఎంపీటీసీ సభ్యుడు తెడ్ల ఓదెలుతోపాటు పలువురు గ్రామ సభ్యుల నుండి అవినీతి ఆరోపణలకు సంబంధించిన పలు వివరాలను సేకరించారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ వెంకటస్వామి నుండి అవినీతి ఆరోపణలపై వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు డి పి ఓ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో అవినీతి ఆరోపణల వివరాలను సైతం పరిశీలించడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను సీజ్ చేశామని పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించిన మీదట నివేదికను జిల్లా కలెక్టర్ మరియు డిపిఓ కు అందజేయనున్నట్లు చెప్పారు.

# ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయండి

**వీణవంకలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**

**సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**

**హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు**






**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం):** ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల కారణమైన ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని,దీనిపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారని,ఆ పోరాటానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ముందు వరసలో ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున వీణవంక మండల కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ వీణవంకలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని ప్రజలకు మరింత సేవ చేసేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యాలయం ఉపయోగించుకోవాలని సూచించారు.దేశంలో బీజేపీ పార్టీ ఏ విధంగా ఓటు చోరీ చేస్తుందో రాహుల్ గాంధీ వివరించి చెప్పారని,దీనిపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాంట్లో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో వీణవంకలో మొదలు పెట్టామని అన్నారు.ఈ మేరకు డిక్లరేషన్ ఫాం పై ప్రణవ్ సంతకం చేసి డీసీసీ కార్యాలయానికి పంపారు.అదే విధంగా బూత్ స్థాయి నుండి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేసి పంపాలని దీన్ని ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు.ప్రజల్లో ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు పాల్గొన్నారు.

**బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్..ప్రణవ్**

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని దాని కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇచ్చామని,బీసీలకు 42 శాతం ఇచ్చే వరకు కృషిచేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం కొట్లాడుతుంటే బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతున్నారని వ్యక్తం ఆగ్రహం చేశారు.ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తామని పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ తెలిపారని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి అని అన్నారు...

**కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..**

వీణవంక మండల పరిధిలోని మల్లన్నపల్లి, ఘన్ముక్ల గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది అని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాన ట్రస్ట్‌కు విరాళాల వెల్లువ

**వేములవాడ, అక్టోబర్ 10(నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అన్నదాన ట్రస్ట్ కు పలువురు భక్తులు విరాళం అందజేశారు. సిరిసిల్లకు చెందిన జోగిని పెళ్లి స్రవంతి – వెంకట కిరణ్ కుటుంబ సభ్యులు రూ. 3 లక్షల విరాళానికి సంబంధించిన చెక్కును ఈవో రమాదేవికి అందజేశారు. అలాగే హైదరాబాద్ లోని సోమాజిగూడ కు చెందిన నీలగిరి శంకరరావు కుటుంబ సభ్యులు రూ.1,11,111 విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ బ్రహ్మాన్న శ్రీనివాస్, అకౌంటు అడ్వైజర్ ఆగమరావు, ఆలయ డీ.ఈ. రఘునందన్, ఏ.ఈ.ఓ. శ్రావణ్ కుమార్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## గ్యారిమి షరీఫ్ జెండా పండుగ కోసం నిర్మాణ పనులు చేపట్టండి

**కమిషనర్‌కు 3వ వార్డు ప్రజల వినతి**



**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్న పల్లె మూడవ వార్డులో గత కొద్ది సంవత్సరాలుగా ముస్లింల పవిత్రమైన గ్యారిమి షరీఫ్ జెండా పండుగను రామన్న పల్లె సర్వే నెంబర్ 393,లో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ పండుగలో ముస్లిం మైనార్టీలే కాకుండా మూడవ వార్డు రామన్న పల్లె ప్రజలు కూడా భక్తిశ్రద్ధలతో పాల్గొంటుంటారు. ఇట్టి గ్యారిమీ షరీఫ్ జెండా పండుగ కొరకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుండే క్రమంలో కనీస సౌకర్యాలు చుట్టూ ప్రహరీ గోడ,గద్దెలు, టైల్స్, హైమాస్క్ లైట్లు, సీసీ రోడ్డు,వంటి నిర్మాణాలు చేపట్టాలని, రామనపల్లె మూడవ వార్డు ప్రజలు మరియు ముస్లిం మైనార్టీ నాయకులు శుక్రవారం రోజున జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కు ప్రభుత్వం తరపున కనీస సౌకర్యాలు అందించాలని వినతిపత్రం సమర్పించారు. గతంలో కూడా ఎన్నో వినతి పత్రాలు అందించినప్పటికీ అధికారులు అభివృద్ధికి తోడ్పడలేదని ఇకనైనా మాపై దయతో కనీస సౌకర్యాలు కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రామన్న పల్లె మూడో వార్డు ప్రజలు ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న సబ్ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన ప్రణవ్

**వైద్య సేవల విషయంలో ముందుంటాం**

**త్వరలో అందుబాటులోకి హెల్త్ సెంటర్**



**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం):** పేదలకు అందించే వైద్య విషయంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని,చెల్పూర్ పి.హెచ్.సీ పరిధిలోని సింగాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పరిశీలించారు.పనుల పురోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.వైద్యరంగ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని,మరిన్ని నిధులు కేటాయించి హుజూరాబాద్ లోని హాస్పిటల్స్ ను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్ బల్గూరి మాధవరావు తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## పోషక ఆహారంపై అవగాహన



**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం):** జమ్మికుంట మండలంలోని వావి లాల అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా శుక్రవారం సభలో తల్లిదండ్రులకు చక్కెర, నూనె ఉప్పు వాడ కంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమా దేవి మాట్లాడుతూ శుక్రవారం సభలో తల్లులకు పోష కాహారం పై అవగాహన కల్పించడంతోపాటు ప్రాముఖ్యతను కూడా తెలియజేయడం జరుగుతుందని ప్రతి మహిళ శుక్రవారం సభలను విజయ వంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం పురుషులకు వంటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కుసుమ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు రేష్మ, గౌతమి, జ్యోతి ,స్వర్ణలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే పాపం బిజెపి, బిఆర్ఎస్‌దే



**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం):** తెలంగాణ రాష్ట్ర సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 9 పై తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల స్పందిస్తూ నేడు జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారతదేశ స్వతంత్రానంతరం నుండి బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎప్పుడు అంశాన్ని లేవనెత్తినా కోర్టు వేదికగా బిజెపి అడ్డుకుంటూ వస్తుంది. బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై మొన్న మండల కమిషన్ విషయంలో నిన్న హైకోర్టు స్టే విధించిన అంశంలో కూడా బిజెపి బీసీలపై విషం కక్కుతుంది.దేశంలోనే మొట్టమొదటసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మేం ఎంతో మాకు అంత అనే నినాదంతో కులగనన చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని దృఢ సంకల్పంతో అసెంబ్లీ వేదికగా బీసీ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడంతో పాటు చట్టబద్ధంగా గవర్నర్ ఆమోదం కోసం ఆర్డినెన్స్ ను పంపడం జరిగింది. నాటి నుండి నిన్న హైకోర్టులో జీవో నెంబర్ 9 పై స్టే విధించే వరకు బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తమ కుటిల బుద్ధిని ప్రదర్శిస్తూ అడ్డుకుంటూనే ఉన్నాయి.

**వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

మాట్లాడుతూ, నాడు వీపీ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడైనా, నేడు నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నప్పటికైనా బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో అడ్డుపడింది అడ్డుకున్నది బిజెపి పార్టీ మాత్రమే అని, మొదటి నుండి బిజెపి బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ బీసీల ప్రయోజనాల విషయంలో మాత్రం భద్ర శత్రువులుగా చూస్తూ గత 30 సంవత్సరాలుగా బీసీల రిజర్వేషన్ల శాతం పెంచకుండా అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నం చేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎన్నటి కైన రిజర్వేషన్ బిల్లు సాధించి ఎన్నికలకు వెళ్తాము అని, బిసిల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు.ఈ పత్రిక విలేఖరుల సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం నాయకులు రామిడి రాజిరెడ్డి, కామ్ రెడ్డి రాంరెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, కంకణాల అనిల్ కుమార్, సాయిని తిరుపతి, వంగల విద్యాసాగర్, కోల రమేష్, నూనె గోపాల్ రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల పూర్వ విద్యార్థికి ఘన సన్మానం



**వెల్గటూర్,అక్టోబర్10(నినాదం న్యూస్):** ఆదర్శ పాఠశాల పూర్వ విద్యార్థి,కుమ్మరి పల్లికి చెందిన జక్కుల సాగర్ నీట్ పరీక్షలో 2600 ర్యాంక్ సాధించి మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజిలో సీటు సాధించాడు.ఈ సందర్భంగా ఆ విద్యార్థిని శుక్రవారం ఆదర్శ పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.6 నుంచి 19వ తరగతి. కుమ్మరి పల్లి ఆదర్శ పాఠశాలలో విద్యనభ్యసించాడు.తమ పాఠశాలలో చదివి నీట్ లో ర్యాంక్ సాధించడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు,ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లను పరిశీలించిన మాజీ కౌన్సిలర్



**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ దుర్గ కాలనీకి చెందిన అంగన్వాడి సెంటర్ ను హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు అంగన్వాడి సెంటర్ ను పరిశీలించినట్లు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు గర్భిణీలకు ప్రభుత్వం నుండి వస్తున్న పౌష్టిక ఆహారం వారికి ఇస్తున్నారా లేదా అని తెలుసుకొని వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం అంగన్వాడి సిబ్బంది శారదా మాట్లాడుతూ కిరాయి రూమ్ లో అంగన్వాడి సెంటర్ నిర్వహిస్తున్నామని అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు పక్క ప్రభుత్వ భవనం చేయాలని కోరారు. దయచేసి మాకు పక్కా అంగన్వాడి సెంటర్ ఇప్పించాలని నా దృష్టికి తీసుకురావడం జరిగింది. గతంలో కూడా నేను అంగన్వాడి సెంటర్ కోసం కృషి చేశానని వారి అంగన్వాడి ఇన్చార్జ్ శారద కూడా మాట్లాడాను నేను జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరలోనే శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## కుడా చైర్మన్‌ను సన్మానించిన ఇంగిలే రామారావు



**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం):** హన్మకొండలో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి ని వారి కుడా ఛాంబర్ లో మర్యాదక పూర్వకంగా కలిసిన మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాద పూర్వకం గా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం హుజూరాబాద్ నియోజక వర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్,ఉప్పుల అమరేందర్ రెడ్డి, వేణు చారి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ



**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం):** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ సౌజన్యంతో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ కాంటెస్టెడ్ ఏమ్మెల్యే అభ్యర్థి లయన్ పురుమల్ల శ్రీనివాస్, లయన్ లేడీ పురుమల్ల లలిత పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మంది పైగా అవసరార్థులకు అల్పాహార వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్ బట్టు రాజేందర్ అధ్యక్షులు,లయన్ కామ్ రెడ్డి నరసింహారెడ్డి కార్యదర్శి,లయన్ చింతల కిషన్ పటేల్ పిజెడ్స్, లయన్ కంటే శంకర్ ఆర్సి, లయన్ మేచినేని రామేశ్వరరావు, లయన్ గుండోజు వేణుగోపాల్, గుండోజు లక్ష్మయ్య,లయన్ శ్రీపతి వెంకటేశం,లయన్ సీతా రామ్ రెడ్డి, లయన్ ఇనుగుర్తి రమేష్ లయన్ రావికంటి కృష్ణ కిషోర్, లయన్ గడప కోటేష్ కుమార్,లయన్ అరికొంతం రవీందర్ రెడ్డి ,లయన్ జిల్లా కృష్ణ, లయన్ ఆర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి




**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం):** భగవంతుని ఆరాధించడం ద్వారా ఎన్నో శుభ ఫలాలు కలుగుతాయని ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు కూడా అధికంగా సిద్ధిస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీరామలింగేశ్వర ఆలయ ప్రతినిధులతో ఏర్పాటు, చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి హాజరై మాట్లాడుతూ, పురాతన ఆలయాలను సంరక్షించవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నదని ముఖ్యంగా ప్రాచీనమైన ఆలయాలు చాలా శక్తివంతమైనవని వాటి పరిరక్షణకై ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని సూచించారు.మన భారతదేశంలో అనేక ఆలయాలు ఉన్నాయని ప్రతి ఆలయానికి ఒక ప్రత్యేకత ఉన్నదని గంగాధర మండలంలోని వెంకంపల్లి లో గల శ్రీ రామలింగేశ్వర ఆలయం సైతం ప్రఖ్యాతిగాంచినదని, మహిమాన్వితమైనదని గుర్తు చేశారు.ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ అభివృద్ధికై రూ.1,16,000 విరాళం అందజేయడం జరిగిందని భవిష్యత్తులోనూ ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి పలు కార్యక్రమాలకు సైతం ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలిపారు.పునర్నిర్మాణం త్వరలో పూర్తికై చొరవ తీసుకోవాలని, భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చి స్వామివారి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి ఆ దేవుని యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంద వేణి వెంకట్ , సహస్ర జూనియర్ కళాశాలల అధినేత, ఆలయ కమిటీ చైర్మన్ సంకటి శ్రావణ్ , పల్మరి సతీష్ యాదవ్, పల్మరి సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మేమెంతో మాకంత అదే మా నినాదం

**-బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మల్లేశం**



**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం):** బిసి రిజర్వేషన్ పై 42 శాతం హైకోర్టు ఆరు వారాలు గడువు తీసుకున్న సందర్భంగా శుక్రవారం రోజున ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో బీసీ అఖిలపక్ష నాయకులు రాస్తారోకో చేసి, రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దగ్ధం చేయడమైనది.ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్ మాట్లాడుతూ, రెడ్డి లు ఐదు శాతం. వున్నారు మీకు 10 శాతం రిజర్వేషన్ ఎందుకు మేమున్నది 56 శాతం. మాకెందుకు ఇవ్వరు 42 శాతం ఇప్పటి నుండి మా పోరాటం మేమెంతో మాకంత వాటా కోసం కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి పార్టీ నాయకులు, కుల సంఘ నాయకులు అందరం ఏకతాటిపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాం. అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి గికూరు రవీందర్, నితిన్,ఎన్నం ప్రకాష్, అంజాద్, నాగుల కనుకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మార్కెట్‌కు పోటెత్తిన తెల్ల బంగారం

**నాణ్యమైన పత్తి తీసుకురండి మద్దతు ధర పొందండి**

**మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**



**జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం):** ఉత్తర తెలంగాణలోని రెండవ అతిపెద్ద మార్కెట్ గా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో ఈ సంవత్సరం కొత్త పత్తి రోజురోజుకు పెరుగుతున్నాయి.జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కు శుక్రవారం రోజున 805 క్వింటాళ్ల పత్తి రాగ గరిష్ఠ ధర 6800 మాడల్ ధర 6500 కనిష్ఠ ధర 5500 చొప్పున కొనుగోలు చేశారు. గత కొద్ది రోజుల క్రితం 6400 వరకు ఉన్న పత్తి క్వింటాల్ ధర రాను రాను క్వింటాలుకు 6800 వరకు చేరుకుంది . రానున్న రోజుల్లో 8000 వరకు చేరుకుంటుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. పెద్ద మొత్తంలో విడిపత్తిని వాహనాలలో తీసుకురావడంతో మార్కెట్లో పత్తి కల సంతరించుకుంది. వ్యాపారులు అధిక మొత్తంలో పత్తి నిల్వలు రావడంతో ఒకరికొకరు పోటీపడి బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేశారు. రెండవ శనివారం మార్కెట్ యార్డుకు సెలవు కావడంతో పాటు ఆదివారం రోజున సాధారణ సెలవు ఉంటుందని తిరిగి రైతులు తమ పత్తి నిలువల ను సోమవారం రోజున మార్కెట్కు తీసుకొని రావాలని నాణ్యమైన పత్తిని తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు. వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఆర్తిదారులు కాటన్ వ్యాపారులు పాల్గొన్నారు.

## బాకీ కార్డును ప్రజలకు అందజేసిన మాజీ మంత్రి



**కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన హామీలకు సంబంధించి బాకీ కార్డును కరీంనగర్ నగరంలోని గాంధీ చౌక్ వద్ద నిరసన వ్యక్తం చేసి. ఇంటింటికి తిరుగుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డును ప్రజలకు అందజేసిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. వీరి వెంట మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు , టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామ కృష్ణారావు , బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాజీ కార్పొరేటర్లు, పలు వురు ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయ కులు పార్టీ డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలు నిర్వహించాలి

**సమాచార హక్కు చట్టం అమలు ప్రతిఒక్కరి బాధ్యత**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్**



**మహబూబాబాద్ అక్టోబర్ 10(నినాదం) :** శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, అధ్యక్షతన దీపావళి పండుగ, సమాచార హక్కు చట్టం అమలు పై రెవెన్యూ డివిజనల్ అధికారులు, డి.ఎస్.పి తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ సూచించిన ప్రకారం టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయాలని, సంబంధిత దుకాణదారులకు తగిన రక్షణలు పాటిస్తూ టపాసులను జాగ్రత్తగా అమ్మకాలు కొనసాగించాలని, అమ్మకాలు జరిగే ప్రదేశంలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సేఫ్టీ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అమ్మకాల కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్, రెవెన్యూ, ఫైర్ సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు. ప్రజలు టపాసులు కాల్చే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. సమాచార హక్కు చట్టం – 2005, అమలు వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి వారి విభాగాలకు చెందిన సమాచార దరఖాస్తులను త్వరితగతిన దరఖాస్తుదారులకు పారదర్శకంగా, వేగంగా సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా సమాచార వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు జిల్లాలో అవగాహన కార్యక్రమం నిర్వహించి హాజరైన అధికారులతో సమాచార హక్కు చట్టం ప్రతిజ్ఞను చేశారు, ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, మరిపెడ, తొర్రూరు, మహబూబాబాద్ కేసముద్రం, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, స్టేషన్ హౌస్ ఫైర్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యధావిధిగా ప్రజావాణి నిర్వహిస్తాం

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 10(నినాదం) :** ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని రాష్ట్ర హై కోర్ట్ ఆదేశాలమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసి నందున ఈనెల 13 (సోమవారం) న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమవారం వారి దరఖాస్తులను నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమర్పించవచ్చని ఆమె స్పష్టం చేశారు .జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు విస్తృత ఉపన్యాసం



**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 10 (నినాదం):** జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులు అధ్యక్షత వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు ఏ. మానస అగ్రో బ్యాక్టీరియం ప్లాంట్ బయోటెక్నాలజీ అనే అంశంపై బిజెడ్ సి, ప్రథమ ,ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు వివరించారు. అగ్రో బ్యాక్టీరియం ప్రజాతి వల్ల కలిగే క్రమంగా క్రౌన్ గాల్ వ్యాధి హెయిర్ రూట్ వ్యాధుల ఆవిష్కరణ వలన వృక్ష జీవ సాంకేతికంలో విప్లవాత్మక మార్పు చోటు చేసుకుంటుందని తెలిపారు. ఈ వ్యాధులు బ్యాక్టీరియా వృక్ష కణాలలో డీఎన్ఏ బదిలీ చేయగలవని అన్నారు. అనంతరం విద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, కళాశాల వృక్షశాస్త్ర విభాగం అధిపతి శ్రీమతి రజిత, అధ్యాపకులు కవిత, నళిని, మాధవి విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 10(నినాదం):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సమాచార హక్కు చట్టం 2005 పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య అధ్యక్షత వహించారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లా విద్యాధికారి భాను నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పారదర్శకత జవాబుదారితనాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. భారతదేశంలోని ఏ ప్రభుత్వ సంస్థ నియంత్రణలో ఉన్న సమాచారాన్ని పౌరులు డేటాతో సహా ఏ రూపంలో నైనా పొందవచ్చని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రతి భారత పౌరుడు వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుణాత్మక విద్య అందించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 10( నినాదం) :** విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు,నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఎస్ఎల్ బీసీ కాలనీలోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనకి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు సరిపోయినన్ని నిధులు మంజూరు చేసినప్పటికీ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో సరైన వసతులు లేని కారణంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులపై కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ,భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీవోలు వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మిఖంగా తనిఖీ చేయాలని, ఎక్కడైనా సౌకర్యాలు లోపించినట్లయితే తక్షణమే సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్స్ ద్వారా సౌకర్యాలు కల్పించడమే కాకుండా, భవిష్యత్తులో పొరపాట్లు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్, తదితరులు ఉన్నారు.

# చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా.. మీ పాపం పోదు

**రూ.400 కోట్లు అక్రమార్జన చేసిన నీవు బాకీ కార్డులు పట్టుకొని తిరగడం విడ్డూరం**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండిపాటు**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం):** పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలను మోసం చేసి కోట్ల ప్రజాధనాన్ని అక్రమంగా ఆర్జించిన మీరు తెలంగాణ ప్రజలకు మీ చర్మంతో చెప్పులు కుట్టించిన తప్పులేదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలోని రైతు వేదికలో, పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామ రైతు వేదికలో వ్యవసాయ శాఖ తరపున ఏర్పాటు చేసిన ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రైతులకు వేరుశనగ విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు అందజేయవలసిన రాయితీ పనిముట్లను,రాయితీ విత్తనాలను, రాయితీ ఎరువులను, రాయితీపై స్పింక్లర్లను, రాయితీపై డ్రిప్ పైపులను, రాయితీపై అందించే యాంత్రికరణ తోపాటు ఇంకా అనేక వాటిని పూర్తిగా బందు పెట్టి కేవలం రైతుబంధు పేరుతో రైతులను మోసం చేసిందని ఆయన విమర్శించారు. వనపర్తిలో భూకబ్జాలు చేసి చెరువు కట్టల పేరున అభివృద్ధి మాటున రూ.400 కోట్ల రూపాయల అక్రమార్జన చేసిన వ్యక్తులకు బాకీ కార్డులు పట్టుకొని తిరిగే అర్హత ఎక్కడిదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మొదటి నుంచి రైతులను ఆదుకున్నది ఇందిరమ్మ ప్రభుత్వమేనని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాలువలు తవ్వి సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు.లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి ఒక్క ఎకరానికి కూడా నేటికి నీళ్లు అందివ్వలేదని ఆయన విమర్శించారు.గతంలో తవ్విన కాలువలతోనే నేటికీ పాలమూరు సస్యశ్యామలంగా ఉందని, కేవలం డబ్బు సంపాదించాలనే నెపంతోనే ప్రాజెక్టులను వాడుకున్నారే తప్ప సాగునీరు అందించిన పాపాన పోలేదన్నారు.నేడు వనపర్తిలో ఓ వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడిందని కార్డులు ముద్రించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నాడని,కొత్తగా జిల్లా ఏర్పాటయినాడు నిర్మించుకున్న ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాల రోడ్ల వెడల్పు లాంటి అనేక పనులు చేసిన కాంట్రాక్టర్లకు దాదాపు రూ.400 కోట్లు బాకీ పడ్డ సన్నాసులు నేడు బాకీ కార్డులు పట్టుకుని తిరగడం హాస్యాస్పదం అని విమర్శించారు.పెబ్బేరు పట్టణంలో సంత దోచుకునేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తులు, గుమ్మడం గ్రామంలో పాఠశాల పరిసరాల్లో ఉన్న మూడు ఎకరాలను కబ్జా చేసుకునేందుకు ప్రయత్నించిన నాయకులు నేటికీ ప్రజలకు బాకీ పడి ఉన్నారని, ఆ బాకీలు తీర్చి ప్రజల్లో బాకీ కార్డు ప్రదర్శిస్తే సంతోషిస్తామని ఆయన అన్నారు.పాలమూరు బిడ్డ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదవిలో ఉన్నంతకాలం పాలమూరు అభివృద్ధికి పాటుబడతానని అందుకు కావలసిన నిధులను ప్రతి ఏటా రూ.25 వేల కోట్లు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ మనకందరికీ అండగా ఉందని, కాంగ్రెస్ పార్టీ తోనే నేడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ లాంటి అనేక కార్యక్రమాలు నిరుపేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వేరుశనగ పంట సాగు చేసుకునే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వనపర్తి నియోజకవర్గానికి మొత్తం 2500 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఇందులో మొదటి విడుత 890 క్వింటాలను నేడు అధికారులు అన్నదాతలకు అందజేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికలు ఏ సందర్భంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని, దగాకో ర్ ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, విజయ వర్ధన్ రెడ్డి, పెబ్బేరు మండల సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు రమేష్ గౌడ్, పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి, వెంకటస్వామి, నాయకులు రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం రామ్ రెడ్డి, శ్రీరంగాపురం నాయకులు శ్రీహరి, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యం బాగుంటేనే జీవితం బాగుంటుంది

**దివ్యాంగులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుంది**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రమేష్ బాబు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** శరీర అంగాలు అన్ని సరిగా ఉంటేనే సరిపోదని, మానసిక ఆరోగ్యం బాగున్నప్పుడే ఆరోగ్యం, జీవితం బాగుంటాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్పర్సన్ సి.హెచ్.రమేష్ బాబు తెలిపారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని హెచ్.ఎం.ఆర్.డి.ఎస్. ఆధ్వర్యంలో నడుస్తున్న దివ్యాంగ బాలల పాఠశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై ప్రసంగించారు. గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడినవారు, వ్యసనాలకు అలవాటు పడినవారు నేరాలకు పాల్పడేవారు చాలా మంది మానసిక ఆరోగ్యం సరిగాలేని కారణంగానే చెడిపోతారని అన్నారు. మానసిక అనారోగ్యంతో వుండే వారివల్లనే సమాజానికి చేటు అని పేర్కొన్నారు. శరీరం పై చూపే శ్రద్ధతో పాటుగా, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. దివ్యాంగ పిల్లలకు పండ్లు, చాకోలేట్లు పంపిణి చేశారు. హియరింగ్ ఎయిడ్స్, హెల్త్ క్యాంపు మరియు ఇతర ఏ సహాయం కావాలన్నా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస చారి గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల బిక్షపతి లు ప్రధాన న్యాయమూర్తి చేతులమీదుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం హెూమ్ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల , డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.అక్షయ , హెచ్ .ఎం. ఆర్. డి. ఎస్ సంస్థ నిర్వాహకులు రజిత , రాజయ్య , న్యాయవాది మొయినుద్దీన్ , స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, దివ్యంగా విద్యార్థులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యం ఉంటేనే ఉపాధి ఉద్యోగ అవకాశాలు

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులు చేసే పనిలో పర్ఫెక్ట్‌గా ఉండాలని, నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లను, పరికరాలను పరిశీలించి వాటి పని విధానాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేసినందున వాటిని సమర్థంగా ఉపయోగించి నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. క్రమం తప్పక కళాశాలకు హాజరు కావాలని, ఎంపిక చేసుకున్న కోర్సుల్లో చక్కటి నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ జూమ్లా నాయక్ కలెక్టర్‌కు ఏటీసీలో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల వ్యవధిలో 6 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మొత్తం 244 మంది విద్యార్థులు నమోదు చేసుకునే అవకాశం ఉండగా ఇప్పటివరకు 172 మంది విద్యార్థులు నమోదు అయ్యారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూమ్లా నాయక్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతున్న ప్రధానోపాధ్యాయుడు



**మిర్యాలగూడ, అక్టోబర్ 10(నినాదం):** విద్యార్థులు చదువులలో రాణిస్తూ మంచిర్యాంకులు సాధించిన కూడా వారికి ఉన్నత స్థాయిలో చదవాలంటే ఆర్థిక సామెత అడ్డుగా పడడం జరుగుతుంది నేటి సమాజంలో ఉపాధ్యాయులు తలుచుకుంటే పిల్లల తలరాతనే మారిపోతాయని నిరూపించారు మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యాయుడు కొత్త రాఘవేంద్ర ప్రసాద్(ఎంఎ,బిఎడ్) వృత్తిరీత్యా ప్రధానోపాధ్యాయుడు అయితే ఆయన పని చేస్తున్నటువంటి పాఠశాలలో కానీ తన గ్రామంలో కానీ మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదవడానికి ఆర్థిక స్థోమత సరిగా లేని విద్యార్థులను చెంత చేర్చుకొని వారికి అండగా నిలబడి వాళ్ల ఉన్నత చదువులకు మార్గదర్శకుడు కావడం జరుగుతుంది. తాను ఇప్పటివరకు ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించగా వారు ఒకరు 15 లక్షల ప్యాకేజ్ తో ఇంజనీరుగా,మరొకరు కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తున్నారని అదేవిధంగా పాండిచ్చేరి నీట్ లో చదువుకుంటున్నా పేద విద్యార్థి పానుగోతు ధనలక్ష్మి తండ్రి సైదాకు సంవత్సరానికి 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది. అతను వృత్తిలో భాగంగా తన గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బోధన చేస్తున్నా సమయంలో పాఠశాలకు గేటు ఏర్పాటు చేయించడం జరిగింది, అదేవిధంగా ప్రస్తుతం తాను బోధన చేస్తున్నటువంటి ఆళగడప పాఠశాలలో మూడు అల్మరాలను(బీరువా)లను ఇవ్వడం జరిగింది. పాఠశాలకు మరో బీరువాను కొడవత్ రాము నాయక్ మరియు గోపి నాయక్ వారి తండ్రి భికోజి జ్ఞాపకార్థంగా పాఠశాల అందించడం జరిగింది. అదేవిధంగా తన యొక్క స్నేహితుడు సుబ్బుతో కలిసి ఒక ఇంగ్లీష్ పుస్తకంను కూడా రాయడం జరిగింది. ప్రస్తుతం ఆయన 41 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భార్య పద్మావతి, కుమారులు కోమల్,సాయి,కోడలు కళ్యాణి,లక్ష్మి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తాను చదవాలనుకున్న చదువుకు ఆర్థిక స్తోమత లేక మెడిసిన్ చదవలేక టీటీసీలో చేరి తక్కువ జీతంతో ఉపాధ్యాయ వృత్తిలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చేస్తున్న పేద విద్యార్థులకు చేస్తున్నా సేవలను చూసి తాజా మాజీ సర్పంచ్ అంజిరెడ్డి,మాజీ సర్పంచ్ ఎ.పార్శ్య నాయక్,మాజీ ఎంపీటీసీ కోట్యా నాయక్, డి.నారాయణ రెడ్డి,కొండ లక్ష్మణ్ గౌడ్,పారిశ్రామికవేత్త గందే రాము, పారేపల్లి నాగరాజు,గాదే హనిమి రెడ్డి పారిశ్రామికవేత్త అభినందించారు.

# రిజర్వేషన్ల సాధన కోసం పోరాడాలి



**నల్లబెల్లి అక్టోబర్ 10(నినాదం):** రిజర్వేషన్లు దక్కకుండా అగ్రకులాలు పన్నుతున్న కుట్రలను బహిర్గతం చేస్తూ వాటిని అడ్డుకోవడం బీసీల సామూహిక బాధ్యత అని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రములోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే బీసీ రిజర్వేషన్లు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. కుమారస్వామి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపింది. అయితే, ఆ చట్టాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చకపోవడం వల్లనే రిజర్వేషన్ల ప్రక్రియ నిలిచిపోయింది. బీసీ చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ఉన్న మోడీ ప్రభుత్వం బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోంది. ఇది బీసీల హక్కులపై మోసం అన్నారు. తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడమే శాశ్వత పరిష్కారం న్యాయ నిపుణులు, రాజ్యాంగ నిపుణులు అందరూ స్పష్టంగా చెబుతున్నారు , బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చితేనే శాశ్వత రక్షణ లభిస్తుంది. అయితే, తెలంగాణ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమవుతోంది. ఒకసారి ఆర్డినెన్స్ అంటూ, మరొకసారి జీవో అంటూ కాలయాపన చేస్తూ బీసీల ఆశలపై నీళ్లు పోస్తోంది. ఈ పరిస్థితిని అగ్రకులాలు న్యాయస్థానాల ద్వారా ఉపయోగించుకునే ప్రమాదం ఉంది, అని హెచ్చరించారు. బీసీలు ఐక్యంగా ఉద్యమించాలి. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, జేఏసీలు ఒకే వేదికపైకి వచ్చి కేంద్ర ప్రభుత్వం బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా బలమైన ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలి. ఈ మోకా కోల్పోతే బీసీల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. రాజకీయాలకు అతీతంగా బీసీలు ఎక్కడికక్కడ జేఏసీలుగా ఏర్పడి తమ హక్కుల కోసం పోరాడాలి. బీసీ హక్కుల సాధన సమితి ఈ దిశగా చొరవ తీసుకుంటోంది,అని కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ కడియాల క్రాంతి కుమార్, నాయకులు కోలా లింగయ్య, మామిళ్ల పెద్ద ఐలయ్య, జి. రమేష్, బోడిగే నారాయణస్వామి, కే. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌రావుకు బీఆర్ఎస్ నాయకుల శ్రద్ధాంజలి



**వరంగల్, అక్టోబర్ 10 (నినాదం):** వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ , మాజీ సొసైటీ చైర్మన్ మండవ లక్ష్మణ్ రావు (78) అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా నర్సంపేటలోని వారి స్వ గృహంనందు లక్ష్మణ్ రావు పార్థివ దేహం పై బీఆర్ ఎస్ నాయకులు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య , బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్ , ఎస్.కె మౌలానా యాకూబ్ అలీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణమాసంలో చిరుధాన్యాలపై అవగాహన



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 10(నినాదం):**మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించి,చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ద్వారా లభించే పోషకాలు,ప్రయోజనాల గురించి పోషణ మాసం కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చిరుధాన్యాల ప్రదర్శన నిర్వహించారు.తక్కువ ఖర్చుతో చిరుధాన్యాలు లభిస్తాయని మహిళలకు అవగాహన కల్పిస్తూ తల్లిబిడ్డలకు వాటిలో లభించే పోషకాల గురించి సోదాహరంగా వివరించారు.చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలోనే అక్షరాభ్యాసం చేయించడం జరిగింది.ఈ పోషణమాసం కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి,శ్రీలత, కాంతమ్మ,కోటేశ్వరి, స్వరూప, జ్యోతి,ఉమా, ఆశా వర్కర్ రేణుక, స్కూల్ హెడ్మాస్టర్ విశ్వనాథం,టీచర్ లింగయ్య, ఆయమ్మలు రుక్కమ్మ,జ్యోతి, విజయలక్ష్మి, గర్భిణి, బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ ముగింపు



**మిర్యాలగూడ, అక్టోబర్ 10(నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ పై మూడు రోజుల గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ ముగింపులో కోర్సు డైరెక్టర్, మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలు, కోర్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు ఎఐ కృత్రిమ మేధస్సు, పైథాన్, ఆడినో, యునో కోడింగ్ ఆధారిత విద్యను అందించడం కోసం ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులకు విద్యాబోధనలో ఎంతగాను ఉపయోగపడుతుందన్నారు. పూర్వం పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అప్పటి గురువులు పండ్లు, కాయగూరలు, జంతువులు, పక్షుల గురించి పాఠాలు చెప్పేప్పుడు పండ్లు, కాయగూరలను తెప్పించి వారికి చూపించేవారు. కూడికలు, తీసివేతలు చెప్పేప్పుడు గోలీలు, రాళ్లను తీసుకుని వివరించేవారు. అలా చెబితే పిల్లల మనసుకు హత్తుకుంటుందన్న అంచనాతో అప్పట్లో బోధన కొనసాగేది పుస్తకాలు వచ్చాక ఉపాధ్యాయులు విద్యార్థులకు బాగా వివరిస్తున్నా కొంతమంది పిల్లలు అర్థం చేసుకోలేకపోతున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు చదవడమే రావడం లేదన్నారు. వీటన్నింటి పరిగణలోకి తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. ప్రస్తుతం పిల్లల్లో డిజిటల్ పాఠాలు చూడటం, వినడంపై విద్యార్థులు చాల ఆసక్తి చూపించారు. శిక్షణలో రిసోర్స్ పర్సన్‌లు వై. మాధవి, డి.ఉమారాణి, పి. జ్యోతి, సువర్ణ గారలు వ్యవహరించారు. కార్యక్రమంలో గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కృష్ణకాంత్ నాయక్, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, తావూరియా, ఉపేందర్, ప్రశాంతి, సంతోష్, స్పందన, శ్రీనివాస్ రెడ్డి, పండిత్రెడ్డి, రాంరెడ్డి, సునంద, పార్వతి, నాగ లత,పద్మ, వెంకట మహేశ్వర్, శేఖర్ రెడ్డి,పుష్ప పాల్గొన్నారు.

## ఐపీఎస్ విద్యార్థులకు బంగారు పథకాలు

-అభినందించిన ఐపీఎస్ అధినేతలు కృష్ణప్రియ సంజీవ్‌కుమార్




సుల్తానాబాద్, అక్టోబర్ 10(నినాదం): జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీ లలో ఇండియన్ పబ్లి క్ స్కూల్ విద్యార్థులు బంగారు పథకాలు సాధిం చినట్లు ఐపీఎస్ అధినేతలు కృష్ణప్రియ సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 14 సం, బాలుర వి భాగంలో ఎం. సుప్రీత్ 100, 200 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే జి. హర్షవర్ధన్ 600 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యాయామఉపాధ్యాయులు బొల్లి సత్యనారాయ ణ,శివ, సతీష్, మమత తదితరులు పాల్గొన్నారు.

## బీ ఫామ్‌లు నేనే ఇస్తా... పదవులకంటే ప్రజలే ముఖ్యం

-మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



జమ్మికుంట, అక్టోబర్ 10 (నినాదం): ఎన్నికల హామీ ఇచ్చే ముందు ఆలోచించి హామీలు ఇవ్వాలని, రాజ్యాంగ సవరణ చేసే హక్కు పార్లమెంట్ లకు ఉంటుందని ,రాష్ట్ర ప్రభుత్వాలకు కాదని ఈ విషయం తెలిసి కూడా ప్రజలను మోసం చేయాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్ ల విషయంలో అభాసు పాలైందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ పట్టణం లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఈటల తెలంగాణ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.కాంగ్రెస్ పార్టీ ఒక జాతీయ పార్టీ అని ఆ పార్టీ కి అన్ని అవగాహన ఉండి ప్రజలను మోసం చేయాలని చూసిందని ఈ జి ఓ నిలువదని మొదటి నుండి రాజ్యాంగ నిపుణులు చెపుతున్న వినకుండా జి ఓ తెచ్చిందని ఇప్పటికైన ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి తెలిసి అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారం లో కి వచ్చి కనీసం సర్పంచ్ లకు పాత బకాయిలు , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ జీతాలు ఇవ్వలేని పరిస్థితి లో ఉందని స్థానిక ఎన్నికల లోపు పెండింగ్ బిల్లులు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గత ఇరవై ఐదు సంవత్సరాల నుండి తన వెన్నంటే ఉన్న నాయకులకు బిజెపి తరుపున బి ఫార్మ్ లు ఇచ్చి గెలిపించుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. పదవుల కంటే కూడా ప్రజలే ముఖ్యమని తాను ఎక్కడ ఉన్నా హుజూరాబాద్ నియోజకవర్గ తనకు పుట్టిన ఇల్లు లాంటిదని అలాంటి ఇంటిని ఇక్కడి ప్రజలను ఎప్పటికీ మరువబోనని ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే ప్రజల కోసం పోరాటం చేసిన వ్యక్తిని అలాంటిది నా నియోజకవర్గంలో బి ఫామ్ లు ఇచ్చి వారి తరఫున ప్రచారం చేయడమే కాకుండా గెలిపించుకునే బాధ్యత సైతం తనపై ఉందని కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మహిళ నేత రమారెడ్డి నాయకులు రాచపల్లి వెంకటేష్ పసునూటి శివ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్

-జిల్లా యువజన క్రీడా అధికారి ఏ సురేష్

-ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు



సుల్తానాబాద్, అక్టోబర్ 10 (నినాదం): సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ నిర్వహించడం దేశంలోని పెద్దపల్లి జిల్లా యువజన క్రీడాధికారి ఏ. సురేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదా నంలో నిర్వహి స్తున్న ఖేలో ఇండి యా ఖో ఖో సెంటర్లో 4 సిసి కెమెరా లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ సురేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఖేలో ఇండియా సెం టర్లు నడుస్తున్న సందర్భంగా సుల్తానాబాద్ లో సిసి కెమెరాలు ఏర్పాటుచేశారని చెప్పారు. ఈ కా ర్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఎం రవీందర్, ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ కోచ్ , మాజీ భార త ఖో ఖో జట్టు క్రీడాకారుడు గెల్లు మధుకర్ యా దవ్, పి ఈ టి తమ్మనవేణి కుమార్ తో పాటు క్రీడా కారులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

-సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



సుల్తానాబాద్, అక్టోబర్ 10(నినాదం): కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు స్పష్టం చేశారు. కార్మికుల శ్రేయస్సుకోసం జిల్లాలో మహాసభలను నిర్వహిస్తున్నామని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పూసాల పెద్దమ్మ ఆలయం వద్ద రైస్ మిల్ ఆపరేటర్ యూనియన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, నవంబర్ 15,16 తేదీల్లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి జిల్లా సిఐటియు 4వ మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల్లో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి కార్యా చరణ రూపొందించడం జరుగు తుందని ఆయన అన్నారు. సిఐటియుమహాసభల జయప్రద దానికి అన్ని రంగాల కార్మికులు, ఉద్యో గులు, ప్రజలు సహాయ సహకారాల అందించాల ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, బండారి స్వామి, భూసారపు ఓదెలు, కొల్లూరి రవి, రవీందర్, కళ్లేపల్లి ప్రసాద్, రాజు,వలస రాజమౌళి, రాములు,అజీజ్, శంకరయ్య,సంతోష్,భరత్, లిం గమూర్తి, నయీమ్, సుధాకర్ రావు, లింగన్న, సం జీవ్, శీను, ఓదెలు,రాజు,రమేష్,బాలు,కనకయ్య, శ్రీధర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



మంథని టౌన్ అక్టోబర్ 10 (నినాదం): మంథని పట్టణంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవన నిర్మాణం కోసం రూ: 20 లక్షలు మంజూరు చేయించి నం దుకు గాను శుక్రవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంథని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి రాయమల్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మంథని నియోజకవర్గంలో కుల సంఘాలకు ప్రతి ఒక్క సంఘానికి కాంగ్రెస్ పార్టీ తరపున మంత్రి శ్రీధర్ బాబు ఆలోచన విధానంతో ప్రతి ఒక్క కులానికి ప్రతి ఒక్క సంఘానికి భవన నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయించడం హర్షించదగ్గ విషయమని వారు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఏ అభివృద్ధి విషయంలోనైనా అణగారిన వర్గాలను ఆదుకున్న ఘనత మంత్రి శ్రీధర్ బాబుకే దక్కుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు మంథని రామచందర్ ,విష్ణు భక్తుల రఘు,భాను ,మంథని సతీష్, లక్ష్మణ్ ,సది, సాగర్, కిషన్, సదాశివ్ పాల్గొన్నారు.

## రాజన్న ప్రసాదంపై అపోహలు వద్దు : ఈవో రమాదేవి



వేములవాడ, అక్టోబర్ 10 (నినాదం) : రాజన్న ప్రసాదం పై అపోహలు వద్దని ఆలయ ఈవో రమాదేవి స్పష్టం చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు రాజన్నను దర్శించుకున్న అనంతరం పులిహోర, లడ్డూ ప్రసాదం స్వామివారి నైవేద్యంగా స్వీకరిస్తారు. రాజన్న లడ్డూ ప్రసాదం దుర్వాసన వస్తోందంటూ కొంతమంది ఆరోపణలు వ్యక్తం చేయడంతో ఈవో రమాదేవి ఇట్టి విషయంపై స్పందించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ నిత్యం రాజన్న దర్శనార్థం వేలాది మంది భక్తులు వస్తుంటారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నెల లడ్డూ ప్రసాదం తయారీలో పూర్తి నాణ్యత పాటిస్తామని, రాజన్న లడ్డూ ప్రసాదం తనిఖీలో భాగంగా ఫుడ్ సేఫ్టీ అధికారులకు తనిఖీలు చేపట్టాలని తెలపడం జరిగిందన్నారు. ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రసాదాల తయారీ విభాగాన్ని కూల్చివేయడంతో తాత్కాలికంగా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. పూర్తి నాణ్యతతో ప్రసాదం తయారు చేయించి భక్తులకు అందేలా చూస్తున్నామన్నారు.

## పెన్షన్ ఆశతో బంగారం పోగొట్టుకున్న మహిళ



ధర్మారం అక్టోబర్ 10 నినాదం : మండల కేంద్రానికి చెందిన బుధారపు శంకరమ్మ ఈరోజు కూరగాయలు తేవడానికి వెళ్తుండగా మల్లిఖార్జున మొబైల్ షాప్ దగ్గర ఒక గుర్తు తెలియని వ్యక్తి ఆమెని పరిచయం చేసుకొని నేను మీ గ్రామా కార్యదర్శి అని చెప్పి నీకు పెన్షన్ డబ్బులు వస్తున్నాయా అని, నా వెంట వస్తే నీకు డబ్బులు ఇస్తాను అని చెప్పగా ఆ మాటలు నమ్మి శంకరమ్మ అతని వెంట వెళ్ళగా ఆమెను గాయత్రి బ్యాంక్ ఎదురుగా గల్లి లోకి తీసుకు వెళ్లి ఒక బెంచి పైన కూర్చోబెట్టి నీ మెడలో గల బంగారు గొలుసు తీసి ఇస్తే దాని ఫోటో బ్యాంకు అధికారికి పంపి నీకు పెన్షన్ వచ్చేలా చేస్తాను అని చెప్పగా ఆమె తన మెడలోని రెండు తులాల బంగారు గొలుసు తీసి అతనికి ఇవ్వగా అతను బంగారు గొలుసు తీసుకొని, పరారయ్యాడని బుధారపు శంకరమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ బిజెపి పార్టీలు




నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 10 ( నినాదం) : కాంగ్రెస్,బిజెపి పార్టీలు రాజకీయ నాటకాలతో బీసీల రిజర్వేషన్లకు అన్యాయం చేస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించకుండా, కేవలం జీవో-9 ద్వారా ఎన్నికలు నిర్వహించడానికి ప్రయత్నం చేయడం బిసి వర్గాలను మోసం చేయడమే అని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోని బిజెపి పార్టీ ఇద్దరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆడిన నాటకాల పరిమళమే నేడు బీసీలకు జరిగిన అన్యాయమని ధ్వజమెత్తారు. ఈ అప్రజాస్వామిక చట్ట విరుద్ధమైన చర్యలపై హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశంపై పూర్తి చట్టబద్ధత కల్పించి పారదర్శక ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో నాయకులు శ్రీనివాస్, వినోద్ కుమార్, అబ్దుల్ సాదిక్, తదితరులు ఉన్నారు.

## జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం




నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 10 ( నినాదం) : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై దాడి అంటే రాజ్యాంగం మీద దాడి చేసినట్టేనని ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ గందమల్ల నాగభూషణ్ అన్నారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజే మీద జరిగిన దాడి వెనుక ఉన్న ఎంతటి శక్తులనైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని మండిపడ్డారు.సీజే పై దాడిని ఖండిస్తూ.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈనెల 13న జిల్లా కలెక్టరేట్ వద్ద ,17న అన్ని మండల కేంద్రాల్లో నిరసన చేపడతామన్నారు. 22న హైదరాబాద్ లో పెద్ద ఎత్తున భారీ నిరసన ర్యాలీ, ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్నీ మండలాల నుంచి పెద్ద ఎత్తున కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పి జాతీయ నాయకులు నందకుమార్, ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి మురళీకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బొబ్బలి శ్రీనివాస్, నాయకులు శనిగారపు రవి , రాజు, శంకర్, లక్ష్మణ్ ,అరుణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు స్టేతో బీసీలకు తీరని అన్యాయం

14 న రాష్ట్ర బంద్‌కు మద్దతు ప్రకటించిన జాతీయ బీసీ సంఘం కోఆర్డినేటర్

ఆకుల స్వామి వివేక్ పటేల్




పెద్దపల్లి ప్రతినిధి.అక్టోబర్ 10 (నినాదం): బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే విధించటంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని జాతీయ బీసీ సంఘం కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిలపక్ష రాజకీయ పార్టీలో ప్రజాసంఘాలు,ఉద్యమ సంస్థలు,కుల సంఘాల నాయకులతో హైద్రాబాద్‌లో జరిగిన టువంటి కార్యక్రమంలో ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యం లో ఈనెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వటం జరిగిందని,దానికి తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. బలహీనవర్గాల అభివృద్ధి, ఆత్మగౌరవం,రాజ్యాధికారం కోసం పోరాడుతున్నటువంటి సంఘాలన్నీ ఏకతాటి మీదికి వచ్చి ఈబంద్‌కు పిలుపునిచ్చాయ న్నారు.బీసీల ఐక్యతను చాటుతూ బంద్ ద్వారా బీసీల సత్తా ఏంటో ప్రభుత్వానికి చాటాల న్నారు. బీసీలంటే ప్రభుత్వానికి చులకనగా ఉందా? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు ఇవ్వరు. లేకలేక సర్పంచ్, ఎంపీటీసీలుగా అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదన్నారు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో బంద్ ద్వారా చూపిస్తామన్నారు. ఒక చేతితో రిజర్వేషన్లు ఇచ్చి, మరో చేతితో రెడ్డి సంఘాలతో కేసులు వేయించి ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను కోర్టుల ద్వారా అడ్డుకోవాడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. న్యాయమైనటువంటి బీసీల 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నోమురి శ్రీధర్‌రావు, రాష్ట్ర నాయకులు కోమటిపల్లి రాజేందర్‌నేత,బీసీ ఐక్య సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు బూర్ల ధనుంజయ నేత,అమీర్‌శెట్టి సంజీవ్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.


## నిరుపేద వృద్ధులకు ఆహారపదార్థాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ



మంథని టౌన్ అక్టోబర్ 10 (నినాదం): గోదావరి అర్బన్ క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ ధనంజయ్ తంబేకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంథని గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ నాగుల రమేష్ ఆధ్వర్యంలో మంథని లో నిరుపేద వృద్ధులకు ఆహారపదార్థాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రమేష్ మాట్లాడుతూ తమ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ ధనంజయ్ తంబేకర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది గోదావరి అర్బన్ (లీగల్ అడ్వైసర్ ) బోట్ల ఆంజనేయులు, గోదావరి అర్బన్ బ్యాంక్ సిబ్బంది లక్కాకుల శంకర్, కె.శిరీష , కె గణేష్ , కె సాయిరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరి అర్బన్ బ్యాంక్ సిబ్బందిని అభినందిం చారు.

## ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వ పాలన

-మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్



నిర్మల్ ప్రతినిధి, (బాసర)అక్టోబర్ 10( నినాదం ): రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పాలన ను కొనసాగిస్తున్నదని ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ అన్నారు. భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాసర మండలం టాక్లి గ్రామం మాజీ సర్పంచ్ సాయినాథ్, అనుచరులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఏమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పాటిల్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని పేర్కొన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, బాసర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మమ్మాయి రమేష్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లకు ఆలస్యం ఎందుకో



నిర్మల్ ప్రతినిధి (ముధోల్) అక్టోబర్ 10: (నినాదం) : ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన సోయా పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం ఎందుకని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు అన్నారు. మండల కేంద్రమైన ముధోల్లోని తహసీల్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీలతకు ప్రభుత్వపరంగా సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు అయ్యే విధంగా చూడాలని విన్నవించారు. అనంతరం కిసాన్ సంఘ్ నాయకులు-రైతులు మాట్లాడుతూ భైంసా డివిజన్ పరిధిలో సోయా పంట అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తారని పేర్కొన్నారు. రైతులు సోయా పంట పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. గతంలో సైతం అక్టోబర్ మొదటి వారంలోనే సోయా పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించడం జరిగిందని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సోయా పంట దెబ్బతినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని వెల్లడించారు. ఇప్పటికే పంట నష్టంతో ఇబ్బందులకు గురవుతున్న సోయా రైతులకు కొనుగోలు కేంద్రాలు లేక ఉన్న కాస్త పంట అమ్ముకోవడానికి నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో ప్రైవేట్ వ్యాపారస్తులు క్వింటాలు సోయా కు రూ.4000-4200ల మధ్య ధర చెల్లిస్తున్నారని అన్నారు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే అవకాశం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వపరంగా సోయా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే మద్దతు ధర లభించి కొంతవరకైనా తమకు ఊరట లభిస్తుందని రైతులు పేర్కొన్నారు. అధికారులు- ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం, కనీసం సోయ కొనుగోలు కేంద్రం ఎప్పుడు ఏర్పాటు చేసేది ప్రకటించకపోవడం రైతులందరిని విస్మయానికి గురి చేస్తుందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రైతులు ఐక్యంగా త్వరలోనే కార్యాచరణకు సిద్ధం అవుతామని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లకు రెడ్డిలే అడ్డు..?

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు

కందుల సదాశివ్




పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 10 (నినాదం): బీసీలకు విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు జనాభా లెక్కల ప్రకారం దక్కాలిసిన రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుపుడుతున్నది రెడ్డిలేనని బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆరోపించారు.శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు పై స్టే వచ్చేలా రెడ్డి సంఘం నాయకులు బీసీలకు వ్యతిరేకంగా కోర్ట్ కేసులు వేశారన్నారు.హైకోర్టు లో కేసులు వేసిన రెడ్డి నాయకులకు డబ్బులు పంపింది, ఈ కేసుల వెనుక ఉన్నది రెడ్డి రాజకీయ నాయకులేనన్నారు. అందుకే రెడ్డి కులం నాయకులు కనీసం బీసీల తరపున సానుభూతిని ప్రకటించలేదని విమర్శించారు. అందుకే ఇకనుంచి ఎన్నికలలో పోటీ చేసే రెడ్డి రాజకీయ నాయకులకు బీసీలను ఓట్లు అడిగే హక్కు లేదని, బీసీలం అందరం కలిసి రెడ్లకు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా కమిటీ నుంచి బీసీ అన్నదమ్ములకు,అక్క చెల్లెళ్లకు చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాం, అగ్ర కులాల్లో ,ఉన్న బ్రాహ్మణులు, వైశ్యులు,వెలమలు,కమ్మలు,ఇతర అగ్ర కులాలు ఎవ్వరు, బీసీలపై వెయ్యని కేసులు రెడ్లే ఎందుకు వేశారో ఆలోచించాలన్నారు.కేవలం ఒక్క సామాజికవర్గంకి చెందిన వారు చేసే కుట్రలను బీసీలందరం గుర్తించి ఎన్నిక ఏదైనా బీసీలు రెడ్లకు ఓటు వేయకుండా బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ నాయకులు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గారికి 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును అమోదింపచేసేందుకు ఒక్కసారి కూడా ప్రయత్నించలేదని,పైగా కొంతమంది ఆ పార్టీ కి చెందిన రెడ్డి నాయకులు బీసీలకు వ్యతిరేకంగా తెరచాటుగా పని చేసారని విమర్శించారు.బీసీ ద్రోహుల పేర్లు త్వరలోనే బహిరంగంగా ప్రకటించి వారిని సామాజికంగా బహిష్కరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చర్లపల్లి సురేష్ గౌడ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్,పెద్దపల్లి మండల అధ్యక్షుడు సింగారపు రవికుమార్ యాదవ్,ఓదెల మండల అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి ఫోటోలు సోషల్ మీడియాలో పెడతానని బెదిరింపులు

వేములవాడ, అక్టోబర్ 10 (నినాదం) : యువతి వ్యక్తిగత ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తానంటూ బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సిఐ కథనం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామం చెందిన వేణు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు నుండి ఓ యువతి వ్యక్తిగత ఫోటోలను తీసుకున్నాడు. సదరు యువతికి ఇన్ స్టాగ్రామ్ లో ఒక ఫేక్ ఐడి ని క్రియేట్ చేసి నిందితుడు మెసేజ్ చేస్తూ రూ 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వనిచో నీ వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరించాడు. దీంతో యువతి షీ టీం పోలీసులను సంప్రదించింది. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా శుక్రవారం వేణును పట్టుకొని రిమాండ్ కు తరలించారు.

## మహా శక్తి దేవాలయంలో సంకష్ట చతుర్దశి వేడుకలు

-వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, అక్టోబర్ 10(నినాదం): కరీంనగర్ పట్టణం లోని మహిమాన్విత భవ్య, దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శుక్రవారం రోజున సంకష్టి చతుర్దశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. సంకష్ట చతుర్దశి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ , గణపతి హెూమ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. ఆయా ప్రత్యేక పూజ, గణపతి హెూమ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాసర ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక

నిర్మల్ ప్రతినిధి,(బాసర)అక్టోబర్ 10 (నినాదం): నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో శుక్రవారం బాసర నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో బాసర నూతన కార్యవర్గ సమావేశం స్థానిక ఆర్యవైశ్య సత్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. నిర్మల్ జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు సభ్యులైన అధ్యక్షులు కొండూరు రవీందర్ ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య, సంయుక్త కార్యదర్శి సట్ల హన్మండ్లు , సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్‌ఆధ్వర్యంలో, బాసర ఆర్యవైశ్య సత్రంలో నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా విలేకరుల హక్కులు,నైతిక విలువలు, బాధ్యతలపై సమీక్షా పై చర్చించారు. జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు సభ్యుల సమావేశంలో ప్రధానంగా బాసరలో కొన్ని ఏళ్లుగా పాత్రికే రంగంలో విధులు నిర్వహిస్తున్న, విలేకరులకు ఇండ్ల స్థలాలు,బాసర నూతన ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటుకు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం బాసర నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా అందరి సమక్షంలో ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షు లుగా ఎండల సంతోష్ రావు, అధ్యక్షు లుగా నర్సూరి భీంరావు, ఉపాధ్యక్షులుగా అంతగిరి మాధవ్, ప్రధాన కార్యదర్శిగా అబ్బువార్ గౌతమ్, కోశాధికారిగా బం డారి ఆనంద్ సలహాదారులుగా సంఘంవార్ హనుమంతరావు, సలహాదా రులు నర్సూరి ధర్మారావు లు ఎన్నుకో బడ్డారు. సభ్యులుగా బలగం రాములు, కోదటి సుధాకర్ రావు, దావు సంతోష్, జాదవ్ సంజీవ్, జాదోళ్ల ప్రకాష్, పసుపోల్లా నాగేష్, బల్గం పవన్ కుమార్, పింప్లే రామేశ్వర్ లు పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు.

# ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా..?

**ఎన్ని రోజులు కళ్లులేని వారిలా నటిస్తారు..?**

**ఇకనైనా మేల్కొని మరమ్మత్తులు చేపించాలి**

**ప్రమాదాలు జరక్కముందే ముర్రేడువాగు బ్రిడ్జిపై గుంతలు పూడ్చాలి**

**బీఆర్ఎస్ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ**

**బ్రిడ్జిపై గుంతలు పూడ్చాలని ప్లకార్డుతో నిరసన**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్10(నినాదం):** ప్రాణాలు పోయేదాకా అధికారులు పట్టించుకునే పరిస్థితిలో లేరని, ఇలా ఎన్ని రోజులు కళ్లు లేనివారిలా నటిస్తారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ఇకనైనా నిద్రమత్తు వీడి ముర్రేడు వాగు బ్రిడ్జిపై గుంతలు పూడ్చాలని టిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల ఆర్గనైజర్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ కోరారు. లక్ష్మిదేవిపల్లి నుండి కొత్తగూడెం వచ్చే ప్రధాన జాతీయ రహదారిలో గోధుమ వాగు బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని రోడ్డుపై బైటాయించి ప్లకార్డుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ.. ఎన్ని రోజులుగా గుంతలు పడి అటు వాహనదారులు ఇటు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా కనీసం స్థానిక ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. ఈ రోడ్డు గుంతల్లో పడి అనేక మందికి గాయాలపాలైన ఘట నలు ఉన్నాయని, అయినా అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ప్రాణాలు పోయేదాకా అధికారులు స్పందించరా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంగతి దేవుడెరుగు కనీసం గుంతలు పూడ్చే గతిలేదని విమర్శించారు. ప్రజల ప్రాణాలు పోకముందే అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని, లేనిపక్షంలో ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# వర్షాలకు దెబ్బ తిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్10 (నినాదం) :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెగిపోయిన హాలియా మండలం, పేరూరు వంతెన తాత్కాలిక పునరుద్ధరణకు అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డితో కలిసి పేరూరు గ్రామ శివారులో తెగిపోయిన వంతెనను పరిశీలించారు ఇంజనీరింగ్ అధికారులు, గ్రామస్తులతో వివరాలను అడిగి తెలుసుకున్న తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ వంతెన తెగిపోవడం వల్ల ప్రజల రవాణాకు,రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే తాత్కాలిక చర్యలు చేపట్టాలని,ఇందులో భాగంగా పేరూరు వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు అంచనాలు రూపొందించాలని, అలాగే శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.కాగా 40 సంవత్సరాల కు పూర్వం నిర్మించిన ఈ వెస్టడ్ కాజ్ వే పై అటువైపు నుండి మదారి గూడెం, ఇటువైపు పేరూరు గ్రామాలను కలుపుతుంది .అయితే చుట్టుపక్కల ఉన్న ఏడేనిమిది గ్రామాల ప్రజలు కూడా ఈ వంతెన తెగిపోవడం కారణంగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా ,ఆమె స్థానిక శాసనసభ్యులతో కలిసి వంతెనను పరిశీలించి తక్షణ చర్యలకు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హాలి యా తహసిల్దార్ కార్యాలయంలో ఇదే విషయంపై మరోసారి శాసన సభ్యులతో కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాత్కాలిక వంతెనకు తక్షణ చర్యలు చేపట్టాలని శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్,డి ఈ సతీష్,ఏ ఈ సాయి రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి,తహసిల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి



**కరీంనగర్, అక్టోబర్ 10 (నినాదం) :** గంగాధర మండలం లోని మధురానగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ పై అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిం చారు. పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుం టున్నట్టు ఫిర్యాదు రావడంతో.. ఏసీబీ బృందం కార్యదర్శి పై దాడి చేసింది. వివరాల్లోకి వెళితే. మధురానగర్ గ్రామ పంచాయతీ సంబందించిన ఒక వ్యకి దగ్గర ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం 10వేలు లంచం డబ్బులు డిమాండ్ చేసి నట్లు సమాచారం. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు తెలియజేయగా, వారు ముందస్తు ప్రణాళికతో ట్రాప్ చేసి కార్యదర్శిని లంచం స్వీకరిస్తున్న సమయంలో పట్టుకు న్నారు. కార్యదర్శి ని అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు.. లంచం తీసుకున్న మొత్తం, సంబంధిత పత్రాలు, రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు**

**వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్10 (నినాదం):** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి.లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ చేసి 100 శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులు పరిశీలిస్తే రెండవ ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకున్నట్లు తేలిందని, దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు.గతసంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి, రెండు ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన కేసులు పరిశీలించి రిపోర్టు అందించాలని, దీనికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని సూచించారు.గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని, ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల లో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల పై నిఘా పెట్టాలని, ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు.జిల్లాలో అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ను ఫాలో అప్ చేస్తూ ఉచితంగా ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి.పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు నేడు తగ్గాయని, దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు.పారిశుధ్య సమస్యల వల్ల కేసులు అధికంగా నమోదవుతున్న గ్రామాల జాబితా అందించాలని అన్నారు. టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని, డయాగ్నోస్టిక్ హబ్ నిర్వహణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని, ప్రతి రోజూ పూర్తి సామర్థ్యంతో టీ-హబ్ పని చేయాలని అన్నారు. పి.హెచ్.సి. పరిధిలో సికిల్ సెల్ అనీమియా క్యారియర్స్ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.కళావతి బాయి, వివిధ ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సహ చట్టం ద్వారా సమాచారం అందించాలే

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "సమాచార హక్కు చట్టం 2005" వారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే స్వచ్ఛందంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తానని, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తారని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్డిసి రమేష్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


NINADAM CINEMA

# ఓటిటిలోకి కిష్కింధపురి




బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి' కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందింది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జీ5 వేదికగా అక్టోబర్ 17 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దీని ఓటీటీపై కొన్ని రోజులుగా ఎన్నో తేదీలు సోషల్ మీడియాలో షేర్ అయ్యాయి. ఇప్పుడు జీ5 ఈ తేదీని అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 17 సాయంత్రం 6 నుంచి ఈ సినిమా ఓటీటీలోకి అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది. అలాగే అక్టోబర్ 19 సాయంత్రం జీ టీవీలో దీన్ని ప్రదర్శించనున్నట్లు తెలిపింది. రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునేవాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్కి వెళతారు. 1989లోనే పాడుబడిన స్టేషన్ అది. సువర్ణమాయలోకి అడుగుపెట్టిన 11 మందిలో ఎవరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. మరి ఆ చిన్నారిని రక్షించాడా? మిగిలినవాళ్ల పరిస్థితి ఏమిటి? అసలు ఆ వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలా మారింది? సువర్ణమాయ స్టేషన్తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లిన వాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ.

## 500 కోట్ల క్లబ్‌లో కాంతారా




రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మరో ఘనతను సొంతం చేసుకుంది. విడుదలైన 9 రోజుల్లోనే రూ.500 కోట్ల క్లబ్‌లో స్థానం సొంతం చేసుకుంది. ఇప్పటి వరకూ ప్రపంచవ్యాప్తంగా సాధించిన వసూళ్లను తెలుపుతూ నిర్మాణ సంస్థ తాజాగా పోస్టర్ విడుదల చేసింది. వరల్డ్ వైడ్‌గా రూ.509 కోట్లు సాధించినట్లు తెలిపింది. ఇప్పటికే పలు సినిమాల రికార్డులు తిరగరాసిన 'కాంతార 1'.. ఇప్పుడు 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన రెండో సినిమాగా నిలిచింది. త్వరలోనే మొదటి స్థానంలోకి వెళ్లే అవకాశం ఉందని అభి మానులు భావిస్తున్నారు. ఈ ఏడా దిలో విడుదలైన 'ఛావా' రూ.600 కోట్లతో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల వరుసలో టాప్‌లో ఉంది. 'కాంతార 1' థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. దీంతో ఈ రికార్డును మరి కొన్ని రోజుల్లోనే బీట్ చేసి టాప్‌వన్‌లో నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సిని మా విజయం సాధించడంతో రిషబ్ వరుస ఇంటర్వ్యూలతో దీన్ని ఆదరిం చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇండస్ట్రీలో ఎంతోమంది టాలెంటెడ్ దర్శకులు ఉన్నారు. వారందరితో పోలిస్తే నేను చిన్న పిల్లాడిని. కానీ, వాళ్లందరూ కాంతారపై ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఈ విజయం నా బాధ్యతను రెట్టింపు చేసిందని చెప్పారు.

## రాజాసాబ్‌లో మాస్ లుక్‌లో ప్రభాస్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించే సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న సంగతి తెలిసిందే. కల్కి సూపర్ హిట్ తర్వాత చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు మన డార్లింగ్. కాగా ఈ మూవీ లిస్ట్ లో రాజసాబ్ మూవీ పై భారీ అంచనాలు ఉన్నాయి. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త లుక్ లో కనిపించనున్నారు. ఇప్పటికే చిత్ర బృందం కొన్ని పోస్టర్లు, గ్లింప్స్ విడుదల చేసి ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ప్రభాస్ కి సంబంధించిన ఓ కొత్త వీడియో ట్రెండింగ్ అవుతుంది. ఇందులో ప్రభాస్ మాస్ లుక్ లో తలపాగ.. రంగు రంగుల డ్రెస్సింగ్ తో స్టెప్ లేస్తు కనిపించారు. ప్రజంట్ ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది

# జక్కన్న పుట్టిన రోజు

**మరో అద్భుతం త్వరలోనే అంటూ మహేశ్ విషెస్**



టాలీవుడ్‌కు ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన దర్శకుడు.. ఆర్ఆర్ఆర్‌తో తెలుగు చలనచిత్ర పరిశ్రమను అంతర్జాతీయంగా అందలం ఎక్కించిన దర్శక ధీరుడు రాజమౌళి. అక్టోబర్10న జక్కన్న పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతు న్నాయి. అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఒక స్పెషల్ ఫొటోతో విషెస్ చెప్పారు. రాజమౌళితో దిగిన ఫొటో పంచుకున్న మహేశ్.. 'ఇండస్ట్రీలో ఉన్న ఒకేఒక్క దర్శకధీరుడు రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు తెరకెక్కించేవన్నీ అద్భుతాలే. మీ నుంచి మరో అద్భుతం త్వరలోనే రానుంది' అని రాసుకొచ్చారు. అందులో మహేశ్ ఎస్ఆర్ఎంబి29 లుక్‌లో ఉండడంతో ఈ ఫొటో వైరల్ అవుతోంది. ప్రస్తుతం మహేశ్ - రాజమౌళిల కాంబినేషన్‌లో ఈ మూవీ తెరకెక్కుతోంది. భారీస్థాయిలో రానున్న ఈ ప్రాజెక్ట్‌కు 'వారణాసి' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నవంబర్ 16న దీన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం. ఇందులో మహేశ్ సరసన ప్రియాంకచోప్రా కథనాయికగా నటించనున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు.

## వర్కింగ్ అవర్స్ కారణంగా

# భారీ ప్రాజెక్ట్‌లకు దూరం

**దీపికపై ఆరోపణల నేపథ్యంలో సంచలన కామెంట్స్**




కల్కి 2 నుంచి ఔట్ అయ్యాక దీపికా పదుకొణె ఏదో విషయంలో ఈ మధ్య వార్తల్లో ఉంటున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారని అగ్ర కథానాయిక దీపికా పదుకొణె అన్నారు. వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె భారీ ప్రాజెక్ట్‌ల నుంచి వైదొలిగారని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై ఎట్టకేలకు తాజాగా ఆమె స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒక ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బందిపెట్టే వాటిని అంగీకరించను. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది సూపర్‌స్టార్‌లు, అగ్ర హీరోలు ఎన్నోఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేం రహస్యం కాదు. కానీ, ఇన్నేళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే మొత్తం విషయం తప్పుదోవ పడుతుంది. అందుకే వాళ్ల పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ, చాలామంది హీరోలు 8 గంటలే పని చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు.. వారిలో చాలామంది సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే షూటింగ్‌లలో పాల్గొంటారు. వారాంతాల్లో పని చేయరని తెలిపారు. న్యాయంగా పోరాటం చేస్తున్న కారణంగా మీరు ఇబ్బందిపడ్డారా అని అడిగిన ప్రశ్నకు దీపిక స్పందించారు. నేను దీన్ని చాలాసార్లు ఎదుర్కొన్నాను. ఇది కొత్తేం కాదు. దీన్ని ఎలా వెల్లడించాలో కూడా నాకు తెలియడం లేదు. ఎన్నో పోరాటాలను నిశ్శబ్దంగా ఎదుర్కొన్నాను. కానీ, కొన్ని కారణాల వల్ల అవి బహిరంగంగా మారతాయి. నేనెప్పుడూ దేనిపైనా స్పందించను. నిశ్శబ్దంగా యుద్ధాలను చేయడం మాత్రమే నాకు తెలుసు. అలా చేస్తేనే అది గౌరవంగా, హుందాగా ఉంటుంది' అని దీపిక సమాధానమిచ్చారు.




# రామ్.. ఆంధ్రా కింగ్ మూవీ

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, దర్శకుడు మహేష్ బాబు పి కాంబోలో తెరకెక్కుతున్న యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్. ఇందులో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తుండగా, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణెళిష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమాకి వివేక్/మెర్విన్ సంగీతం అందిస్తుండగా. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఇక ఈ సాంగ్ రిలీజ్ అయిన కొద్ది సేపటికే ట్రెండింగ్ అయింది కూడా. ఇటీవల ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 28న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ 'మైత్రీ మూవీ మేకర్స్' అనౌన్స్ చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేసింది.. ' ఈ ఏడాది మీ జీవితాన్ని బిగ్ స్క్రీన్‌పై తిరిగి చూడడానికి రెడీగా ఉండండి. ఆంధ్ర కింగ్ తాలూకా నవంబర్ 28న గ్రాండ్ రిలీజ్' అంటూ రాసుకొచ్చారు. అలాగే తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో అప్ డేట్ వచ్చింది.. మేకర్స్ ఈ మూవీ టీజర్ రిలీజ్ వివరాలను వెల్లడించారు. అక్టోబర్ 12న విడుదల కాబోతున్న టీజర్‌లో రామ్, భాగ్యశ్రీ మధ్య ఉండే సీన్ సినిమాటిక్ థీమ్‌ను హైలైట్ చేసేలా ఉన్న యట. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకుల్ని ఆకట్టుకోగా.. మరి టీజర్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.




ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787